

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

YUVA GALAM

400 రోజులు, 4000 కిలోమీటర్లు


# అనంతపురం ప్రేమని వరంగా పొందాను

**మీ అభిమానానికి కృతజ్ఞతలు**
**జిల్లాలో ప్రజల బాధలు విన్నాను..సమస్యలు చూశాను..పరిష్కార బాధ్యత నేనే తీసుకుంటాను**
**ఉమ్మడి అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ లేఖ.**



యువగళం పాదయాత్రలో అనంతపురం జిల్లాలో నేను ప్రవేశించేసరికి ఓ వైపు ఎండలు మండిపోతున్నాయి. వడగాలుల తీవ్రత పెరిగింది. ఇవేవీ నాపై అభిమానాన్ని కురిపించే జనానికి అడ్డంకి కాలేదు. ప్రజాభిమానమే బలమై, జనమే దళమై, తెలుగుదేశం నేతలే సారథులై, కార్యకర్తలే వారథులై నా పాదయాత్రని విజయవంతం చేశారు. అనంతపురం జిల్లా ప్రేమని వరంగా అందించిన ప్రజలు, తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులు, వలంటీర్లు అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

జిల్లా ప్రజల కష్టాలు తెలుసుకున్నాను. సమస్యలు పరిశీలించాను. టిడిపి ఆరంభించిన ప్రాజెక్టులు అర్ధంతరంగా ఆపేసి వైకాపా సర్కారు జిల్లాకి చేసిన అన్యాయం చూసి ఎంతో బాధపడ్డాను. రాయలసీమని పట్టిపీడిస్తున్న కరవును శాశ్వతంగా పారదోలాలని మహనీయుడు నందమూరి తారకరాముడి ఆలోచనల్లోంచి పుట్టుకొచ్చిన హంద్రీనీవా సుజల స్రవంతి పనులను చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టించారు. తొలిదశ కాలువ పనులను పూర్తి చేయడంతో పాటు మల్యాల నుండి జీడిపల్లి దాకా ప్రధాన కాలువను వెడల్పు చేయడానికి వెయ్యి కోట్ల నిధులిచ్చి 70శాతం పనులను పూర్తి చేయించారు. ఈ జిల్లా మనవడినని హంద్రీనీవా కాలువను రెండు దశల్లో పదివేల క్యూసెక్కులకు విస్తరిస్తామని మాయ హామీలిచ్చారు. విస్తరణ మాట విస్మరించి సాగుతున్న పనులను నిలిపివేశారు. నాలుగేళ్లలో హంద్రీనీవా పథకాన్ని నిర్లక్ష్యం చేసి అనంతపురం జిల్లాకు తీరని ద్రోహం చేశారు జగన్ రెడ్డి. తెలుగుదేశం ప్రభుత్వం కొలువుతీరగానే హంద్రీనీవా విస్తరణ పనులను కొనసాగించడంతో పాటు ఆయకట్టుకు నీళ్లిచ్చే బాధ్యతను నేను తీసుకుంటాను.

అనంతపురం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు సాగు, తాగు నీటిని అందించే జీడిపల్లి- భైరవానితిప్ప ప్రాజెక్టుకి చంద్రబాబు ప్రభుత్వం రూ.967కోట్లు మంజూరు చేసి పనులను ప్రారంభించింది. సీఎం అయ్యాక జగన్ రెడ్డి ఈ ప్రాజెక్టుని మూలనపడేశారు. వైసిపి పాలనలో అంతులేని నిర్లక్ష్యానికి గురైన భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపు పథకాన్ని పూర్తిచేసి ప్రజలు, రైతులను ఆదుకుంటామని హామీ ఇస్తున్నాను. ఉరవకొండ నియోజకవర్గంలో 50వేల ఎకరాలకు నీళ్లిచ్చే బిందుసేద్యం పథకాన్ని వైసీపీ సర్కారు నిలిపేసింది. మేము అధికారంలోకి రాగానే దాన్ని మళ్లీ ఆరంభిస్తాం. అనంతపురం జిల్లాకు జీవనాధారమైన తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికీకరణ పనులను వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. దీనివల్ల నికర జలాల కేటాయింపు ఉన్న హెచ్చెల్సీకి కోటా నీరు సక్రమంగా రావడంలేదు. టిడిపి సర్కారు రాగానే ఈ పనులను పూర్తి చేస్తాం.

హెచ్చెల్సీ నీటి సక్రమ వినియోగానికి రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలంలో ఉంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయరును నిర్మించాలని గతంలో టిడిపి ప్రభుత్వం సిద్ధం చేసిన డీపీఆర్‌ని జగన్ రెడ్డి సీఎం కాగానే పక్కనపడేశారు. తెలుగుదేశం అధికారం చేపట్టాక ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మిస్తాం. మడకశిర బ్రాంచ్ కెనాల్, జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. నాటి టిడిపి ప్రభుత్వం కృషితో వచ్చిన కియా కరవునేలలో కార్లతోపాటు ఉద్యోగాల పంట పండిస్తోంది. కియా రాకతో మారిన ఈ ప్రాంత ముఖచిత్రం చూసి, ఉప్పొంగిపోయాను. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు. కియా అనుబంధ సంస్థలని అనంతపురం జిల్లాకే తీసుకొచ్చి, వేలాది మందికి ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చడానికి గతంలో టిడిపి ప్రభుత్వం పెద్దఎత్తున రైతులకు డ్రిప్ సబ్సిడీని అందించింది. వైకాపా పాలకులు డ్రిప్ సబ్సిడీని మూడేళ్లు మూలనపడేసి, ఇప్పుడు తూతూమంత్రంగా అమలు చేస్తామంటున్నారు. చంద్రన్న ముఖ్యమంత్రి కాగానే డ్రిప్ సబ్సిడీ పథకానికి పూర్వవైభవం తీసుకొస్తాం. ఈ జిల్లా తోటల్లో పండే ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసి, అధికధరలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను. జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో పండే వేరుశెనగకు గిట్టుబాటు ధరలు అందేలా అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. వైకాపా భూబకాసురులు కబ్జా చేసిన లేపాక్షి భూములని స్వాధీనం చేసుకుని, ఆ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటుకి కృషి చేస్తాం. జిల్లాలో ఉన్న చేనేత కార్మికులను ఆదుకుంటాం. ప్రత్యేక క్లస్టర్స్ ఏర్పాటు చేయడంతో పాటు మగ్గం ఉన్న వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. టిడ్కో ఇళ్లు అందజేస్తాం, కామన్ వర్కింగ్ షెడ్లు ఏర్పాటు చేస్తాం. గతంలో అమలు చేసిన అన్ని సబ్సిడీలు అమలు చేస్తాం. చేనేత కు జీఎస్టీ ని రద్దు చేస్తాం. తాత ఎన్టీఆర్, హరి మావయ్య, బాలా మావయ్యలు తాము పోటీచేసేందుకు మీ జిల్లానే ఎంచుకున్నారంటేనే మీ ప్రేమ, ఆప్యాయతల గొప్పతనం తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ, నా కుటుంబంతోపాటు నన్నూ ఆత్మీయంగా ఆదరిస్తూ వస్తోన్న మీ అనంతపురం జిల్లాకి నేను రుణపడి ఉంటాను. ప్రజల సమస్యలు పరిష్కరించి, జిల్లాని అభివృద్ధి చేసి ఆ రుణం తీర్చుకుంటాను. అనంతపురం జిల్లాలో పాదయాత్రని ప్రభంజనం చేసిన మీ ప్రేమకి సదా బానిసను. యువగళాన్ని జనస్వరం చేసిన మీ అభిమానానికి శిరసు వంచి నమస్కరిస్తున్నాను.

ఇట్లు

**నారా లోకేష్**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

విభిన్న ప్రతిభావంతురాలైన సీమా పర్వీన్‌కి ఇచ్చే పెన్షన్ తొలగించడానికి మనసెలా వచ్చింది? 18 ఏళ్లు వచ్చినా తల్లిదండ్రులు చేతులపైనే పెరుగుతున్న ఈ బిడ్డ పెన్షన్ తొలగిస్తారా? ఇంట్లో 300 యూనిట్ల విద్యుత్ వాడారని పెన్షన్ కట్ చేయడమే సంక్షేమమా?

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# నా జీవితం పేదలకే అంకితం

## గుడివాడ సభలో చంద్రబాబు వెల్లడి



పేదలకు ఆదాయాన్ని పంచే ఆర్థికవిధానానికి శ్రీకారం చూడతా

జన్మభూమి స్ఫూర్తితో ప్రవాసులు కలసి రావాలి

తులసివనంలో గంజాయి మొక్కలను ఏరివేయాలి

బూతుల ఎంఎల్‌ఏకు బుద్ధిచెప్పి చరిత్రహీనుడిని చేయాలి

వైసీపీ సైకోలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు

నా జీవితం పేదలకే అంకితం. వారి కళ్ళలో ఆనందం కోసమే పనిచేస్తా. సంపద సృష్టించి, దానిని పేదలకు పంచే విధంగా కార్యాచరణ తయారుచేస్తున్నాం" అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం అర్ధరాత్రి గుడివాడలో జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. పేదలు వున్న చోట టిడిపి వుంటుంది. Vలో

## గుడివాడలో జన సునామీ



ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గుడివాడలో తలపెట్టిన రోడ్ షో భారీ స్పందన లభించింది. నియోజకవర్గంలో IVలో



## తెలుగుజాతి గర్వించేలా నిమ్మకూరును తీర్చిదిద్దుతా

- చంద్రబాబు వెల్లడి

**ఆర్థిక అసమానతలు తొలగించే పైలట్ ప్రాజెక్ట్ మే 28న ప్రారంభం**

**మే 28న కనీవినీ ఎరుగని రీతిలో ఎన్టీఆర్‌కు నివాళి**

**సామాజిక బాధ్యతతోనే టిడిపి స్థాపించిన ఎన్టీఆర్**

**స్ఫూర్తిదాయకమైన ప్రాంతం నిమ్మకూరు**

**నిమ్మకూరు గ్రామస్తులతో చంద్రబాబు ఆత్మీయ సమావేశం**

రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అవసరమైన పైలట్ ప్రాజెక్ట్‌ని నిమ్మకూరులో ప్రారంభించనున్నట్లు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా అన్నివిధాల నిమ్మకూరును ముందుకుతీసుకెళ్లేలా మే 28నాటికి పనులు ప్రారం భిస్తాం. తెలుగుజాతి గర్వించేలా నిమ్మకూరు IIలో

## టిడిపితోనే దళితులకు సామాజిక న్యాయం



- దళితుల నుంచి లాక్కున్న భూములు వారికే కేటాయిస్తాం
- దళితుల శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయిస్తాం
- ఎస్సీలతో ముఖాముఖిలో యువనేత లోకేష్

ఎస్సీల సామాజిక న్యాయానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని టిడిపి యువనేత నారా లోకేష్ స్పష్టంచేశారు. డోన్ నియోజకవర్గం బక్కసానికుంటలో ఎస్సీ సామాజికవర్గ ప్రతినిధులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 2001లో రాష్ట్రపతి ఆర్డినెన్సు ద్వారా ఎస్సీ వర్గీకరణ చేసింది చంద్రబాబు. దాని ద్వారా మాదిగ, ఉప కులాలకు 27 వేల ఉద్యోగాలు వచ్చాయి. వేల మందికి మెడిసిన్, ఇంజనీరింగ్ సీట్లు వచ్చాయి. వైయస్ వేయించిన కేసు IIIలో




## ఉమ్మడి అనంతపురం జిల్లాలో మహోద్యమంగా సాగిన యువగళం!



**9 అసెంబ్లీ నియోజకవర్గాలు, 23రోజులు, 303 కి.మీ. మేర సాగిన పాదయాత్ర**

**యువనేత ఎదుట వెల్లువెత్తిన సమస్యలు, 500 వినతిపత్రాలు**

**మండుటెండల్లో సైతం మొక్కవోని పట్టుదలతో యువనేత పాదయాత్ర**

(యువగళం ప్రత్యేక ప్రతినిధి - ఉమ్మడి అనంతపురం జిల్లా)

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 23రోజులపాటు యువగళం పాదయాత్ర మహోద్యమంలా సాగింది. జనవరి 27వరోజున చిత్తూరు జిల్లా కుప్పంలో యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 5కోట్లమంది ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా VI,VII,VIII,IXలో

చైతన్యరథం

# యువనేతకు ఉమ్మడి కర్నూలు ప్రజల అపూర్వ స్వాగతం

## అడుగడుగునా యువనేతకు నీరాజనాలు - డోన్ నియోజకవర్గంలో తొలిరోజే సమస్యల వెల్లువ






తాడిపత్రి నుంచి డోన్ నియోజకవర్గంలో ప్రవేశించిన యువగళం పాదయాత్రకు ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. యువనేతకు మహిళలు నీరాజనాలు పట్టగా, యువకులు పూలవర్షం కురిపించి బాణసంచా కాలుస్తూ జేజేలు పలికారు. అంతకుముందు తాడిపత్రి నియోజకవర్గం చందన గ్రామంలో లోకేష్ ని చూసేందుకు మహిళలు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మహిళలు తెలిపారు. టిడిపి ప్రభుత్వం వస్తే పన్నుల భారం, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. సరిహద్దు గ్రామానికి దైవాలకుంట మహిళలు తాము ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను యువనేత దృష్టికి తెచ్చారు. కలెక్టర్ కు



విన్నవించినా ఫలితం లేకపోయిందని వాపోయారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక తాగునీటి సౌకర్యం కల్పిస్తానని చెప్పి యువనేత ముందుకు సాగారు. డి. రంగాపురం వద్ద లోకేష్ కి ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. జక్కసానికుంట్లలో ఎస్సీ సామాజికవర్గీయులతో యువనేత సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. నల్లమేకలపల్లి



గ్రామస్తులు యువనేతను కలిసి తాము బోర్లకింద వ్యవసాయం చేస్తున్నామని, చెరువుకుంట శిథిలావస్థకు చేరినా పట్టించుకునే నాథుడు లేడని వాపోయారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక మరమ్మతులు చేయిస్తామని భరోసా ఇచ్చి యువనేత ముందుకు సాగారు.

**యువనేతతను తాడిపత్రి కౌన్సిలర్ల భేటీ**

రాయలచెరువు క్యాంప్ సైట్ లో తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్లు యువనేత లోకేష్ తో భేటీ అయ్యారు. తాడిపత్రి లో అధికార పార్టీ, పోలీసులు ఆధ్వర్యంలో జరుగుతున్న దౌర్జన్యాలను లోకేష్ దృష్టికి తెచ్చారు. అక్రమ కేసులు పెట్టి









వేధిస్తున్న తీరుని మహిళా కౌన్సిలర్లు యువనేతకు వివరించారు. డిఎస్పీ చైతన్య యూనిఫాం తీసేసి వైసిపి కండువా కప్పుకొని టిడిపి నేతలు, కార్యకర్తలను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇక్కడ జరుగుతున్న అరాచకాలు అన్ని నాకు తెలుసు. ఎవరిని వదిలిపెట్టను. కార్యకర్తలు, నాయకుల పై అక్రమ కేసులు పెట్టి వేధించిన వారు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. అధికారంలోకి వచ్చాక జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి అధికారుల పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అందరూ ధైర్యంగా పోరాడుతున్నారంటూ కౌన్సిలర్లను అభినందించారు.

**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

**జీతం సరిగా ఇవ్వడంలేదు**

**-ఆర్.శివయ్య, జలదుర్గం, డోన్.**

నేను జలదుర్గం పంచాయితీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాను. నెలకు రూ.6వేల జీతం ఇస్తున్నారు.



జీతం ఇచ్చి 3నెలలు అవుతోంది. ఇచ్చే కొద్దిపాటి జీతమైనా గతంలో నేరుగా నా అకౌంట్ లో పడేవి. సర్పంచ్, విఆర్ఓలు కలిసి వేధింపులకు గురిచేస్తున్నారు. గంట ఆలస్యమైన రెడ్ మార్క్ పెట్టి జీతం కట్ చేస్తున్నారు. కాల్వల్లో మురుగుతీయడనికి వెళ్తే కనీసం మాస్కులు, గ్లౌజులు ఇవ్వడం లేదు. పనికూడా నెలమార్చి నెల ఇస్తూ



ఇబ్బందులు పెడుతున్నారు.

**పెన్షన్ ఇవ్వడంలేదు!**

**-మహాదేవి, వెంకటాపురం, డోన్.**

నాభర్తకు చిన్నతనంలోనే ఎడమకన్ను పోయింది. గతంలో పెన్షన్ వచ్చేది. మూడేళ్లక్రితం తీసేశారు. పెన్షన్ కోసం ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినా ఇదిగో, అదిగో అంటున్నారు తప్ప రావడం లేదు. కన్నులేకపోవడం వల్ల ఇతర పనులు చేయలేకపోతున్నారు. మాకు ఇద్దరు పిల్లలు. నేను పొలంపనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నా, రేషన్ బియ్యం తప్ప ప్రభుత్వం నుంచి ఏ సాయమూ అందడం లేదు.



# తెలుగుజాతి గర్వించేలా నిమ్మకూరును తీర్చిదిద్దుతా





(మొదటిపేజి తరువాయి)
ప్రాంతాన్ని స్ఫూర్తిదాయకమైన ప్రాంతంగా తయారుచేస్తా అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు స్వగ్రామమైన నిమ్మకూరులో చంద్రబాబు బుధవారం రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా నిమ్మకూరు గ్రామస్తులు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. వివిధ వివిధ ప్రాంతాలలో నివశిస్తున్న నిమ్మకూరు గ్రామానికి చెందిన ఆడపడుచులు కుటుంబాలతో సహా తరలివచ్చి తమ ఊరి అల్లుడైన చంద్రబాబుకు అపూర్వ స్వాగతం చెప్పారు. ఎన్టీఆర్ కుమారుడైన నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసినిలు చంద్రబాబును సాదరంగా ఆహ్వానించారు. నిమ్మకూరు గ్రామస్తులు చంద్రబాబుకు నూతన వస్త్రాలు బహూకరించి అల్లుని మర్యాదలు చేశారు. అనంతరం గ్రామస్తులతో చంద్రబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రబాబు ప్రసంగిస్తూ మే28 చరిత్ర కనీవినీ ఎరుగని విధంగా స్వర్గీయ ఎన్టీఆర్ కు నివాళులు అర్పిద్దాం. నిమ్మకూరులో రాత్రి బసచేయడం. నేడు గ్రామస్తులతో మనసువిప్పి మాట్లాడటం నిజంగా నా పూర్వజన్మ సుకృతంగానే భావిస్తానని చెప్పారు. "యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి శతజయంతి ఉత్సవాలు, ఆ మహానుభావుడి 100వ పుట్టినరోజు జరుపుకోవడం నిజంగా మనం దరి పూర్వజన్మ సుకృతం. ఆయన కారణజన్ముడు. రామరాజ్యం అంటే  నందమూరి తారకరామారావు గారే గుర్తొస్తారు. అలాంటి మహనీయుడికి జన్మనిచ్చిన గడ్డ నిమ్మ కూరు. చరిత్ర ఉన్నంతకాలం నిమ్మకూరు పేరు నిలిచి ఉంటుంది." అని చంద్రబాబు వెల్లడించారు. నిమ్మకూరులో వెంకట్రావమ్మ, లక్ష్మయ్యచౌదరి దంపతులకు 1923 మే28 న జన్మించిన వ్యక్తిని నేడు నిత్యం మనం స్మరించుకుంటున్నాం. ప్రతి ఒక్క పుట్టుక కు  ఒక గొప్ప కారణం ఉంటుంది. ఎన్టీఆర్ తెలుగు సినీచరిత్రలో మకుటంలేని మహారాజుగా వెలిగారు. చిత్రసీమలో ఆయన పోషించని పాత్రలేదు. శ్రీకృష్ణుడు, శ్రీ రాముడు, కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని మనం రామారావులోనే చూశా ము. చూసుకుంటున్నాం. అందుకే ఆయన కారణజన్ముడై మనందరి హృద యాల్లో నేటికీ కొలువైఉన్నాడు అని చంద్రబాబు పేర్కొన్నారు. నిమ్మకూరు పక్కనే ఉన్న కొమరవోలులో మేనమామ కుమార్తె  కాట్రగడ్డ చెంచయ్యకుమార్తె అయిన బసవతారకమ్మని పెళ్లిచేసుకున్నారు. మహాతల్లిని నేను కళ్లారాచూశాను. విజయవాడలో ఒక గుడిసెలో ఉండి ఎన్టీఆర్ మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. పాలుఅమ్ముతూ గుంటూరు ఏసీకాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. సాధారణ వ్యక్తి, అసాధారణ ప్రతిభతో ఉన్నతశిఖరాలకు ఎదిగారని చంద్రబాబు గత స్మృతులను నెమరువేసుకున్నారు.

**చిరస్మరణీయుడు ఎన్టీఆర్**

ఎన్టీఆర్ చనిపోయి 30ఏళ్లు అవుతున్నా ఆయన మనలోనే ఉన్నాడు. ఏదైనా పని ప్రారంభించే ముందు ఎన్టీఆర్ విగ్రహాన్ని చూసి ప్రారంభిస్తే, మనకు విజయం తథ్యం అని చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వచ్చాకే రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. విప్లవాత్మక నిర్ణయాలతో దేశరాజకీయాలనే తిరగరాసిన గొప్పవ్యక్తి ఎన్టీఆర్. పేదరికాన్ని తొలుత గుర్తించి, దానినిర్మూలనకు కంకణబద్ధుడైన వ్యక్తి ఎన్టీఆర్. అసాధ్యం అనుకున్న రెండురూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలువేసి, పేదల ఆకలి తీర్చిన దేవుడు ఎన్టీఆర్. ఆయన తీసుకొచ్చిన పథకాన్నే తరువాత కేంద్రప్రభుత్వం ఆహారభ ద్రత పథకంగా మార్చింది. పేదలకు ఒంటినిండా బట్టలుండాలన్న గొప్పఆలోచనతో జనతావస్త్రాల పంపిణీ ప్రారంభించి, చేనేతకార్మికులకు ఉపాధికల్పించారని వివరించారు. ఎన్టీఆర్ ఏపనిచేసినా, ఆలోచించినా దానివెనుక గొప్ప పరమార్థం ఉంటుంది. సినీరంగంలో 33ఏళ్లు రారాజుగా వెలిగిన ఎన్టీఆర్ కు వాస్తవంగా రాజకీయాలు అవసరంలేదు. కానీ తనను ఆదరించి, తనకు పేరుప్రఖ్యాతులు అందించిన ప్రజలకోసం ఏదో చేయాలన్న తలంపుతో, సామాజిక బాధ్యతను గుర్తించి రాజకీయాల్లోకి వచ్చారని ఆయన చెప్పారు. 60ఏళ్లు వచ్చాక ఎవరైనా పిల్లలతో గడుపుతూ ఆనందంగా ఉండాలనుకుంటారు. కానీ ఎన్టీఆర్ ప్రజలకోసం తెలుగుదేశాన్ని స్థాపించి, కేవలం 9నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారు. నేషనల్ ఫ్రంట్ తో దేశరాజకీయాల్లో చక్రంతిప్పారు. ప్రధానుల్ని నియ మించే స్థాయికి వెళ్లారు. పార్లమెంట్ లో ప్రధానప్రతిపక్షంగా ఒకప్రాంతీయపార్టీ పనిచేసింది అని చెప్పారు. దివిసీమ తుఫాన్ వచ్చిన సమయంలో బాధితుల్ని ఆదుకోవడానికి జోలెపట్టిన నాయకుడు ఎన్టీఆర్. అదీ ఆయనకున్న సామాజికబాధ్యత. రాయలసీమలో కరువు వచ్చినా, చైనాతో యుద్ధంవచ్చినా ప్రజల్ని ఆదుకోవడానికి నడుం బిగించారు. రాజ కీయాల్లో ఆయన 13ఏళ్లే ఉన్నారు. కానీ ఎవరూ చేయనివిధంగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు.

**తెలుగుజాతి కోసమే టీడిపి**

తెలుగుజాతికోసం ఎన్టీఆర్ తెలుగుదేశాన్ని స్థాపించారు. తెలుగుభాషపై మక్కువతో, తెలుగుజాతిపై అభిమానంతో గొప్పనిర్ణయాలు తీసుకున్నారు. ఆయన చూపిన బాట లోనే టీడీపీని నడిపిస్తున్నాం. ముందుచూపుతో సాంకేతికపరిజ్ఞానానికి బాటలు వేశాం.  హైదరాబాద్ నగరాన్ని తెలుగుజాతికోసం నిర్మించాం. నాలెడ్జ్



ఎకానమీకోసం కొత్తఆలోచనలు చేశాం. అన్నినగరాలకంటే హైదరాబాద్ దేశంలోనే నంబర్ 1 ఉందం టే దానికి కారణం తెలుగుదేశంపార్టీ, ఎన్టీఆర్ మాత్రమే అని చంద్రబాబు వివరించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వచ్చాకే ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు బ్రహ్మాండంగా రాణిస్తు న్నారు. అదే తెలుగుజాతికి తెలుగుదేశంపార్టీ ఇచ్చినవరం. ఇండియాలోని అన్ని భాషలకంటే అమెరికాలో ఎక్కువగా తెలుగుభాషే అభివృద్ధిచెందింది. అమెరికాలో ఉం డేవారికంటే, అక్కడున్న తెలుగువారే ఎక్కువగా సంపాదిస్తున్నారు. తెలుగువారు  ఎక్కడున్న నంబర్ వన్ గాఉండాలి. ఆయాదేశాల్లో ప్రజల్లో గుర్తింపు వచ్చేలాతెలుగు వారు ఉండాలన్నదే నా సంకల్పం.  ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా నేను చేసే సంకల్పం ఉక్కుసంకల్పంగా నిలుస్తుందని చంద్రబాబు వెల్లడించారు. ఎన్టీఆర్ గారి పేరుతో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌ను ఆయనకుమార్తె భువనేశ్వరి నిర్వహిస్తున్నారు. బాలకృష్ణ బసవతారకం ఆసుపత్రి నిర్వహణ చూస్తున్నారు. ఆయనపుట్టిన నిమ్మకూరుకి అవసరమైన అన్నిపనులుచేశాం. ఈ గ్రామాన్ని లోకేశ్ దత్తతతీసుకొని అభివృద్ధి చేశారు. అదికాకుండా మహిళాసాధికారత కోసం ప్రత్యేకప్రాంగణం ఏర్పాటుచేశారు. ఈ నేలపైనే త్రిపురనేని రామస్వామి చౌదరి, భోగ రాజు పట్టాభిసీతారామయ్య, పింగళి వెంకయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు వంటి మహానుభావులు జన్మించారు. తిరుపతి వేంకటకవులు నడయాడిన నేలఇది.  కళామతల్లి ముద్దుబిడ్డలు ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇక్కడి వారే. ఘంటసాల పుట్టిన ప్రాంతం ఇదే. గోరా, డాక్టర్ కే.ఎల్.రావు, కాకాని వెంకటరత్నం, కైకాల సత్యనారా యణ, మండలి వెంకటకృష్ణారావు, కోనేరురంగారావులు ఇక్కడి వారే. ఈనాడు రామోజీరావు ఇక్కడేపుట్టారు. ఈ గడ్డమీద ఏదో మహత్యం ఉంది. ఒక వారసత్వానికి స్ఫూర్తిదాయకమైన ప్రాంతం ఇది అని చంద్రబాబు వివరించారు. భెల్ కంపెనీ వచ్చాక నిమ్మకూరుకు లైఫ్ వచ్చింది. అదిపూర్తి అయితే వేలఉద్యోగా లు వస్తాయి. ఎన్టీఆర్ పుట్టిన గడ్డమీద అందరూ బాగుండాలి. సంతోషంగా ఉండాలి. అదే నాఆలోచన. ఎన్టీఆర్ గారు, తానుచేసిన పనులు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతా యి. హైదరాబాద్ లో హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం, బుద్ధపూర్ణిమ ప్రాజెక్ట్ , నాలెడ్జ్ ఎకానమీ కేంద్రం, ఎయిర్ పోర్ట్ వంటివి ఎన్నో తెలుగుదేశం ముందుచూపుతో చేసిన గొప్పపనులు అని చెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి చేయాల్సిందంతా చేస్తాం. తెలుగుప్రజలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఎన్టీఆర్ పుట్టిన గడ్డమీద నుంచి ప్రతిజ్ఞచేస్తున్నాను. నేను పేదవాడికోసమే పనిచేస్తాను.  అట్టడుగున ఉన్న పేదవారిని ఉన్నతస్థానాల్లో నిలిపేందుకు, ఆర్థికంగా గొప్పవాళ్లను చేసేందుకే నా శేష జీవితం మొత్తం అంకితం చేస్తాను.  ఇదేమాట పదేళ్లముందు చెబితే రాజకీయాలు అ న్నారు. నా ఆలోచనలు ఎప్పుడూ సమాజహితాన్ని దృష్టిలో పెట్టుకొనే ఉంటాయి. అభివృద్ధి జరిగితే సంపద వస్తుంది. రోడ్లు, నీళ్లు, పరిశ్రమలు వస్తే ఆ ప్రాంతాలు అభివృ ద్ధి చెందుతాయి. రైతులతోపాటు, పేదల సంపద పెరగాలి. అప్పుడే సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా పోతాయి.  దాన్ని ఈ గ్రామంనుంచే ప్రారంభిస్తాను అని చంద్రబాబు వెల్లడించారు.





# టిడిపితోనే దళితులకు సామాజిక న్యాయం







(మొదటిపేజి తరువాయి)

కారణంగా వర్గీకరణ ఆగిపోయింది. ఆ తరువాత జరిగిన నాటకం. జగన్ పాలనలో జరుగుతున్న నాటకం మీరు చూస్తున్నారు. సుప్రీం కోర్టు పార్లమెంట్ లో చట్టం ద్వారా వర్గీకరణ చెయ్యాలని డైరెక్ట్ చేసింది. ఆ ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశం ఉండటంతో చంద్రబాబు నాయుడు జీఓ 25 తీసుకొచ్చి సంక్షేమ కార్యక్రమాల అమలు లో వర్గీకరణ తీసుకొచ్చారు. ఏ ప్రాంతంలో ఏ సామాజిక వర్గం ఎక్కువ ఉంటే వారికి ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యేలా జీఓ 25 తీసుకొచ్చారు చంద్రబాబు. జీఓ 25 ఆధారంగానే జగన్ మూడు కార్పొరేషన్లు తీసుకొచ్చారు. మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఒక్కరికి రుణం ఇవ్వలేదు. టిడిపి సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉంది. దళితుల్లో ఉన్న 62 ఉపకులాలకు న్యాయం చేస్తాం.

**ఎస్సీ సోదరుల కోసం స్టేషన్‌కు వెళ్లా**

నేను నా జీవితంలో మొదటి పోలీస్ స్టేషన్ కి వెళ్ళింది ఒక దళిత యువతీ కుటుంబానికి న్యాయం చెయ్యమని పోరాటం చేసినందుకు. గుంటూరులో రమ్య అనే దళిత యువతిని ఒక మృగాడు నడి రోడ్డు మీద హత్య చేసాడు. ఆ కుటుంబానికి న్యాయం చెయ్యమని అడిగినందుకు నన్ను స్టేషన్ కి తీసుకెళ్లారు. రమ్య కుటుంబానికి 5 లక్షలు సాయం చేసాం. న్యాయ పోరాటానికి కూడా సాయం చేసాం. అమరావతి దళిత రైతుల కోసం పోరాడినందుకు రెండో సారి స్టేషన్ కి వెళ్ళాను. కావలిలో వైసిపి నాయకులు వేధింపులు తట్టుకోలేక దళిత యువకుడు కరుణాకర్ ఆత్మహత్య చేసుకుంటే టిడిపి ఆదుకుంది. 15 లక్షల ఆర్థిక సాయం అందించి తనఖాలో ఉన్న ఇల్లు విడిపించి కుటుంబానికి అందజేసాం. దళిత యువతి స్నేహలతను చంపేస్తే పోరాడింది టిడిపి. రెండు లక్షల



ఆర్థిక సాయం అందించాం. రేపల్లె రైల్వే స్టేషన్ లో ఒక దళిత మహిళ పై అత్యాచారం జరిగితే ఆమె న్యాయం చెయ్యాలి అని పోరాడింది టిడిపి. ఆమె కు రెండు లక్షల ఆర్థిక సాయం చేసింది టిడిపి. ఎన్ఎస్ఎఫ్డిసి పథకం ద్వారా ఇన్నోవాలు, జేసిబిలు పొందిన వారు జగన్ పాలన లో అనేక ఇబ్బందులు పడుతున్నారు. జగన్ పాలన, కరోనా కారణంగా ఇబ్బంది పడిన లబ్ధిదారులను టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదుకుంటాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులనుంచి లాక్కున్న భూములు వారికే కేటాయిస్తాం. శ్మశానం భూములు లేవని ఎంతో మంది నా దృష్టికి తీసుకొచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితుల శ్మశానాల కోసం భూములు కేటాయిస్తాం అని లోకేష్ వెల్లడించారు.

**దళిత ద్రోహి జగన్**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రమణ్యం ని హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే సన్మానం చేసి పాలాభిషేకం చేశారు. సుబ్రమణ్యం కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం చేసింది టిడిపి. పోరాడిన మా ఎస్సీ నాయకుడు ఎంఎస్ రాజు, దళిత నాయకుల పై లాఠీ ఛార్జ్ చేయించింది జగన్ ప్రభుత్వం. జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల లో దళిత మహిళ నాగమ్మ ను కిరాతకంగా హత్య చేస్తే టిడిపి నాయకులు పోరాడారు. పోరాడిన ఎస్సీ నాయకులు ఎంఎస్ రాజు, అనిత గారి పైనే ఎస్సీ,ఎస్టీ కేసు పెట్టారు. టిడిపి పరిపాలనలో ఎప్పుడూ ఎస్సీల పై దాడులు జరగలేదు. టిడిపి హయాంలో 3 వేల ఎకరాలు భూమి కొనుగోలు చేసి మరీ దళితులకు ఇచ్చాం. ఇప్పుడు జగన్ ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీలకు భూమి కేటాయింపు కార్యక్రమం మళ్ళీ ప్రారంభిస్తాం. విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్ చేశారు. విదేశీ విద్య పథకం కి అంబేద్కర్ పేరు తొలగించడం దుర్మార్గం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీ విద్య పథకం అమలు చేస్తాం. జగన్ పేరు తొలగించి అంబేద్కర్ గారి పేరు పెడతాం. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసే అవకాశం పై చర్చిస్తు న్నాం. త్వరలోనే ఒక మంచి నిర్ణయం తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.

**అక్రమ కేసులు పెట్టిన వారిపై చర్యలు**

దళితుల పై అనేక అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. దీనిపై విచారణ చేసి అక్రమ కేసులు పెట్టిన అధికారుల పై చర్యలు తీసుకుంటాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఎస్సీలకు అమలు చేసిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు తిరిగి అమలు చేస్తాం. దళితులకు టిడ్కో ఇళ్లు కేటాయిస్తాం. ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్స్ లో ఘోరమైన పరిస్థితి ఉంది. దీనిపై టిడిపి పోరాటం చేస్తుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెల్ఫేర్ హాస్టల్స్ ని మెరుగుపరుస్తాం. టిడిపి హయాంలో ఎస్సీ ల కోసం రూ. 40 వేల కోట్లు ఖర్చు చేసాం. జగన్ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. ఎస్సీలకు 100 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. దళితులు అంతా ఎవరి హయాంలో న్యాయం జరిగిందో అర్థం చేసుకోవాలి అని లోకేష్ కోరారు.

# లోకేష్ దృష్టికి పలు గ్రామాల సమస్యలు



డోన్ నియోజకవర్గం నల్లమేకలపల్లి గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామమంతా బోర్ల కింద వ్యవసాయం చేస్తున్నాం. గ్రామంలోని చెరువుకుంట శిథిలావస్థకు చేరుకుంది. దీనికి మరమ్మతులు చేయాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. చెరువుకుంటలో నీళ్లుంటేనే బోర్లకు నీరు పుష్కలంగా అందుతుంది. వ్యవసాయం బాగుంటుంది. పశువులకు నీటి ఎద్దడి లేకుండా ఉపయోగకరంగా ఉంటుంది. చెరువుకుంట మరమ్మతులు చేయించి ఆదుకోవాలని కోరుతున్నాం. అని లోకేష్ కు చెప్పారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులకు సబ్సిడీలు, యంత్రపరికరాలు అందించి అండగా నిలిచాం. రాయలసీమలో సాగు, తాగునీటి కష్టాలు తీర్చేందుకు ఇక్కడి ప్రాజెక్టులపై చంద్రబాబు ప్రభుత్వం రూ.11వేల కోట్లరూపాయలు ఖర్చుచేసింది. మేం అధికారంలోకి వచ్చాక చెరువుకుంట కు మరమ్మతులు చేయిస్తాం. నల్లమేకలపల్లిలో వ్యవసాయం, పశువులకు నీటి సమస్యలేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

**పి ఆర్ పల్లి గ్రామస్తుల విన్నపం**

తెలుగుదేయం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను డోన్ నియోజకవర్గం పిఆర్ పల్లి గ్రామస్తులు కలిసి పమస్యలను విన్నవించారు. మా గ్రామంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఉంది. ఇళ్ల ముందు



మురికినీరు నిల్వ ఉండడం వల్ల అనునిత్యం అనారోగ్యం పాలవుతున్నాం. వర్షాకాలమొస్తే మా పరిస్థితి దారుణం. కొన్ని వీధుల్లో సీసీ రోడ్లు లేవు. అధికారంలోకి వచ్చాక డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతున్నాం. మంచినీటిబోర్లు సరిపడా లేక తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. మాకు 10కిలోమీటర్ల దూరంలో కాలేజీలు ఉన్నాయి. అంత దూరం వెళ్లలేక విద్యార్థులు చదువు



మానేస్తున్నారు. జూనియర్ కాలేజ మంజూరు చేయాలి. టీడీపీ పాలనలో మంజూరైన ఇళ్లకు వైసీపీ ప్రభుత్వం బిల్లులు నిలిపేసింది. మీరు అధికారంలోకి వచ్చాక బిల్లులు విడుదల చేయించాలి అని కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టీడీపీ పాలనలో ప్లానింగ్ కమిషన్ నిధులను సద్వినియోగం చేసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాం. గత టీడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక కనీసం ఒక్క సీసీ రోడ్డు కూడా వేయలేదు. కనీసం రోడ్లపై తట్టిమట్టి పోసిన దాఖలాలు లేవు. మేం అధికారంలోకి వచ్చాక పిఆర్ పల్లిలో డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్లు నిర్మిస్తాం. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీటి కుళాయిలు అందిస్తాం. జూనియర్ కాలేజ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాం. టీడీపీ పాలనలో మంజూరై బిల్లులు ఆపేసిన ఇళ్లకు బిల్లులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# గుడివాడలో జన సునామీ





## రోడ్ షోలో చంద్రబాబుకు బ్రహ్మరథం
## పలుచోట్ల వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టే నినాదాలు
## రోడ్ షో మార్గంలో ట్రాఫిక్‌ను నియంత్రించని పోలీసులు

(మొదటిపేజి తరువాయి)

ప్రవేశించి నప్పటి నుంచి దారిపొడవునా అన్నిగ్రామాలలో చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. చంద్రబాబు గుడివాడ పర్యటనను టిడిపి శ్రేణులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. పార్టీ నాయకులంతా సమిష్టిగా శ్రేణులను ఉత్తేజ పరిచారు. అధికార పార్టీ కి చెందిన మాజీ మంత్రి నియోజకవర్గం కావటం, చంద్రబాబును. లోకేష్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ విమర్శలు, ఆరోపణలు గుప్పించే గుడివాడ ఎమ్మెల్యే కు పర్యటన విజయవంతం ద్వారా గట్టి గుణపాఠం చెప్పాలని పార్టీ శ్రేణులు కృతనిశ్చయంతో వున్నాయి. పార్టీ నాయకుల అంచనాలకు మించి జనస్పందన లభించటంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. అయితే కొన్ని చోట్ల వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టే ధోరణిలో నినాదాలు చేయటంతో పలుమార్లు ఉద్రిక్తత తలెత్తింది. దీనికి తోడు రోడ్ షో జరిగే మార్గంలో ట్రాఫిక్ నియంత్రించటంలో పోలీసు వైఫల్యం స్పష్టంగా కనపడింది. లారీలు, భారీ వాహనాలు ఆ మార్గంలో అనుమతించటం అడుగడుగునా ఆటంకాలు ఎదురయ్యాయి. రోడ్ షో గుడివాడ పట్టణంలో ప్రవేశించినప్పటి నుంచి బహిరంగ సభా ప్రాంగణం చేరే వరకు గంటలకొద్దీ సమయం పట్టింది.









చైతన్యరథం

# నా జీవితం పేదలకే అంకితం



(మొదటిపేజి తరువాయి)

జన్మభూమి స్ఫూర్తిని పెట్టాం. గ్రామాలలో అభివృద్ధి చేశాం. ప్రవాసులూ రండి కలిసి పనిచేద్దాం అని చంద్రబాబు పిలుపునిచ్చారు. పేదలకు ఆదాయాన్ని పెంచే ఆర్థిక విధానానికి శ్రీకారం చూడతానని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడు కోవాలి. పునర్నిర్మాణం చేసుకోవాలి. ప్రతి ఇంట్లో టిడిపి జండా వుండాలి. ఆ జండా కొండను అయినా బద్ధలు చేసే ధైర్యాన్ని ఇస్తుంది అని పేర్కొన్నారు. దేశంలో అందరికంటే ధనిక ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అత్యంత పేద రాష్ట్రంగా మార్చారని చెప్పారు. తెలుగుజాతి అభ్యున్నతి కోసమే ఎన్టీఆర్ టిడిపి పార్టీ పెట్టారని చెప్పారు. వచ్చే ఎన్నికలలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైసీపీ తుడిచిపెట్టుకుపోవటం ఖాయమని వెల్లడించారు. ఎన్టీఆర్ పుట్టిన గడ్డ నిమ్మకూరు. తిరుగాడిన స్థలం గుడివాడ. పోటీ చేసింది ఇక్కడే అని చెప్పారు. గుడివాడలో ఒక యుగపురుషుడు చరిత్ర సృష్టిస్తే ఈ రోజు తులసి వనంలో గంజాయి మొక్క నాశనం చేస్తోందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన ఎన్టీఆర్ తెలుగుజాతికి ఒక టానిక్ లాంటివారన్నారు. భోగరాజు పట్టాభిసీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య చంద్ర రాజేశ్వరరావు, కె ఎల్ రావు, అక్కినేని నాగేశ్వరరావు, వేదాంతం రాఘవయ్య, ఘంటసాల, వేటూరి సుందర రామ్మూర్తి, విశ్వనాథ సత్యనారాయణ వంటి మహానుభావులు ఈ ప్రాంతంలోనే పుట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ గడ్డలోనే ఏదో మహత్యం వుందన్నారు. ప్రపంచానికి దేశ సంస్కృతి, సాంప్రదాయాలను అందించిన కృష్ణా జిల్లా లో గత నాలుగు సంవత్సరాలుగా ఏం జరుగుతుందో అందరూ ఆలోచించాలని కోరారు. ఒక బూతుల ఎంఎల్ఏ తనకు రాజకీయ భిక్ష పెట్టిన టిడిపి పైనే విమర్శలు చేస్తున్నారని చెప్పారు. తెలుగుతమ్ముళ్ళు బూతులు తిట్టడం మొదలుపెడితే ఆ ఎంఎల్ఏ పారిపోతారన్నారు. నీచ సంస్కృతికి తెరతీసిన బూతుల ఎంఎల్ఏ కు బుద్ధి చెప్పి చరిత్ర హీనుడిని చేసే వరకు వదలిపెట్టమని ఆయన హెచ్చరించారు.

4 సంవత్సరాల్లో చీకటి పాలన. బాదుడే బాదుడు తో ప్రారంభం అయిందని చంద్రబాబు చెప్పారు. నాసిరకం మద్యం తో ప్రజల ఆరోగ్యం తో చెలగాటం ఆడుతున్నాడని విమర్శించారు. అవినీతి కలెక్షన్ లో వాటా అంతా తాడేపల్లి ప్యాలెస్ కు పోతున్నదని ఆరోపించారు. ప్రతి ఒక్కరూ జండా పట్టుకొని రోడ్డు మీదకు వస్తే రౌడీయిజం చేసే బూతుల ఎంఎల్ఏ బయటకు రాగలడా అని ప్రశ్నించారు. ప్రజలు తిరుగుబాటు చేస్తే ఒక్కరూ మిగలరని చంద్రబాబు హెచ్చరించారు. పట్టభద్రుల ఎన్నికల్లో పులివెందులలోనూ టిడిపి జండా ఎగురేశామన్నారు. ఆకాశంలో వున్న వ్యక్తికి కళ్ళు బైర్లు కమ్మి కింద చూడటం మొదలు పెట్టాడని చెప్పారు. వైసీపీ సైకోలు భూమ్మీద తిరగకుండా చిత్తుచిత్తుగా



ఓడించి రాష్ట్రానికి పట్టిన దారిద్ర్యాన్ని వదిలించుకోవాలి అని పిలుపునిచ్చారు. తాను చేసిన అభివృద్ధి పనులు ప్రజలు మరచిపోయినా తనకు ఎంతో ఆత్మసంతృప్తి నిస్తాయని చెప్పారు. అమెరికా వంటి అగ్రదేశంలోనూ ఈరోజు తెలుగువారు అక్కడి వారికంటే మిన్నగా రాణిస్తున్నారని, ఆ దేశంలో అత్యధికంగా మాట్లాడే మొదటి 20 భాషలలో తెలుగు వున్నదని, అందుకు తెలుగుదేశం పార్టీ చేసిన కృషే కారణమన్నారు. తాను ఐటి అనే ఆయుధాన్ని అందించానని, దాని శక్తితో తెలుగువారు ప్రపంచాన్నే జయిస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ వంటి మహానగరాన్ని నిర్మించాలని తాను ఎంతో ఆశపడ్డానని, ఆ క్రమంలోనే అమరావతికి శ్రీకారం చుట్టానని చంద్రబాబు చెప్పారు. అయితే దానిని మూడు ముక్కలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడుముక్కలాట ఆడేవారిని తరిమి కొట్టాల్సిన అవసరముందని చంద్రబాబు పిలుపునిచ్చారు. హైదరాబాద్ కు 162 కిలోమీటర్ల రింగ్ రోడ్డు వేసిన ఘనత టిడిపిది. దానికంటే ఎక్కువ వుండాలని అమరావతిలో 187 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వేయాలని తలపెడితే అదిప్పుడు ఏమయిందో అందరికీ తెలుసన్నారు. విభజన చట్టంలో పోలవరంపెట్టారు. అది లేటు అవుతుందని 9 నెలల్లో పట్టిసీమ పూర్తి చేశామని చెప్పారు. ప్రజలంతా ఒక్క ఛాన్స్ కు మోసపోయారన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న విధంగా టిడిపి అధికారంలో వున్నప్పుడు చేసి వుంటే ఒక్కరైనా మిగిలేవారా అని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా చేస్తే ప్రతి ఒక్కరూ మనుషులే, వారికీ పౌరుషం వుంటుంది అని చెప్పారు. ప్రజలను ఇబ్బందులు పెట్టిన వారికి వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు.

**రాష్ట్ర ప్రయోజనాల కోసమే ..**

గతంలో రాష్ట్ర ప్రయోజనాల కోసమే కేంద్రంతో విబేధించానని చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ కోసమే తాను పోరాడానని చెప్పారు. ప్రజలు తనను సరిగా అర్థం చేసుకోనందునే ఓడిపోయామన్నారు. ప్రస్తుతం బాదుడే బాదుడు కారణంగా ప్రతి కుటుంబం పైనా సంవత్సరానికి రూ. 1.50 లక్షల భారం పడుతుందని చెప్పారు. గడచిన నాలుగేళ్లలో ప్రతి కుటుంబం పైనా రూ.6 లక్షల భారం పడిందన్నారు. ప్రతి ఒక్కరిపై రూ.2 లక్షల రూపాయల అప్పు వున్నదని చెప్పారు. 2004 లో తన ఆదాయం రూ.1.7లక్షలు అని చూపిన వ్యక్తికి ఇప్పుడు దేశంలోనే ధనిక ముఖ్యమంత్రిగా రూ.510 కోట్లు సంపద ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఏ వ్యాపారం చేశారు? వ్యవసాయం చేశారా? అని ప్రశ్నించారు. అదేమంటే తాను పేదవాడిని, పేపరు, టీవీ కూడా లేదు అమాయకుడిని అంటాడు అని విమర్శించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవటానికి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు.













# ఉమ్మడి అనంతపురం జిల్లాలో మహోద్యమంగా సాగిన యువగళం!

(మొదటిపేజి తరువాయి)

కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 46వరోజు (18-3-2023)న మొదలైన పాదయాత్ర 9అసెంబ్లీ నియోజకవర్గాల్లో 23రోజుల పాటు 303 కి.మీ. మేర కొనసాగింది. పాదయాత్రలో యువనేత ఎదుట వివిధ వర్గాలనుంచి సమస్యలు వెల్లువెత్తాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో యువనేతకు 500 వినతిపత్రాలు అందాయి. కదిరి, పుట్టపర్తి, పెనుగొండ, రాప్తాడు, ధర్మవరం, అనంతపురం, ఉరవకొండ, శింగనమల, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగింది. శింగనమల నియోజకవర్గం జంబులదిన్నెలో ఈనెల 8వతేదీన నిర్వహించిన రైతన్నతో లోకేష్ కార్యక్రమం అన్నదాతలపై తెలుగుదేశం పార్టీ విధానాన్ని యువనేత సాక్షాత్కరించారు. రోజురోజుకు యువగళం పాదయాత్రకు ప్రజలనుంచి వస్తున్న అనూహ్య స్పందన అధికారపార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. దారిడిపొడవునా జనం యువనేతకు నీరాజనాలు పడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెడుతున్నారు. ఆరేళ్ల చిన్నపిల్లలనుంచి 80ఏళ్ల వృద్ధుల వరకు యువనేతకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ తమ సమస్యలను విన్నవిస్తున్నారు. ఎటువంటి జన సమీకరణ లేకుండా ప్రజలు వేలాదిగా యువనేత కోసం గంటల తరబడి ఎదురుచూడటం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతోంది. తనను కలుస్తున్న ప్రజలు చెప్పే సమస్యలను ఓపిగ్గా వింటూ నేనున్నాన్న భరోసా ఇస్తున్న తీరు ప్రజలను విపరీతంగా ఆకర్షిస్తోంది. యువనేతతో ఫోటోలు దిగేందుకు ప్రతి రోజూ ఉదయం 8గంటలకు 1500 నుంచి 2వేలమంది ప్రజలు క్యాంప్ సైట్ల వద్ద క్యూకట్టడం యువనేతకు ప్రజల్లో నెలకొన్న ఆదరణకు అద్దం పడుతోంది. మండుటెండల్లో సైతం యువనేత ఎటువంటి అలసట లేకుండా పాదయాత్ర కొనసాగిస్తుండటంతో పార్టీ కేడర్ లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది. నియోజకవర్గాల వారీగా యువనేత దృష్టికి వచ్చిన సమస్యలు, ఇచ్చిన హామీలు, ఆయా నియోజకవర్గాల్లో లోకేష్ దృష్టికి వచ్చిన అవినీతి వివరాలను మీ ముందుంచుతున్నాం.

**ప్రతి వంద కిలోమీటర్లకు ఓ వరం**

- యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత నారా లోకేష్ సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.
- ప్రతి వందకిలోమీటర్ల మజిలీలో ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ... తాము అధికారంలోకి వచ్చిన వందరో47వరోజు కదిరి నియోజకవర్గం చిన్నయ్యగారిపల్లి వద్ద పాదయాత్ర 600 కి.మీ. చేరుకున్న సందర్భంగా ఆ ప్రాంతంలో టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు.
- 55వరోజు పెనుగొండ నియోజకవర్గం గుట్టూరు వద్ద 700 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా గోరంట్ల, మడకశిర ప్రాంతాల తాగు,సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి హంద్రీనీవా కాల్వ నుంచి ఎత్తిపోతల పథకం నిర్మిస్తామని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
- 63వరోజు 800 కిలోమీటర్ల మైలురాయి చేరుకున్న సందర్భంగా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మార్తాడు వద్ద చీనీ ప్రాసెసింగ్ యూనిట్ కు యువనేత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.జుల్లో సంబంధిత అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటిస్తున్నారు.

సెల్ఫీ చాలెంజ్ తో వైసిపి ఉక్కిరి

- యువనేత చేపట్టిన సెల్ఫీ చాలెంజ్ తో వైసిపి నేతలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. పెనుగొండ నియోజకవర్గ పాదయాత్రలో కియా ఫ్యాక్టరీ వద్ద యువనేత సెల్ఫీ దిగి అధికార పార్టీకి విసిరిన చాలెంజ్ హైలైట్ గా నిలచింది.
- ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ధర్మవరం చెరువు, ఎర్రగుట్టను 20ఎకరాలు ఆక్రమించి ఫామ్ హౌస్ కట్టిన విషయాన్ని యువనేత లోకేష్ వీడియో ఆధారాలతో సహా విడుదల చేయడం సంచలనం కలిగించింది.
- తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెదపప్పూరు వద్ద పెన్నానదిలో చేస్తున్న అక్రమ ఇసుక మైనింగ్ ను కూడా యువనేత బట్టబయలు చేశారు.



1.కదిరి నియోజకవర్గంలో సమస్యలు:

- కదిరి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది.
- కదిరి బైపాస్ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు.
- బట్రేపల్లి జలపాతం, తిమ్మమ్మ మర్రిమానును పర్యాటకంగా అభివృద్ధికి మంజూరు చేసిన నిధులు ఖర్చు చేయలేదు.
- ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చే ప్రక్రియ నిలిచిపోయింది.
- నల్లచెరువు మండలం తుమ్మల రోడ్డు నుంచి ఇందుకూరిపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనుల్ని తీసుకుని కంకర వేసి వదిలేశారు. రెండేళ్ళ నుంచి గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు.
- గాండ్లపెంట మండలం తుమ్మలబయలు నుంచి గొడ్డువెలుగుల వరకు రోడ్డు రోడ్లు పనులు నిలిపేయడంతో తలుపుల, తనకల్లు మండలాల్లోనూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.
- నియోజకవర్గంలో తనకల్లు మండలం మినహా మిగిలిన 5 మండలాల్లో సాగునీటి సౌకర్యం లేదు. హంద్రీనీవా నుంచి కదిరిలోని చెరువులో నింపగలిగితే కొంతమేర కరువును జయించి వలసల్ని అరికట్టవచ్చు.
- కదిరి ప్రాంతంలో రైతులు ఎక్కువగా వేరుసెనగ, టమాటా వంటివి ఎక్కువగా సాగు చేస్తున్నారు. అయితే గిట్టుబాటు ధరలు లేక ఏటా నష్టపోతున్నారు.

కదిరి నియోజకవర్గ పర్యటనలో యువనేత హామీలు:

- నియోజకవర్గంలోని తాండాలకు సురక్షిత నీరు, రోడ్లు వేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది - తాండాలకు ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్ నెట్ కనెక్షన్ అందిస్తాం.- కొక్కంటి క్రాస్ పరిధిలో ఎస్టీ భవన నిర్మాణం. - ఎస్టీలకు బ్యాక్ లాగ్ పోస్టుల క్రమ పద్ధతి ప్రకారం భర్తీ - బడ్జెట్ లో నిధులు కేటాయించి తాండాలలో దేవాలయాలు నిర్మాణం. పార్టీ పెద్దలతో చర్చించి ఎస్టీలకు భూ పంపిణీపై నిర్ణయం తీసుకుంటాం.
- కదిరి నియోజకవర్గం వేరుశెనగ, టమాట రైతులకు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం.
- నాటుసారా వ్యాపారం నుండి తాండావాసులను బయటకు తెచ్చి..ప్రత్యామ్నాయ ఉపాధిమార్గం చూపిస్తాం.

**కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి అవినీతి - అక్రమాలు :**

- ఎస్పీ కుంటలో ఏర్పాటు చేసిన సోలార్ పార్కులో కంపెనీలపై ఒత్తిళ్లు తీసుకొచ్చి రూ.8 కోట్లు వసూలు చేశారు.
- ఖాద్రీ నరసింహుడు కోనేరులోకి మురుగునీరు రాకుండా ఉండటం కోసం రూ.2.30 కోట్లతో పనులు చేపడితే ఎమ్మెల్యే సిద్ధారెడ్డి నాసిరకం పనులు చేయించి అవినీతికి పాల్పడ్డారు.
- సిద్ధారెడ్డి తన కంకర మిషన్ నుంచి వేస్టేజ్ ను పారేయడం కోసం రైతుల దగ్గర నుండి 8 ఎకరాల పొలం లాక్కున్నారు.
- ఒక్కో లేఅవుట్ కనీసం పది లక్షల వసూలు.
- కదిరిలో తన అపార్ట్ మెంట్ కు ప్రభుత్వ నిధులతో రూ.50 లక్షలు ఖర్చు పెట్టి సిమెంట్ రోడ్డు వేసుకున్నాడు.

**2.పుట్టపర్తి నియోజకవర్గంలో సమస్యలు:**

- 193 చెరువులకు నీరందించే పుట్టపర్తి ఎత్తిపోతల పథకంను ప్రభుత్వం పూర్తి చేయలేదు.
- 90 శాతం పూర్తైన హంద్రీనీవా పనులను మరుగున పడేశారు.
- మురుగునీటి శుద్ధి కేంద్రం (డ్రైనేజీ ట్రీట్ మెంట్ ప్లాంట్) నిర్వహణను గాలికొదిలేయడంతో ప్రతిరోజూ కొన్ని లక్షల లీటర్ల మురుగు నీరు బుక్కపట్నం చెరువులోకి వెళ్తోంది. ఆ చెరువు నుంచి తాగునీరు వెళ్తున్న గ్రామాల్లో జనం రోగాల బారిన పడి అవస్థలు పడుతున్నారు.
- బుక్కపట్నం మండలంలోని మారాల జలాశయాన్ని 0.5 టీఎంసీల కెపాసిటీతో 2018లోనే చంద్రబాబు పూర్తి చేశారు. కానీ నాలుగేళ్లుగా కాలువల పనులు చేపట్టలేదు.
- నియోజకవర్గంలో స్థానికంగా ఉపాధి అవకాశలు లేకపోవడంతో ఓడీసీ, నల్లమాడ, అమడగూరు మండలాల నుంచి పెద్దఎత్తున కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు.
- రాజశేఖర్ రెడ్డి గతంలో అమడగూరు మండలంలో సైన్స్ సిటీ, సోలార్ సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి వేల ఎకరాల భూమి సేకరించారు. పూర్తిగా పరిహారం కూడా ఇవ్వలేదు. అయితే ఇప్పటివరకు అక్కడ ఒక్క పరిశ్రమ కూడా రాలేదు.
- పుట్టపర్తి టౌన్ లో ప్రతి ఇంటికీ త్రాగునీరు అందించేందుకు టిడిపి హయాంలో రూ.100 కోట్లతో ప్రారంభించారు. కానీ టెండర్లు జగన్ రద్దు చేసి వేరే కంపెనీకి అప్పగించారు. నిధులు ఇవ్వకపోవడం వలన పనులు జరగడంలేదు.
- శ్రీ సత్యసాయి వాటర్ పథకం నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. 20ఏళ్లుగా పనిచేస్తున్న 573మంది కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదు.

**పుట్టపర్తి పాదయాత్రలో ఇచ్చిన హామీలు**

- అనంతపురం జిల్లాలో అత్యధిక వలసలు ఉన్న పుట్టపర్తిలో అలాంటి ప్రాంతానికి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి సాగు, తాగు నీరు అందించాలనే ఉద్దేశంతో 90 శాతం పనులు పూర్తి చేసాం. మిగిలిన పనులు వైసీపీ ప్రభుత్వం చేయలేదు..మేమొచ్చాక పూర్తి చేసి నీరిస్తాం.
- అధికారంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇస్తున్నా.
- టీడీపీ అధికారంలోకి వచ్చాక సత్యసాయి జిల్లాను అభివృద్ధి చేస్తాం.
- సత్యసాయిబాబా ప్రారంభించిన నీటి ప్రాజెక్టుకు కరెంటు బిల్లు కట్టలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉంది. ఆ ప్రాజెక్టును నేను దత్తత తీసుకుంటా...ఇంటింటికీ మంచినీటి కుళాయి ఇస్తాం.
- జిల్లా కేంద్రంగా పుట్టపర్తిని ధీటుగా అభివృద్ధి చేస్తాం..
- డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమానికి ప్రత్యేక సంక్షేమనిధిని ఏర్పాటుచేసి చంద్రన్న బీమా తరహాలో బీమా సౌకర్యం కల్పిస్తాం.
- మైదాన ప్రాంతంలో గిరిజనుల జనాభాను పరిశీలించి ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేస్తాం.
- గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు కృషిచేస్తాం.
- జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

VIIలో

చైతన్యరథం

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో మహోద్యమంగా సాగిన యువగళం!

(VI తరువాయి)

● శ్రీసత్యసాయి వాటర్ పథకాన్ని దత్తత తీసుకుంటాం. సత్యసాయి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించి, వారి సేవలను మరింత సమర్థంగా వినియోగిస్తాం.

**పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అక్రమాలు - అవినీతి:**

● దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు, అనుచరులు మట్టి దగ్గర నుంచి ల్యాండ్ మాఫియా వరకు హవా కొనసాగుతోంది.

● పుట్టపర్తి నియోజకవర్గంలో ఎవరు లేఅవుట్ వేసినా ఎమ్మెల్యే గారికి కప్పం కట్టాల్సిందే. కప్పం కడితే చాలు.. ప్రభుత్వ అనుమతులేమి అవసరం లేదు. పుట్టపర్తి చుట్టూ పర్మిషన్ లేని లేఅవుట్ లు కొన్ని వందలు వెలిశాయి.

● బిల్డర్లను బెదిరించి కోటిన్నర రూపాయాలు వసూలు చేశారు.

● ఓడీసీ మండలంలో టీచర్లంతా కలిసి ఏర్పాటు చేసుకున్న లేఅవుట్ కోసం కోటి రూపాయలు తీసుకున్నారు.

● కొత్తచెరువు వద్ద ఓ లేఅవుట్ కు దారి కోసం నిర్మించిన బ్రిడ్జి అనుమతి కోసం రూ.75 లక్షలు వసూలు చేశారు.

**3).పెనుకొండ నియోజకవర్గ సమస్యలు:**

● టీడీపీ ప్రభుత్వం రూ.5 కోట్లతో మంజూరు చేసిన వక్క మార్కెట్ ఈ ప్రభుత్వం రద్దు చేసింది.

● కర్నాటక బార్డర్ లో ఉన్న వక్కలిగలకు ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వాలి.

● పెనుగొండ నియోజకవర్గం లో కురుబ సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. ఇక్కడ గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చాలా ఏళ్లుగా ఉంది. రెండున్నర సంవత్సరాల కిందట ఇక్కడ గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది. అయితే అప్పుడు మంత్రిగా ఉన్న శంకర్ నారాయణ దీని గురించి పట్టించుకోలేదు.

● శ్రీకృష్ణదేవరాయలు కాలంలో రెండో రాజధానిగా ఉన్న పెనుకొండ కోటకు రోడ్డు మంజూరు చేస్తే పనులు ప్రారంభిస్తే వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లుగా రోడ్డు నిర్మాణాన్ని గాలికి వదిలేసింది.

● పెనుగొండ కేంద్రంగా మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని జగన్ రెండేళ్ల క్రిందట ప్రకటించి రెండేళ్లలో రెండుసార్లు శంకుస్థాపన చేశాడు కానీ ఒక్క ఇటుక కూడా పేర్చలేదు.

● టిడిపి హయాంలో మడకశిర బ్రాంచ్ కెనాల్ 90 శాతం పూర్తి చేసి మడకశిరలోని చెరువుకు నీరు అందించినా అక్కడక్కడ బ్రిడ్జిలు, కల్వర్టులకు సంబంధించిన పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయి..కానీ వైసీపీ ప్రభుత్వం మడకశిర బ్రాంచ్ కెనాల్ ను గాలికి వదిలేసింది.

● మడకశిరలోని 100 చెరువులకు నీరు ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన జగన్ ఇచ్చిన హామీ నీటిమూటైంది.

● బైపాస్ కెనాల్ నిర్మాణంపై ప్రకటన చేసి రెండేళ్లు అవుతున్నా..పనులు చేపట్టలేదు.

పెనుగొండకు ఇచ్చిన హామీలు:

● విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

● టిడిపి గెలిచిన వెంటనే సాగు, తాగునీటి పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తాం.

● కియా అనుబంధ సంస్థలు అన్ని తిరిగి రాష్ట్రానికి తీసుకొస్తాం.

● లేపాక్షి భూములు వెనక్కి తీసుకోని పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తాం.

● హంద్రీనీవా పూర్తి చేసి నియోజకవర్గం లో సాగు, త్రాగు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటా.

● ఇటుకల తయారీని కుటీర పరిశ్రమగా గుర్తించి షెడ్ల నిర్మాణానికి సబ్సిడీ రుణాలు అందిస్తాం.

● ఇటుకల తయారీకి అవసరమైన గ్రామీణ చెరువుల్లో మట్టి తోలుకోవడానికి, కట్టెలు కొట్టుకోవడానికి ఉచితంగా అనుమతులు ఇస్తాం.

● జీసీల్లో ఉన్న ఉపకులాల వారీగా కమ్యూనిటీ భవనాలు



నిర్మాణం చేసే బాధ్యత నాది.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం షాపుల్లో గీత కార్మికులకు రిజర్వేషన్ అమలు చేస్తాం. నీరా కేఫ లకు అనుమతులు ఇస్తాం.

● వైసిపి నాయకులు బంజరు భూములను కబ్జా చేశారు. వాటిని వెనక్కి తీసుకొని గొర్రెలు మేపుకోవడనికి కురుబలకి కేటాయిస్తాం.

● గోపాలమిత్ర పథకాన్ని జగన్ అటక ఎక్కించారు. టిడిపి గెలిచిన వెంటనే గోపాలమిత్ర పథకాన్ని అమలు చేస్తాం.

● పవర్ లూమ్ కి 500 యూనిట్లు, చేనేత మగ్గం ఉన్నవారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చాక యువ న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటాం.

● న్యాయస్థానాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తాం. న్యాయవాదులకు రాయితీపై ఇళ్లస్థలాలు కేటాయిస్తాం.

● అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం వక్కలిగలకు నిధులు కేటాయిస్తాం.

● వక్క మార్కెట్ ను మడకశిరలో అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తాం.

● వక్కలిగలను ఓబీసీలో చేర్చడం బీసీ కమిషన్ నిర్ణయం తీసుకోవాలి. దీనిపై పార్టీ అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

● పెద్దలతో చర్చించి కర్నాటక, తమిళనాడులో చదివేవాళ్లకు ఇవ్వడంపై నిర్ణయం తీసుకుంటాం.

● విద్యుత్ లీడర్లు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ, శాసనమండలి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తాం. ఈ ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే టిడిపి ప్రభుత్వంలో విద్యుత్ లీడర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం.

**పెనుకొండ ఎమ్మెల్యే అవినీతి - అక్రమాలు:**

● అవినీతి అనకొండ ఇంద్ర భవనానికి మాత్రం డ్రైనేజ్ ఏర్పాటు చేసుకున్నారు.

● ఎమ్మెల్యే శంకర్ నారాయణ నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలానికి ఒక తమ్ముడిని ఇన్చార్జిగా నిర్మించి సామంత రాజులను చేశాడు. ఇప్పటివరకు వందల ఎకరాలను కాజేశారు.

● పేదలకి ఇళ్ళ స్థలాలు, పక్కా ఇళ్ళ నిర్మాణం పేరుతో రూ.250 కోట్లు కొట్టేస్తున్నారు శంకర్ నారాయణ అండ్ బ్రదర్స్

● కియా పరిశ్రమలో ఎమ్మెల్యే శంకర్నారాయణ, తమ్ముళ్లు కాంట్రాక్ట్ పనులు చేసుకుంటున్నారు. కీయాలో క్యాంటీన్ దగ్గర నుంచి స్క్రాప్ కాంట్రాక్టు అన్ని బెదిరించి మరీ లాక్కున్నారు.

● కియా కంపెనీ వాళ్లు ఒక్కో లేబర్ కు రోజుకు 800 ఇస్తుండగా ఈయన మాత్రం 400 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నాడు. అంటే ఒక్కో కార్మికుడి నుంచి నెలకు 12 వేల రూపాయలు దోచుకుంటున్నాడు.

● నియోజకవర్గంలో ఎక్కడ ఏ లేఅవుట్ వేసినా.. వారినుంచి ఎమ్మెల్యే శంకర్నారాయణ ఎకరాకు 5 లక్షల నుంచి 10 లక్షలు వసూలు చేస్తున్నాడు.

● రొద్దంలో నకిలీ పత్రాలు సృష్టించి ఓ అమాయక కుటుంబానికి చెందిన భూమిని కాజేశారు.

● అంతేకాకుండా నియోజకవర్గంలో ఏ ఉద్యోగి బదిలీ కావాలన్నా ఎమ్మెల్యేకు ముడుపులు చెల్లించుకోవాల్సిందే.

● దొంగ వే బిల్లులు సృష్టించి కర్ణాటక నుంచి ప్రతి రోజు డీజిల్ తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నాడు. కర్ణాటక డీజిల్ విక్రయిస్తూ రోజుకు లక్షల్లో సంపాదిస్తున్నాడు.

● పెన్నా నది నుంచి రోజుకు 100 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలిస్తున్నాడు. ఇక్కడి నుంచి ఇసుకను బెంగళూరుకు తరలించి రోజుకు ఐదు నుంచి పది లక్షలు జేబులో వేసుకుంటున్నాడు.

**4. రాప్తాడు నియోజకవర్గ సమస్యలు:**

● జాకీ పరిశ్రమ కోసం కేటాయించిన ఎమ్మెల్యే ఆక్రమించాలని చూస్తున్నారు.

● జాకీ పరిశ్రమ కోసం పోరాడిన వారిపై తప్పుడు కేసులు బనాయించారు.

● పాదయాత్రలో భాగంగా రాప్తాడు నియోజకవర్గానికి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే జీడిపల్లి పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేస్తాం అన్నారు. పుట్టకనుమ రిజర్వాయర్ ను క్యాన్సిల్ చేసి దానికి స్థానంలో తోపుదుర్తి, ముట్టాల, దేవరకొండ జలాశయాలకు శంకుస్థాపనకు చేశారు. ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని.. రాప్తాడును కోనసీమలా మారుస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికాడు. శంకుస్థాపన చేసి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఒక్క ఎకరా భూ సేకరణ కూడా పూర్తి చేయలేదు.

**రాప్తాడుకు ఇచ్చిన హామీలు :**

● టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటోలకు గ్రీన్ ట్యాక్స్ తగ్గిస్తాం. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో తిరిగే ఆటోలకు సింగిల్ పర్మిట్లు ఇస్తాం. రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటాం.

● జాకీ పరిశ్రమ కోసం పోరాడిన వారి పై వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులు మాఫీ చేస్తాం.

● నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య తీర్చేందుకు ప్రతి ఇంటికి నీటి కుళాయి ఏర్పాటు చేస్తాం.

● పేరూరు ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేయడంతో పాటు సోమరవాండ్లపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందిస్తాం.

● నియోజకవర్గం సమస్యలు పరిష్కరించే బాధ్యత నేను స్వయంగా తీసుకుంటాను

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యసాయి మంచినీటి పథకాన్ని దత్తత తీసుకొని మరిన్ని గ్రామాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకుంటా.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీకృష్ణదేవరాయలు జయంతి, వర్థంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తాం.

● పేద విద్యార్థులకు గొడ్డలిపెట్టులా మారిన జిఓ నెం.77ను రద్దుచేసి పాత ఫీ రీఎంబర్స్ మెంట్ను పునరుద్ధరిస్తాం.

● విద్యార్థులు వివిధ పోటీపరీక్షలకు శిక్షణ తీసుకునేందుకు అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ ను తిరిగి ప్రారంభిస్తాం.

● కరోనా సమయంలో హాజరుశాతం లేక డిటైన్ కు గురైన విద్యార్థుల అడ్మిషన్ పునరుద్ధరించి పరీక్షలు రాసుకునే అవకాశం కల్పిస్తాం.

**రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అక్రమాలు:**

● దోపిడీదుర్తి కుటుంబం అధికారంలోకి రాగానే కొంత మంది పోలీసుల్ని పార్ట్నర్స్ గా చేర్చుకొని రైతులను, రియల్ ఎస్టేట్ వారిని బెదిరించి వందల ఎకరాలు దోచేసారు.

● రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లో ఎక్కడ ఏ లేఔట్ వేయాలన్నా ఈ దోపిడీదుర్తి కుటుంబానికి కప్పం కట్టాల్సిందే. ఎకరానికి 10 లక్షలు వసూలుచేస్తున్నారు. విశాఖపట్నంలో కూడా ఈ కుటంబం భూకబ్జాలు చేసింది.

● చెన్నేకొత్తపల్లి మండలంలో ఓ రైతు తన భూమి వీరికి భూమి అమ్మలేదని పొలంలో ఉన్న మామిడి చెట్లు మొత్తం రాత్రికి రాత్రి నరికేశారు. అంటే ఇది ఎంత దారుణమైన కుటుంబమో అర్థం చేసుకోండి.

● ఎమ్మెల్యే అన్న రాజారెడ్డి అనంతపురం టౌన్ లో కోటి రూపాయలు విలువైన మున్సిపాలిటీ స్థలాన్ని ఆక్రమించి పెద్ద నిర్మించాడు.

VIII

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో మహోధృతంగా సాగిన యువగళం!

(VII తరువాయి)

● అనంతపురం సిటీకి ఆనుకొని ఉన్న ఉప్పరపల్లి అనే గ్రామంలో పది ఎకరాల వంక పోరంబోకు భూమిని ఎమ్మెల్యే అన్న తోపుదుర్తి చందు అనుచరులు కబ్జా చేశారు. ఈ భూమి విలువ 30 కోట్లు.

● రాప్తాడు నియోజకవర్గంలో ఇసుక, మట్టి, కంకర దందా మొత్తం దోపిడీదుర్తి కుటుంబానిదే. ఆఖరికి ట్రాన్స్ పోర్ట్ కి కూడా వాళ్ళ టిప్పర్లే వాడాలని బెదిరిస్తారు.

● దోపిడీదుర్తి కుటుంబానికి ఒక దోపిడీ కంపెనీ ఉంది దాని పేరు రాక్రిట్. అనంతపురంలో 9 వేలు, గుంటూరు, కృష్ణా లో వేల ఇళ్లు నిర్మించే కాంట్రాక్ట్ తీసుకున్నారు. ఎన్నికల్లో సొంత ఇళ్లు లేదు అని ఏడ్చిన వాళ్లకి ఇంత పెద్ద కాంట్రాక్ట్ ఎలా ఇచ్చారు?

● ఇళ్ల నిర్మాణం లో దోపిడీదుర్తి కుటుంబం కొట్టేసిన సొమ్ము ఎంతో తెలుసా 280 కోట్లు.

● టీడిపి హయాంలో జాకీ పరిశ్రమ రాప్తాడుకి తీసుకొచ్చాం. దోపిడీదుర్తి కుటుంబంజాకీ కంపెనీని 15 కోట్లు కప్పం కట్టాలని బెదిరించింది. ఆ దెబ్బకి జాకీ వేరే రాష్ట్రానికి పారిపోయింది.

● సహకార డైరీ పేరుతో మహిళల నుండి డ్వాక్రా సొమ్ము 10 కోట్లు వసూలు చేశారు. ఆ డబ్బుతో డైరీ ఏర్పాటు చేస్తూ సొంత సొమ్ము తో ప్రజల్ని ఉద్ధరిస్తున్నట్టు చూపిస్తున్నారు.

**5. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ సమస్యలు:**

● ధర్మవరంలో చేనేతల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి.

● ఒక్క ధర్మవరంలో 55మంది చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు.

● చేసినంత కష్టానికి ఫలితం దక్కడం లేదు. చేనేతలకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం లేదు.

● కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి బోటులో తిరగడానికి వాటర్ లెవల్ ఉండాలని వ్యవసాయానికి నీరు వదలకపోవడంతో 2 వేల ఎకరాలకు నాలుగేళ్లుగా సరిగా నీరు విడుదల కావడం లేదు.

● చిత్రావతి నదికి ఆనుకుని ఉన్న పొలాల్లో ఇసుక తవ్వకాల చేపట్టడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు.

● అక్రమైనింగ్ చేయొద్దన్న అధికారిని బదిలీ చేయిస్తుండటంతో వీరి ఒత్తిళ్లకు తట్టుకోలేక మరో అధికారి సెలవు పై వెళ్ళిపోయాడు.

**ధర్మవరం నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు:**

● పట్టణ ప్రాంతాల్లో చేనేత కార్మికులకు టిడ్కో ఇళ్లు, మౌలిక వసతులతో కూడిన కామన్ వర్కింగ్ షెడ్లు ఏర్పాటు చేస్తాం.

● ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు అధికారంలోకి రాగానే పరిహారం.

● టీడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత ను దత్తత తీసుకుని సమస్యలు పరిష్కరిస్తాను.

● జిల్లేడు బండ ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం అందించేలా టీడీపీ తరపున ప్రభుత్వంపై వత్తిడితెస్తాం. పక్షాన నిర్వాసితుల సమస్యను అసెంబ్లీ, మండలి దృష్టికి తీసుకెళ్తాం.

● ధర్మవరంలో ఎమ్మెల్యే దోచుకున్న భూములు అన్ని పేదలకు పంచుతాం.

**ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అక్రమాలు..కబ్జాలు:**

● ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి. వెంకటరామిరెడ్డికి ధర్మవరం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి ప్రతినెల రూ.30 లక్షల వాటా వెళ్తుంది. ఎవరైనా వెంచర్ వెయ్యాలి అంటే ఎమ్మెల్యేకి కప్పం కట్టాల్సిందే.

● ధర్మవరం టౌన్ ని అనుకోని ఉన్న ఎర్రగుట్టను మింగేసి ఫామ్ హౌస్ కట్టాడు. 20 ఎకరాల భూమి స్వాహా.

● ఎస్టీ భూములను దౌర్జన్యంగా లాక్కొని తమ్ముడి భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు.

● ఫామ్ హౌస్ లో రేసింగ్ ట్రాక్, గుర్రపు స్వారీ కోసం ప్రత్యేక రోడ్డు వేయించుకున్నాడు. బోటింగ్ కోసం చెరువులో ప్రత్యేక పాయింటు ఏర్పాటు చేసుకున్నాడు.

● గుట్టపై ఉన్న అమ్మవారి ఆలయాన్ని పడగొట్టేసి అందులో ఉన్న గుప్తనిధుల్ని కాజేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ విషయం బయటకు రాకుండా



జేసిబి డ్రైవర్‌ను చంపేశారు.

● ధర్మవరం మెయిన్ రోడ్డుకు అనుకొని ఉన్న వందల ఎకరాలను స్వాధీనం చేసుకున్నాడు.

● ధర్మవరం మండలం గరుడంపల్లి వద్ద సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం టిడిపి హాయంలో 106 ఎకరాలు కేటాయిస్తే ఆ కంపెనీ యజమానులను బెదిరించి 106 ఎకరాలను తమ్ముడి పేరుతో రాయించుకున్నాడు.

● ముదిగుబ్బ మండలంలో ఎమ్మెల్యే అనుచరుడు నారాయణరెడ్డి ముదిగుబ్బ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్థలాలు మొత్తం కబ్జా చేశాడు. సుమారు 50 కోట్లు విలువ చేసే 30 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్లాట్లుగా చేసి అమ్మేస్తున్నాడు.

● ధర్మవరం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా సాయి నగర్ కాలనీలో సుమారు 500 మంది 30 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్నారు. ఇప్పుడు ఒక కాలనీ మొత్తం నాదని, డబ్బులు చెల్లించకపోతే ఇల్లు పడగొట్టి ఖాళీ చేయిస్తానని పేదలపై దౌర్జన్యం చేస్తున్నాడు. ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుంది.

● ఉప్పలపాడు రీచు నుంచి రోజు వందల కొద్ది టిప్పర్లు బెంగళూరుకు వెళ్తున్నాయి.

● చిత్రావతి రిజర్వాయర్ ముంపు గ్రామాలకు పెద్ద మొత్తంలో పరిహారం ఇస్తామని చెప్పి తన అనుచరులను ముంపు బాధితుల జాబితాలో చేర్చి సుమారు రూ.20 కోట్లు కాజేశాడు.

**6.అనంతపురం అర్బన్ సమస్యలు:**

● అనంతపురం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది.

● మున్సిపల్ కార్మికులు జీతాలు సరిగా రాక ఇబ్బంది పడుతున్నారు.

● గతేడాది అనంతపురం నగరాన్ని వరదలు ముంచెత్తాయి. రెండు వేల ఇల్లు నీట మునిగాయి. దీనికి ప్రధాన నగరం మధ్యలో వెళ్లే వాగులు వంకలు కబ్జా చేసి ఇళ్లు కట్టేడం వల్ల. 40 అడుగులు ఉండాల్సిన నడిమి వంక 10 అడుగులకు కుదించుకుపోయింది.

● టీడిపి హయాంలో నడిమి వంకకు రెండువైపులా రక్షణ గోడ నిర్మాణాన్ని చేపట్టి సగం పనులు పూర్తయ్యాయి. కానీ ఆ పనులు వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదు.

**అనంతపురానికి ఇచ్చిన హామీలు:**

● టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేసి సిటీ ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మారుస్తాం.

● టీడిపి అధికారంలోకి రాగానే అనంతపురం అర్బన్ పరిధిలో నిర్మించిన 12 వేల టిడ్కో ఇళ్ళ పంపిణీ చేస్తాం.

● సంజీవరెడ్డి స్టేడియాన్ని గతం కంటే మరింత అభివృద్ధి చేసాం.

● గుత్తి రోడ్ లోని డంపింగ్ యార్డ్ ను మరో ప్రాంతానికి తరలిస్తాం.

● నగరంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తాం.

● టీడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్డిటి సేవలు మరింత విస్తరించే విధంగా కలిసి పనిచేస్తాం.

● ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల అభివృద్ధి కోసం ఆర్డిటితో కలిసి పనిచేస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెదురుసొసైటీలను పునరుద్ధరించి వెదురుకొనుగోలుకు సబ్సిడీలు అందజేస్తాం.

● మేదర్లు వస్తువులను విక్రయించుకునేందుకు ఎగ్జిబిషన్లలో స్టాళ్లు కేటాయిస్తాం.

● మేదర్లు తయారుచేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం.

● క్షౌరవృత్తిదారులు, నాయీబ్రాహ్మణులకు పరికరాల కొనుగోలు, సెలూన్ల ఏర్పాటుకు విరివిగా సబ్సిడీరుణాలు మంజూరు చేస్తాం.

**7.ఉరవకొండ నియోజకవర్గంలో సమస్యలు:**

● బెలుగప్ప మండలంలో హంద్రీనీవా 36వ ప్యాకేజీ పనులు నిలిచిపోయాయి.

● వజ్రకరూరు మండలంలో 36వ ప్యాకేజీ హంద్రీనీవా పనులు ఆగిపోయాయి.

● గుంతకల్ బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణ పనులు కూడా ఆగిపోయాయి.

● లత్తవరం, షెక్షానిపల్లి, కోనాపురం, చాబాల, ధర్మపురి గ్రామాలకు నీరందించే పనులు నాలుగేళ్లుగా మొదలపెట్టదు.

**ఉరవకొండ నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు:**

● టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాజీ సైనికులకు ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్యూరిటీ సిబ్బందిగా నియమించే అంశాన్ని పరిశీలిస్తాం.

● మాజీ సైనికుల ఇళ్లనిర్మాణానికి సహాయం అందజేస్తాం.

● జీడిపల్లి నిర్వాసితులకు మంజూరైన 'ఆర్ అండ్ ఆర్' పనులు ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు కూడా మొదలు కాలేదు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులు విడుదల చేస్తాం.

● ఉరవకొండ మండలంలోని లత్తవరం, షెక్షానిపల్లి, కోనాపురం..వజ్రకరూరు మండలంలోని చాబాల, ధర్మపురి.. బెలుగుప్ప మండలంలోని గంగవరం, కోనాపురం, నరసాపురం, బ్రాహ్మనపల్లి శ్రీరంగపురం, చెరువులకు మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హంద్రీనీవా ద్వారా నీటిని తీసుకురావడానికి చర్యలు చేపడుతాం.

● 50వేల ఎకరాలలో సాముహిక బిందుసేద్యం (మెగా డ్రిప్) పథకం ద్వార రైతులకు నీరు అందించాలి అనే ఉద్దేశ్యంతో రూ.890కోట్లతో చేపట్టిన పనులు నిలిచిపోయాయి. దాన్ని మళ్లీ ప్రారంభించి పనులను పూర్తి చేసి అగ్రీహబ్బర్ హబ్ గా మారుస్తాం.

● కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మన ప్రభుత్వ హయంలోనే సర్వే పూర్తి అయినది దీని కొరకు చొరవ చూపుతాము.

● అరవకూరు గ్రామంలో శ్మశానం ఏర్పాటు చేసి స్థలానికి హద్దులు ఏర్పాటు చేస్తాం.

● అనంతపురం-బళ్లారి రోడ్డును అధికారంలోకి వచ్చాక నిర్మిస్తాం.

● ఉరవకొండలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయిస్తాం.

**ఉరవకొండలో ప్రణయ్ రెడ్డి అవినీతి - అక్రమాలు:**

● మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కొడుకు ప్రణయ రెడ్డి అనంతపురం. కూడేరు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భూదందాలు చేస్తున్నాడు.

● కూడేరు పరిధిలో ఎక్కడ లేఅవుట్ వేయాలన్న ఎకరాకు ఐదు లక్షలు ప్రణయ్ రెడ్డికి కప్పం కట్టాల్సిందే.

● కూడేరులో ఓ మహిళకు చెందిన భూమిని ఫేక్ ఆధార్ కార్డు సృష్టించి కొట్టేశాడు.

● కూడేరు మండలం కమ్మూరు గ్రామ పరిధిలో అసైన్డ్ భూమికి సంబంధించి నకిలీ ఎన్ఓసీలు సృష్టించి భూమి కాజేడానికి ప్రయత్నించాడు.

● గాలి మరలకు సంబంధించి అనేక అక్రమాలు చేస్తున్నాడు. విండ్ పవర్ సంస్థలకు వాహనాలన్నీ ఈయనే సప్లై చేస్తున్నాడు.

● ఇటీవల ఓ సంస్థ వీళ్ళు పంపించే వాహనాలు బాలేవని చెప్పినందుకు వాళ్ల తలలు పగలగొట్టారు.

IXలో

చైతన్యరథం

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో మహోద్యమంగా సాగిన యువగళం!





(IX తరువాయి)

● గాలి మరల వద్ద పనిచేసే సెక్యూరిటీ గార్డులను శ్రమ దోపిడీ చేస్తున్నాడు. సంస్థల నుంచి పెద్ద మొత్తంలో వేతనాలు తీసుకొని, సెక్యూరిటీ గార్డులకు మాత్రం సగం కూడా ఇవ్వడం లేదు.

● రేషన్ బియ్యాన్ని కూడా కర్ణాటక లో అమ్ముతున్నాడు.

● కూడేరు మండలంలో హెచ్పీసీఎల్ గ్యాస్ పైప్ లైన్ పరిహారం విషయంలో సుమారు ఐదు కోట్ల వరకు అక్రమాలు చేశారు.

● కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో నక్కలగుట్టను ప్రణయ్ అనుచరుడు కబ్జా చేశాడు. అక్కడితో ఆగకుండా గుట్టపై చీని చెట్లు ఉన్నట్లు సృష్టించి రూపాయలు లక్షల్లో పంట నష్ట పరిహారం కాజేశాడు.

**8.శింగనమల నియోజకవర్గ సమస్యలు:**

● 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు..కానీ మీటర్లు పెడితే ఎక్కువ బిల్ వస్తుందని రైతులు భయపడుతున్నారు.

● ఉల్లికంటిపల్లి గ్రామం 1టీఎంసీ వస్తే మునిగిపోతోంది. పరిహారం ఇప్పిస్తామని చెప్పి హామీ ఇచ్చి 4ఏళ్లు గడిచినా ఒక్కసారి కూడా బాధితుల మొఖం చూడలేదు. మొత్తం 159 కుటుంబాలు పరిహారం పూర్తిస్థాయిలో అందక ఆర్థిక ఇబ్బందులతో నలిగిపోతున్నారు.

**శింగనమలకు ఇచ్చిన హామీలు:**

● చాగల్లు రిజర్వాయర్ నిర్వాసితుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన సమయంలో స్థలం సరిపోక ఎవరికైనా ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఉంటే వారిని గుర్తించి, వారి వివరాలు తీసుకుని వారికి కూడా న్యాయం చేస్తాం.

● టీడీపీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఉంటిగల్లు గ్రామస్తులకు న్యాయం చేస్తాం. ఆర్ అండ్ ఆర్, పునరావాసం, సిమెంట్ రోడ్లు, శ్మశానవాటికకు స్థలం, పాఠశాలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేస్తాం.

● చీని, అరటి, వేరుశనగ, టమాటో రైతుల్ని ఆదుకుంటాం.

**శింగనమలకు ఇచ్చిన హామీలు :**

● బుక్కరాయసముద్రం మండలం దెంతలూరులో సెంట్రల్ యూనివర్సిటీ పనులు ప్రారంభించాం. వైసిపి వచ్చిన తరువాత ఆపేసారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేస్తాం.

● బుక్కరాయసముద్రం మండలం సిద్ధరామపురంలో పోలీసు క్వాటర్స్ నిర్మాణ పనులు ప్రారంభించాం. వైసిపి వచ్చిన తరువాత ఆపేసారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు పూర్తి చేస్తాం.

● గార్లదిన్నె మరియు శింగనమల మండల కేంద్రాలలో షాదీఖానాలను టిడిపి ప్రభుత్వం నిర్మించింది. మిగిలిన 10 శాతం పనులను వైసిపి పూర్తిచెయ్యలేదు. టిడిపి అధికారం వచ్చిన వెంటనే షాదీఖానాల నిర్మాణం పూర్తిచేస్తాం.

● గండికోట-నిట్టూరు-బుక్కాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు టిడిపి ప్రభుత్వంలో వేగంగా జరిగాయి. ఇప్పుడు వైసిపి ప్రభుత్వం ఆ పనులు ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తిచేస్తాం.

● కొర్రపాడు గ్రామము నందు ఎస్సీ బాలికల కోసం రూ.20 కోట్ల గురుకుల పాఠశాలను దాదాపుగా 90 శాతం పనులను పూర్తి చేస్తే, ఇప్పటి వరకు మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి పాఠశాలను ప్రారంభచలేదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ పనులు పూర్తిచేస్తాం.

● చిత్రావతి నదిపై తాడిపత్రి-పులివెందుల వెళ్ళేందుకు ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జ్ నిర్మాణ పనులు కమీషన్ల కోసం నిలిపివేసారు. వర్షాలు పడినప్పుడు ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్నారు. బ్రిడ్జ్ నిర్మాణాన్ని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిచేస్తాం.

● వడ్రంగి పనిచేస్తున్న విశ్వబ్రాహ్మణులకు సబ్సిడీపై పనిముట్లు ఇచ్చేందుకు తక్షణ చర్యలు తీసుకుంటాం.

● వెనుకబడిన విశ్వబ్రాహ్మణులను కార్పొరేషన్ ద్వారా ఆదుకుంటాం.

● ఆరోగ్యశ్రీని విస్తరింపజేసి మరింతసమర్థవంతంగా అమలు చేస్తాం.

● హెల్త్ యూనివర్శిటీ పేరును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా పేరు మారుస్తాం.

● మత్స్యకారుల చేపల వేట వృత్తిని దెబ్బతీసేలా జగన్మోహన్ రెడ్డి తెచ్చి జీఓ 217ను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తాం.

● గత పాలనలో చేపల వేట వృత్తి చేసుకునేవారికి 75శాతం సబ్సిడీతో పనిముట్లు అందించాం. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని కొనసాగిస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చాక యాదవ కార్పొరేషన్ ను నిధులు కేటాయించి సబ్సిడీ రుణాలిస్తాం.

● శింగనమలలో యాదవ భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

● వేసవికాలంలో జీవాలకు తాగునీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

● గాండ్ల సోదరులు కోరిన విధంగా బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేస్తాం.

**శింగనమల ఎమ్మెల్యే అవినీతి - అక్రమాలు:**

● ఎమ్మెల్యే భర్త సాంబశివారెడ్డి ప్రభుత్వ భూములు, వివాదాలు ఉన్న భూములను కొట్టేస్తున్నారు. సుమారుగా 500 ఎకరాలు లేపేసి వాటాలు వేసుకొని పంచేసుకున్నారు.

● పాములాయి నుంచి ముచుకోట వరకు జాతీయ రహదారి నిర్మాణం జరుగుతోంది. ముందుగానే ఏ రహదారి డిపిఆర్ తెలుసుకుని ఆయా మార్గంలో భూములు కొట్టేశారు. అమ్మడానికి ఒప్పుకొని రైతులపైకి రెవెన్యూ అధికారుల్ని ఉసిగొల్పి లాక్కున్నారు. ఎంతవరకు వెళ్లారంటే భూమి అమ్మడానికి అంగీకరించని రైతుకు చెందిన పచ్చటి పొలాన్ని ట్రాక్టర్ తో తొక్కించారు.

● పుట్లూరు మండలంలో కాల భైరవ స్వామి ఆలయ పునరుద్ధరణకు ఆర్థిక సాయం కోరితే సాంబశివరెడ్డి వద్దకు వెళితే రూ.10 లక్షలు కమిషన్ అడిగారు.

● కోడుమూరు గ్రామంలో 2.51 ఎకరాల ఎస్సిల ష్మశానాన్నికబ్జా చేసారు.

● విండ్ మిల్, సోలార్ ప్రాజెక్టుల యాజమాన్యాలను బెదిరించి నెలకు కోటి రూపాయలు కొట్టేస్తున్నారు.

● బుక్కరాయసముద్రం మండలం భద్రంపల్లి లో రైతులకు చెందిన 18 ఎకరాల చుక్కల భూమి వైసిపి నాయకులు ఆక్రమించుకున్నారు.

**9.తాడిపత్రి నియోజకవర్గంలో సమస్యలు:**

● పెండేకల్లు ప్రాజెక్టు నిర్మించి ఏళ్లు అవుతుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.122 కోట్లతో కాలువలు పూర్తి చేసి 18వేల ఎకరాలకు నీరు అందిస్తామని అన్నారు. కనీసం ఒక గంప మట్టి కూడా తియ్యలేదు.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం.

● తాడిపత్రిలోని గ్రానైట్ పరిశ్రమలకు రాయల్టీ పెంపు కారణంగా 110 గ్రానైట్ ఫ్యాక్టరీల్లో కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.

● రాయల్టీ రెండింతలు పెంచారు. కరెంటు కోతలు విధించారు. కరెంటు కోతలతో చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. 20వేల ఉపాధి కోల్పోయారు.

● పెంచిన రాయల్టీ, కరెంట్ ఛార్జీలు, పెట్రోల్,డీజిల్ ధరలు అన్ని తగ్గిస్తాం. వేధింపులు లేకుండా వ్యాపారం చేసుకునే పరిస్థితి కల్పిస్తాం.

తాడిపత్రికి ఇచ్చిన హామీలు:

● తబ్బుల గ్రామస్తులు చాగల్లు రిజర్వాయర్లో ముంపుకు తబ్బుల గ్రామస్తులను ఆదుకుంటా. గ్రామంలో శ్మశానవాటికను ఏర్పాటు చేస్తాం.

● మత్స్యకారులకు చెరువుల్లో పెంచుకునేందుకు చేప పిల్లలను సబ్సిడీపై అందిస్తాం.

● 2024లో దూదేకుల ముస్లింలకి చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దూదేకుల ముస్లింలు ఎక్కువ ఉండే గ్రామాల్లో ప్రత్యేక ఖబర్ స్తాన్(స్మశానం)లు నిర్మిస్తాం. దూదేకుల ముస్లిం విద్యార్థులకు శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందజేస్తాం.

● టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బేడ/ బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇస్తాం. ఎస్సీలకు అందే అన్ని సంక్షేమ కార్యక్రమాలు బేడ/ బుడగ జంగాల కు అమలు చేస్తాం.

● పసలూరు గ్రామస్తుల ఇబ్బందులను తొలగించేందుకు రోడ్డు నిర్మిస్తాం.

● రెడ్డి సోదరులపై పెట్టిన అక్రమ కేసులు మాఫీ చేస్తాం. పేద రెడ్లను ఆదుకుంటాం. రెడ్ల కార్పొరేషన్ ను మేం అధికారంలోకి వచ్చాక బలోపేతం చేస్తాం.

తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి అక్రమాలు:

● తూట్రపల్లిలో భోజన విరామ సమయంలో కొందరు స్థానికులు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అక్రమాలచిట్టా నాకు ఇచ్చారు.

● నియోజకవర్గంలోని కొండలు, గుట్టలు, నదులు, గనులు అన్నిటినీ మింగేస్తున్న అతిపెద్ద అవినీతి అనకొండ పెద్దారెడ్డికి ఎమ్మెల్యే కాకముందు ఆయనకు చిన్న వాహనం ఉండేది.

● ఇప్పుడు పదుల కొద్దీ లగ్జరీ కార్లు ఉన్నాయి. మొదట్లో పెన్నానది నుంచి ఇసుక తోలే ఎద్దుల బండి యజమానుల నుంచి రూ.10 వేలు వసూలు చేసే ఎమ్మెల్యే పెద్దారెడ్డి... ఇప్పుడు ఏకంగా పెన్నా నదికే గేట్లు పెట్టేసి తన అనుచరులకు నదిని వాటాలు వేసి పంచేసాడు.

● ప్రతిరోజూ వందల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ రోజుకు రూ.3లక్షల చొప్పున దోచుకుంటున్నాడు. పెద్దపప్పూరు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొన్ని వేల టిప్పర్ల ఇసుక అక్రమంగా తరలించారు.

● ఇసుకతోపాటు కొండలు, గుట్టలను కూడా వదలడం లేదు. ట్రాక్టర్ మట్టిని రూ.2వేల చొప్పున తాడిపత్రిలోనే విక్రయిస్తున్నారు. మట్టి తవ్వకాలతో గుట్టలను చదును చేసిన తర్వాత పనిలో పనిగా ఆ భూమిని ఆక్రమించేసి కంచె వేసుకుంటున్నాడు.

● చాగల్లు రిజర్వాయర్ నిర్వాసితుల కాలనీలో గత ప్రభుత్వంలో గుడి, బడి వంటి భవిష్యత్తు అవసరాల కోసం రెండు ఎకరాలు కేటాయిస్తే, ఎమ్మెల్యే అనుచరుడు ఆ భూమిని కబ్జాచేశారు.

● రాయల చెరువులోని బలపం ఫ్యాక్టరీల యజమానులను బెదిరించి కమీషన్లు వసూలు చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఎన్నికల్లో గెలుపు కోసమే ప్రజలను మోసం చేశారు. సానుభూతి ఓట్ల కోసం. అడ్డగోలు డ్రామాలాడి తెలుగుదేశం పార్టీపై లేనిపోని అబాండాలు మోపారు. వెంటనే వైసిపి గుర్తింపుని ఎన్నికల సంఘం రద్దు చేయాలి.

- గణబాబు ,పశ్చిమ శాసనసభ్యులు

## స్కాముల్లో జగన్ ఆరితేరారు : బండారు సత్యనారాయణమూర్తి



స్కాముల్లో జగన్ రెడ్డి ఆరితేరిపోయారని బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం ఉదయం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఫిల్మ్ అవసరాల కోసం విశాఖలో రామానాయుడు స్టూడియో కి ఎకరా 20 లక్షల చొప్పున 54 ఎకరాలు టీడీపీ హయాంలో ఇచ్చామని, రాజశేఖర రెడ్డి హయాం లో అడ్డుకోవాలని చూసారు కాని అది జరగలేదని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి రామానాయుడు స్టూడియో స్థలంపై కన్ను పడిందని, ఇపుడు 17 ఎకరాలు జీవీఎంసీ కమిషనర్ కి పవర్ ఆఫ్ అటార్నీ ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. దగ్గుబాటి సురేష్ జీవీఎంసీ కమిషనర్ కి మార్ట్ గేజ్ ఎలా ఇస్తారు అని ప్రశ్నించారు అసలు దీని అంతర్యం ఏంటి తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్టూడియో ప్రమోషన్ కిచ్చిన స్థలాన్ని లే అవుట్ ఎలా ఇస్తారు రెండేళ్లుగా ప్రయత్నంటి. ఈనెల 10న రిజిస్ట్రేషన్ జరిపించారు. వెళ్లిపోయే కమిషనర్ ఎలా సంతకం పెట్టారని. మధుర వాడ సబ్ రిజిస్ట్రార్ కి సురేష్ బాబు లే అవుట్ సబ్మిట్ చేశారని, ఇద్దరిలో ఎవరిది తప్పయితే వారిని అరెస్ట్ చెయ్యాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తప్పు చేసిన కమిషనర్ కి కలెక్టర్ కి ప్రమోషన్ ఇచ్చింది ప్రభుత్వం జగన్ స్కామ్ ల్లో ఇదో పెద్ద స్కామ్ అని అన్నారు. ఈ వ్యవహారం పై టీడీపీ న్యాయ పోరాటం చేస్తుంది బెదిరించి విశాఖలో విలువైన స్థలాలు లాక్కుంటారు. దేశంలో గొప్ప పెదవాడిగా జగన్ పేరు తెచ్చుకున్నాడు రాష్ట్రంలో నడిచేది ప్రభుత్వమా లేక ఫిష్ మార్కెట్టా అని ఎద్దేవా చేశారు.

## ఏపిలో కోడి కత్తి డ్రామాకి బ్రాండ్ అంబాసిడర్ జగన్ : ఆరేటి మహేష్ బాబు



ఏపీలో కోడి కత్తి డ్రామాకి బ్రాండ్ అంబాసిడర్ వైసిపి అధినేత జగన్ రెడ్డే అని ఎన్ ఐ ఏ అఫిడవిట్ ద్వారా అసలు నిజం తెలిసిపోయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు విమర్శించారు. ఎన్నికలలో అడ్డగోలుగా ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం కోసం ప్రశాంత్ కిషోర్ డైరెక్షన్లో ప్రజల సెంటిమెంట్తో ఆడుకున్నారన్నారు. కోడి కత్తి డ్రామాలు వైసిపి ఎన్నికల ప్రలోభాలని ఎన్ఐఏ అఫిడవిట్ ద్వారా తెలిసి పోయిందని, 2019 ఎన్నికలలో ఏపీలో వీధినాటకాలాడి ప్రజలను మోసం చేసి గెలిచాడని తేలిపోయిందని. ఏపీ ప్రజలకు జగన్ రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు. టిడిపి తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ అని ప్రజల సంక్షేమం తప్ప కుట్రలు తెలియువని ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.

## 63వ వార్డులో 'రచ్చబండ, ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న గణబాబు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం 63వ వార్డు చింతల్ లోవలో రచ్చబండ ,ఇదేం కర్మ రాష్ట్రానికి. కార్యక్రమంలో పశ్చిమ శాసనసభ్యులు గణబాబు పాల్గొన్నారు. వైయస్సార్ ప్రభుత్వం లో ప్రజలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పొలిమేర సీతారాం, 63వ వార్డు అధ్యక్షులు మరియు కార్పొరేటర్ గల్లా చిన్న ఆధ్వర్యంలో . జరిగిన ఈ కార్యక్రమానికి నాయకులు వార్డు సెక్రటరీ ఈమిడిశెట్టి శ్రీకాంత్, తోట రత్నం, జెర్రిపోతుల నర్సింగరావు,పక్కల కృష్ణ,గూడెల కృష్ణ, బోండా కృష్ణ, శ్యాం, కార్యకర్తలు వార్డు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చెడగొట్టే పని మానుకొని, సంక్షేమం ప్రజలకు అందేలా నేర్చుకో జగన్ : మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి





అభివృద్ధి పనులు చెడగొట్టే పని మానుకొని, సంక్షేమ - అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రజలకు అందేలా చేయడం జగన్ రెడ్డి నేర్చుకోవాలని శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ళ లలిత కుమారి దుయ్యబట్టారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా గత రెండు రోజులుగా నేను శాసన సభ్యురాలుగా ఉన్నపుడు చేపట్టిన అభివృద్ధి పనులు వద్ద సెల్ఫీ తీసుకొని ఛాలెంజ్ చేయటం వలన శృంగవరపుకోట నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలుసుకోలేని, అభివృద్ధి పనులు చేయులేని చేతకాని వారు, గుర్తుతెలియని వ్యక్తులు, నేను శాసనసభ్యురాలుగా ఉన్న 2014 నుండి 2019 సమయంలో జామి మండలం, రామభద్రపురం గ్రామం వద్ద ఎల్ కోట - అలమండ రైల్వే స్టేషన్ నుండి కిర్ల మెరక వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం సుమారు రూ.44 లక్షల వ్యయంతో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం హయాంలో నిర్మించడం జరిగింది. కానీ గత రెండు రోజులు నుండి నేను సెల్ఫీ ఛాలెంజ్ చేయటంతో అది చూసి ఓర్వలేక గుర్తు తెలియని వ్యక్తులు చిల్లరి వేశాలు వేసుకోని శిలాఫలకాలను ధ్వంసం చేసి శునకానందాన్ని పొందడం తప్పా, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను ఆలోచించని ఈ దుర్మాగ ప్రభుత్వం భవనాలను కూలకొట్టడం. అప్పటి టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి పనులను కూడా లేనట్టు ప్రజలకు చూపించడం హాస్యాస్పదం అని ఆమె అన్నారు. ఆ శిలా ఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున పోలీస్ వారిని డిమాండ్ చేస్తున్నానని ఆమె అన్నారు.

## సెల్ఫీ చాలెంజ్‌లో భాగంగా టిడిపి హయాంలో కోళ్ల లలిత కుమారి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన సెల్ఫీ ఛాలెంజ్ భాగంలో శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోని లక్కవరపుకోట మండలం, లక్కవరపుకోట గ్రామం ప్రజల ప్రయోజనాల కోసం టిడిపి ప్రభుత్వం హయాంలో కోళ్ల లలిత కుమారి 2014 నుండి 2019 వరకు శాసనసభ్యులుగా ఉన్న సమయంలో లక్కవరపుకోట గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంను సుమారు 15లక్షల వ్యయంతో మరియు అంగన్వాడీ భవన కేంద్రంను సుమారు 7.5 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నిర్మించిన భవనాల వద్ద సెల్ఫీ తీసుకొని ప్రభుత్వానికి అభివృద్ధి పై శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

## కురుపాం నియోజకవర్గంలో అత్యవసర కమిటీ సమావేశం



చినమేరంగిలో యం.యల్.సి శత్రుచర్ల విజయరామరాజు. నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గ అత్యవసర సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిశీలకులుగా నియమించబడిన ఆరేటి మహేష్ బాబు. యం.యల్.సి వారికి ఇంచార్జీకి. సభ్యులకు పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఇంచార్జి మాట్లాడుతూ బూత్ లెవెల్ ఇంచార్జిలు. యూనిట్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇన్చార్జిలు అందరూ ఓటర్ వెరిఫికేషన్ మరియు హౌజ్ హెూల్డ్ మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతంగా నిమమింపబడిన పరిశీలకులు ఆరేటి మహేష్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గం బలోపేతం కోసం నాయకులు కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన ఇంచార్జితో కాకుండా వేరేగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే అది పార్టీ ఉల్లంఘన కిందకి వస్తుందని దీనిపై అధిష్ఠానానికి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిదు మండలాల నాయకులు హాజరయ్యారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో పేదలు ఆకలితో అలమటించేటువంటి పరిస్థితి నెలకొంది. దీనికి కారణం ఒక్క ఛాన్స్ అని నమ్మి ఓటేసిన పేదవాడి నడ్డి విరిచాడు జగన్మోహన్ రెడ్డి. ఇప్పటికైనా ఏది వాస్తవమో కాదో ప్రజలనే నిర్ణయించుకోవాలి.

- గన్ని వీరాంజనేయులు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు

## జ్యోతిరావ్‌పూలే విగ్రహం పెట్టడాన్ని అడ్డుకున్నది ఎవరు? : రెడ్డి సుబ్రహ్మణ్యం



తెలుగుదేశం పార్టీ పరంగానో, వైసిపీ పార్టీకి వ్యతిరేకంగానో తాను ఇక్కడికి రాలేదని పూలే వారసులుగా, పార్టీలకు అతీతంగా మన జాతీయులకు అవమానం జరగడమే కాకుండా మన నాయకుడు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని పెట్టడానికి అడ్డుకున్న ఆ అదృశ్య వ్యక్తి ఎవరు అని, ఈ పోలీసుల ద్వారా అవమానం జరిగిందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమే నని తెలియజేస్తూ దీనిని లోతుగా పరిశీలించామని ఈ రకంగా చేయడానికి పోలీసువారికీ సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. నాలుగు రోజుల క్రితం ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న మాజీ సర్పంచ్ ఇళ్ళ నాగమణి మీద ఏవిధంగా కేసు పెట్టారని, అదేవిధంగా ఏమి జరుతుందో అని చూడటానికి వచ్చిన మూగ వ్యక్తిపై ఏవిధంగా కేసు పెట్టారో సమాధానం చెప్పాలని పోలీసు వారిని డిమాండ్ చేసారు. వెదురుమూడి గ్రామంలో ఎవరి ప్రోద్భలంతో ఇక్కడకి వచ్చి నానా భిబత్సం చేసారు. ఆ అదృశ్య శక్తి ఎవరు, ఎవరైనా వచ్చి అడిగితే ఏదో సమాధానం చెప్పాలి కంప్లైంట్ పెట్టుకోవాలి కదా అని 10 గంటలకు పంచాయతీ సెక్రెటరిని పిలిపించుకొని కంప్లైంట్ తీసుకున్నారు. ఇది కేవలం రాజకీయ వత్తిడి మాత్రమేనని ఆయన వక్కాడించారు. అంతేకా కుండా ఎవరికీ అభ్యంతరం లేకుండా, ఎవరికీ నష్టం లేకపోయినప్పటికి పూలే విగ్రహాన్ని తొలగించి, స్మారక పీఠాన్ని ధ్వంసం చేసారు. పూలే వారసులమైన మన మనోభావాలు దెబ్బతినేల చేసినందుకు శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తీవ్రంగా విచారం వ్యకం చేసారు.



మీ భవిష్యత్తు నా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలం, వీరవరం గ్రామంలో రెండవ రోజు జ్యోతుల నెహ్రూ ఇంటింటికి పర్యటించారు.

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయం



మొగల్రాజపురం లోని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు కార్యాలయం వద్ద, 36వ డివిజన్ ఇంచార్జ్ జీసీ నాయకులు ఇమ్మడి శ్రీరాం ప్రసాద్ ఆధ్వర్యంలో 50 మంది నిరుపేదలకు నిత్య వసర వస్తువులు అందజేయడం జరి గినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామ హేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోండా ఉమామహేశ్వరరావు హాజరయ్యి వారికి సరుకులు అందజేశారు ఈ సందర్భం గా బోండా ఉమా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సేవా దృక్పథంతో ఇమ్మడి శ్రీరాం ప్రసాద్ ఇలా నిరుపేదలకు సరుకులు అందజేయడం మంచి పరిణామం అని ఈ సందర్భంగా వారిని అభినందించారు. తెలుగుదేశం పార్టీలో ఇదొక మంచి సాంప్రదాయమని మనం బాగుంటమే కాకుండా సమాజంలోని పేదవారికి సహాయం చేయడం వారు కూడా బాగుండాలని కోరుకోవడం అనేది ఒక మంచి సేవా కార్యక్రమం అను కొనియాడారు.

ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత 2019 నుండి ఈ రాష్ట్రంలో పేదల జీవితాలు కుదేలు అయి పోయాయని, నిత్యవసర సరుకులు కూడా కొనుక్కోలేని దుర్భరమైనటువంటి పరిస్థి తులలోకి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాం లో పేదవారు, ప్రజలు , ఆడవాళ్లు వచ్చా రంటేనే జగన్మోహన్ రెడ్డి పాలన ఎలా ఉన్నదో ప్రజలు ఆలోచించుకోవాలని ఆయన అన్నారు.ఆఖరికి పసిపిల్లలు తాగే పాలు కూడా 37 రూపాయలకు పెంచేసారు అని, ఇలా నిత్యవసర సరుకులు అన్ని ఈ జగన్మోహన్ రెడ్డి ప్రజల పైన వేసిన భారం అని మండిపడ్డారు.

## అమలాపురంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి', రచ్చబండ కార్యక్రమాలు



అమలాపురం నియోజకవర్గంలోని అమలాపురం రూరల్ మండలం నల్లమిల్లి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గోకరకొండ తాతలు అధ్యక్షతన "ఇదేం కర్మ మన రాష్ట్రానికి", రచ్చబండ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతు రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి మా నమ్మకం నువ్వే జగన్ అని దిష్టిబొమ్మలాగా స్టిక్కర్ అంటిస్తున్నారని, ప్రజలేమో నిన్ను నమ్మం జగన్ అంటున్నారని తెలిపారు. నల్లమిల్లి గ్రామంలోని అంబటి వారి పేటకు గత ప్రభుత్వ హయాంలో సుమారు కోటి యాభై లక్షలు రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి పేట అభివృద్ధికి సహకరిందామని.కానీ నేటి ప్రభుత్వం బటన్‌లు నొక్కడం తప్ప అభివృద్ధి మర్చిపోయిందని, కనీసం పేదలు కట్టుకునే ఇల్లులకు హౌసింగ్ లోన్ పెండింగ్ నిధులు కేటాయించలేకపోతుందని వెంటనే పేదలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రత్తిపాడులో క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లకి అవగాహన సదస్సు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వరుపుల సత్య ప్రభ రాజా పిలుపు మేరకు నియోజకవర్గ టిడిపి మండల అధ్యక్షులు క్లస్టర్, యూనిట్ , బూత్ కన్వీనర్‌లకి ప్రత్తిపాడులోఅవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకి నియోజకవర్గ పరిశీలకులు చంద్ర మౌళి హాజరు అయ్యారు. ముందుగా నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దివంగత నేత వరుపుల రాజా చిత్ర పటానికి పూలమాల వేసి చంద్రమౌళి నివాళులర్పించడం జరిగింది. తర్వాత అవగాహన సదస్సులో చంద్రమౌళి ఎన్నికల కమిటీ సభ్యులకు ఎన్నికలు నిర్వహణ విధానంపై అవగాహన కల్పించడం జరిగింది.ఓటర్ వెరిఫికేషన్, హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ విధానం పై పార్లమెంట్ ఓటర్ వెరిఫికేషన్ కోఆర్డినేటర్ శివ శంకర్ బూత్ కన్వీనర్‌లకి శిక్షణ ఇవ్వడం జరిగింది.

## వైసిపి నేతల అండతో పోలీసులు అరాచకం సృష్టించారు : పితాని సత్యనారాయణ



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వెదురు మూడి గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని దవసం చేసి తీసుకువెళ్లేనా వైయస్సార్సీపి నాయకులు పోలీసులు అండతో అరాచకం సృష్టించారని టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. జరిగిన ఘటనపై స్పందిస్తూ విలేకరుల సమావేశంలో ఆయన వారికి భరోసా ఇస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ, శెట్టి బలిజ సాధికారిత రాష్ట్ర అధ్యక్షులు కుడిపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, బొక్క సూరిబాబు జంపన ధనరాజు పడమటి సోమేశ్వరరావు చల్లబోయిన గోవిందు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రెండు రోజులలో కుడి కాలువకు నీరు విడుదల చేయాలి. ప్రభుత్వం స్పందించపోతే సత్తెనపల్లిలో రైతులతో ధర్నా చేస్తా. జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వం. సాగర్ కుడి కాలువకు నీరు నిలిపివేతే దీనికి నిదర్శనం.

- కన్నా లక్ష్మీ నారాయణ, మాజీ మంత్రి

## అప్పుల రాష్ట్రానికి సంపన్న సీఎంగా జగన్ రికార్డ్

శాసనసభ్యులు గద్దె రామమోహన్



రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టి, సామాన్యుల జీవితాలను గాల్లో దీపాలుగా మార్చిన జగన్ దేశంలోనే సంపన్న ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ విమర్శించారు. గురువారం ఉదయం 6వ డివిజన్ మారుతీ నగర్ వీరన్న వీధి కొండ ప్రాంతంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రుల ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా అసోసియేషన్ ఆఫ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడిఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ సంస్థలు సంయుక్తంగా వెల్లడించిన వివరాల్లో దేశంలోని ముఖ్యమంత్రుల అస్తులంతా రూ.508 కోట్లు ఉంటే, ఆంధ్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆస్తి విలువ రూ.510 కోట్లు ఉందని తెలిపాయన్నారు. అంటే దేశం మొత్తంలోని ముఖ్యమంత్రుల ఆస్తుల కంటే ఒక్క జగన్ ఆస్తులే అధికమని, పేద రాష్ట్రానికి ధనిక ముఖ్యమంత్రిగా జగన్ చరిత్ర సృష్టించారన్నారు.

## శ్రీరాం తాతయ్యకు బ్రహ్మరథం పట్టిన మంగొల్లు గ్రామస్తులు



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపుమేరకు ఈరోజు వత్సవాయి మండలం మంగోల్లు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు తెదేపా నేతలతో కలిసి గ్రామంలో పర్యటించి ప్రజలు సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గం చూపించారు గ్రామంలో పర్యటిస్తున్న శ్రీరాం తాతయ్య గారికి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా గ్రామంలో మసీదులో ముస్లిమ్స్ మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో కోటి సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ అభిమానులు ఏర్పాటు చేసిన చలివేంద్రమును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు అదేవిధంగా గ్రామంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రజలు ఈ రాష్ట్రం బాగుపడాలి అంటే వైసిపి ప్రభుత్వం గద్దె దిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు వాపోయారు ఈ రాష్ట్రంలో ఇప్పుడున్న సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం (మళ్ళీ మీరే) రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పడ్లమూడి రాంబాబు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్ తీరు సరికాదు: తంగిరాల సౌమ్య



చందర్లపాడు మండలం కొడవటికల్లు గ్రామంలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్ రావు ప్రశ్నించిన ప్రజల పట్ల ఆయన వ్యవహరించిన తీరు, కనబరిచిన అసహనం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను అత్యంత దారుణంగా పరిహసించే సంఘటన ఇది... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ముందు రోజు ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం. ప్రశ్నించటం రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కు. ఎంతటి సామాన్యుడైన అడిగిన ప్రశ్నకు జవాబు ఇవ్వడం ప్రజా ప్రతినిధుల యొక్క కనీస బాధ్యత.ఏ ఊరిలో అయిన ఓటు వేసిన వారికి,వేయని వారికి కూడా ఒకరే ఎమ్మెల్యే ఉంటారు. ప్రజలందరికీ వారే జవాబు దారి. ఈ మాత్రం కనీస విజ్ఞత కూడా లేకుండా.. "మీరు ఓటేయలేదు కాబట్టి మీకు నేను జవాబు చెప్పాల్సిన అవసరం లేదంటూ స్థానిక శాసనసభ్యులు మరియొకసారి తన అసహనాన్ని బహిరంగంగా తెలియపరిచారు. "మీకు తెలియని విషయాలకి జవాబు చెప్పాల్సిన అవసరమే లేదంటూ" రాజధాని గురించి అడిగితే అడిగిన వారిని వ్యంగ్యంగా మాట్లాడటం పద్ధతేనా..?అని ఆమె అన్నారు. తప్పుని కప్పిపుచ్చుకునేందుకు "మూర్ఖులకు నేను జవాబు చెప్పనంటూ" మూర్ఖత్వాన్ని ప్రదర్శించిన విషయం ఇంకా ప్రజలు మర్చిపోలేదు. పజాస్వామ్యంలో ఇటువంటి ధోరణులు తగవని ఆమె అన్నారు.

## ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

విజయవాడలోని బాలోత్సవ భవన్లో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల కమిటీని ఎన్నుకున్నారు. ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామానికి చెందిన గోలి వసంత్ కుమార్ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా కె.శ్రీనివాసరావు, జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుంకర మారుతి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.సుధాకర్, జిల్లా కార్యదర్శిగా మురళీకృష్ణ ఎన్నికయ్యారు. నూతనంగా ఉమ్మడి కృష్ణాజిల్లా కమిటీలో ఎన్నికైన వారికి రాజేంద్రప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావులు నియమక పత్రాలు అందజేసారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



జగ్గయ్యపేట మండలం తక్కెలపాడు గ్రామం లో గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాసరావు ఉమ్మడి క్రిష్ణాజిల్లా సర్పంచుల సంఘం నూతన ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కసుకుర్తి శ్రీనివాసరావుకి అభినందన సభ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాసరావుని శాలువాలతో సన్మానించి అభినందించిన టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 283వ రోజు కొనసాగుతున్న అన్నా క్యాంటీన్‌లో అన్నదాన మహా యజ్ఞం . ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పెనుగొండ బధిరినారాయణ పేరున వారి భార్య అనురాధ వారి కుమారుడు, పెనుగొండ రాజీవ్, సుస్మిత కుమారుడు హేత్వక్ నారాయణ్ వితరణతో అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం సాయి ప్రసాద్ గారు, శ్రీరాం చిన్న బాబు గారు, మైనేని రాధాకృష్ణ గారు, పెనుగొండ సతీష్, పెనుగొండ రామకృష్ణ, పెనుగొండ రాజీవ్, పద్మనాభుని కుటుంబరావు, శ్రీరాం నిహార్, గెల్లా వైకుంఠేశ్వరరావు గార్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## తప్పును ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా ?



రైతు కన్నీరు చూడలేక రైతుల పక్షాన నిలబడి ధర్నాలో పాల్గొన్న తనపై తనకు మద్దతు తెలిపిన సాటి రైతులపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. నాగార్జునసాగర్ కుడి కాలువ నీళ్లు పల్నాడు ప్రాంతానికి నిలుపుదల చేయడం పట్ల ఆందోళన చెంది నష్టపోతున్న రైతాంగం సత్తెనపల్లి నియోజకవర్గంలోని నకరికల్లు మండలంలో రైతులు చేపట్టిన ధర్నా కార్యక్రమం విజయవంతం అయ్యింది.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం



పశ్చిమ ప్రకాశంకు జిల్లాల పునర్విభజనలో వైసీపీ నాయకులు మొండి చేయి చూపారు. మార్కాపురం జిల్లా ఇస్తే మీ సొమ్మేం పోతుంది. వెలుగొండ ప్రాజెక్టు విషయంలో చెప్పిన మాట నిలబెట్టుకోలేక పోయిన జగన్.
– గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ ఇంచార్జి

https://www.telugudesam.org/

## ప్రజా సమస్యలు తీర్చడంలో పట్టువదలని విక్రమార్కుడు కందుల నారాయణ రెడ్డి : టిడిపి సీనియర్ నాయకులు



కందుల నారాయణ రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర 18వ రోజుకు చేరింది. జననిరాజనాల మధ్య జరిగిన పాదయాత్ర మార్కాపురం మండలంలోని బోడపాడు. పెద్దయాదావరం. మొద్దులపల్లి మీదగా గజ్జల కొండ చేరుకుంది. ఈరోజు ఈ పాదయాత్ర కు సంఘీభావం ప్రకటించడానికి టిడిపి సీనియర్ నాయకులు వినుకొండ మాజీ శాసనసభ్యులు జివిజి ఆంజనేయులు, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ విచ్చేసి ప్రసంగించారు. జీవిజి ఆంజనేయులు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా సాధన మరియు వెలుగొండ ప్రాజెక్టు పూర్తి విషయం లో నారాయణ రెడ్డి ఎన్నో కష్టనష్టాలకు వ్యయ ప్రయాసలకు ఓర్చి పాదయాత్ర చేయటం అభినందనీయమని, ఏ విషయమై నా పట్టుకుంటే దాని సాధించేవరకు నిద్రపోని మనస్తత్వం మన నారాయణరెడ్డిదని అన్నారు. 2024లో మార్కాపురం నుంచి శాసన సభ్యులుగా గెలవబోతున్నారని ముందే అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ప్రజల హర్షరేకాల మధ్య ప్రకటించారు. చిచ్చర పిడుగు మన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అని మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి చుక్కలు చూపించారని అభినందించారు. అనంతరం మాట్లాడిన శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సమయ భావం వల్ల మార్కాపురం నియోజకవర్గంలో పెద్దగా ప్రచారం చేయలేక పోయానని అయినా కూడా నారాయణరెడ్డి అన్న తనభుజ స్కందాలపై ఎమ్మెల్సీ ఎన్నికలను వేసుకొని ఈ నియోజక వర్గంలో చక్కని ప్రచారం నిర్వహించి మెజార్టీ ఓట్లు సాధించారని కొనియాడారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు 108 నియోజక వర్గాల్లో జరిగాయని ఆ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలు గూబగుయ్యమనిపించారని ఇక మిగిలింది 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడం ఖాయమని తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయమని తెలిపారు.

మార్కాపురం నియోజ కవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నారాయ ణ రెడ్డి గెలవడం తథ్యమని ప్రకటించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా మరియు వెలుగొండ ప్రాజెక్టు విషయాలలో వైసిపి ప్రభుత్వం చేసిన మోసాన్ని గ్రహించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి గత 18 రోజుల నుండి కొనకనమిట్ల తర్లుపాడు, మార్కాపురం మండలాలు ప్రజా చైతన్య పాదయాత్ర చేపట్టానని ఎక్కడికి వెళ్లి ప్రజలు తాండోప తండాలుగా విచ్చేసి పాదయాత్రకు సంఘీభావం ప్రకటిస్తున్నారని తెలిపారు.

## ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలని మోసం చేసిన జగన్ : పాశిం సునీల్ కుమార్



ఇంటింటికి తెలుగుదేశం - పాదయాత్ర కార్యక్రమం 8వ రోజు పర్యటనలో బాగంగా గూడూరు 2వ పట్టణం 23వ వార్డు. యంవి నగర్ నందు ఇంటింటికి తిరుగుతూ ఇదేం ఖర్మ కరపత్రాలను అందించి. సెంటర్ నందు రచ్చబండ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఉంటే ప్రజలందరూ తిట్టుకుంటు న్నారని ఒక్క ఛాన్స్ అని ఈ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి మేము మోస పోయాం అని చెపుతున్నారన్నారు. పట్టణం పరిధిలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప, ఈ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ఏమైనా ఉందా అని ప్రశ్నిస్తున్నారన్నారు. పేదల కోసం కట్టిన టిడ్కో ఇళ్లను అందించకుండా కాలాయాపనం చేస్తున్నారు. ఈ మూడేళ్ళలో 7 సార్లు కరెంట్ బిల్లు పెంచిందని వాపోయారు. గూడూరు రూరల్ మండలం కొమ్మనేటూరు పంచాయతీ నుండి 30 కుటుంబాల వారిని పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య , యూనిట్ ఇంచార్జ్ ఇశ్రాయల్ కుమార్, బూత్ కన్వీనర్ దోనేపర్తి శ్రీనివాసులు,నాయకులు నేరెళ్ల రత్నం, వాటంబేటి శివకుమార్,ముమ్మడి వెంకటేశ్వర్లు, గాయం వెంకట రమణయ్య, జనార్ధన్ రెడ్డి, శ్రీధర్,తెలుగు యువత నాయకులు బత్తిన ప్రణీత్ యాదవ్ , సందీప్ దయాకర్, అల్లం వెంకట సాయి, తెలుగు మహిళ నాయకులు గుండాల గుండాల శ్రీదేవి, శుభరాత్నమ్మ,ఎస్సీ సెల్ నాయకులు ఏసుపాక పెంచలయ్య, పల్లి కోటేశ్వర రావు,వేల్పుల రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కన్నీళ్లు పెట్టించి స్టిక్కర్లు అతికించడం సిగ్గుచేటు : బాబా ఫక్రుద్దీన్ వలి



వైస్సార్ పార్టీ ఇంటింటికీ స్టిక్కర్లు అతికించడం ప్రజలను మభ్యపెట్టడమేమని జిల్లా టీడీపీ నాయకులు పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి తెలిపారు. అనంతపురం నగరంలో బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ, విద్యుత్ చార్జీలు పెంచుతూ, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలకు కోత కోసి, ఇంటింటికీ కన్నీళ్లు పెట్టించారు. ఉచితంగా పక్కా ఇళ్లు కట్టిస్తామని చెప్పి, పేదల ఆశలు అడియాసలు చేశారు. ఎంతోమంది పేదలు దురదృష్టవశాత్తు సహజ, ప్రమాద మరణాలకు గురైతే అందించాల్సిన ఆర్థిక సహాయం అందకుండా చేసి, కేవలం ఎన్నికల లో లబ్ది కోసమే స్టిక్కర్లు వేస్తున్నారని, అయితే ప్రజల గుండెల్లో వైస్సార్ పార్టీ మీద ఉన్న వ్యతిరేక విధానాలను స్టిక్కర్లు ఏమి చేయలేవని బాబా ఫక్రుద్దీన్ వలి తెలిపారు. వైస్సార్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి గాకుండా రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసినారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైస్సార్ పార్టీ ఓడి పోవడం ఖాయమని బాబా ఫక్రుద్దీన్ వలి అన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం : మహిళానేత జుగ్నుూ



వచ్చే ఎన్నికల్లో టీడీపీ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అనంతపురం జిల్లా టీడీపీ మహిళా నేత జుగ్ను తెలిపారు. అనంతపురం జిల్లాలో ఇటీవల జరిగిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్ని కలిసి, వచ్చే ఎన్నికల్లో మైనార్టీలు టీడీపీకి ఓట్లు వేసి, గెలిపిస్తారని జుగ్ను తెలిపారు. పాదయాత్రలో అంచల మునీరా, దూదేకుల రసులుబీ, సలీమా, మాబుజాన్ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి గ్రావెల్ మాఫియా మీద చర్చకు సిద్ధం : కోవూరు టిడిపి నేతలు



కనిగిరి రిజర్వాయర్ ప్రమాదంలో పడలేదని రుజువు చేసే దమ్ము ప్రసన్న కుమార్ రెడ్డికి ఉందా అని కోవూరు తెలుగుదేశం నేతలు సవాల్ విసిరారు. కచ్చితంగా 300 కోట్ల గ్రావెల్ మాయం చేశారని, రిజర్వాయర్ పర్యవేక్షణకు పోలంరెడ్డి దినేష్ రెడ్డి సిద్ధం, ప్రసన్నకుమార్ రెడ్డి చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు.




యర్రగొండపాలెం లో 21వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని దోర్నాల పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నాయకులతో సమావేశమైన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, దోర్నాల మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఇప్పుడు రాష్ట్రంలో చంద్రబాబు పవనాలు వీస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 14 స్థానాలలో టిడిపి అభ్యర్థులు గెలిచి రికార్డు సృష్టిస్తారు. 1983,1994 ఎన్నిక ఫలితాల పునరావృతమవుతాయి.

– డాక్టర్ ఎస్ బి సుధాకర్ రెడ్డి. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి



# పుంగనూరు ఎమ్మెల్యే ఇంటి పేరు మారుస్తాం



వచ్చే ఎన్నికల్లో పుంగనూరు ఎమ్మెల్యే ఇంటి పేరు మారుస్తామని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ బి సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువార రొంపిచర్ల మండలంలో నియోజక వర్గం ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన "ఇదేమి ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు.

## పెద్దిరెడ్డిని ఇంటికిపంపుతాం .. జిల్లాలోని 14 స్థానాల్లో గెలుస్తాం – టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి ధీమా

అక్రమాలు, అవినీతికి ప్రతిరూపమైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఓడించి టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రా రెడ్డిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో చంద్రబాబు పవనాలు వీస్తున్నాయని, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 14 స్థానాలలో టిడిపి అభ్యర్థులు గెలిచి రికార్డు సృష్టిస్తారని చెప్పారు. 1983,1994 ఎన్నిక ఫలితాల పునరావృతమవుతాయని స్పష్టం చేశారు. పెద్దిరెడ్డితో పాటు మంత్రులు నారాయణ స్వామి, రోజా రెడ్డి ఇద్దరికీ ఇంటి దారి తప్పదని చెప్పారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కుటుంబ ఆగడాలు ఇక సాగవని స్పష్టం చేశారు. నియోజక వర్గంలో గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్ట పరుస్తామని చెప్పారు. త్వరలో అన్ని కమిటీలను వేస్తామని చెప్పారు. కమిటీలలో అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉంటుందని చెప్పారు.రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దిరెడ్డికి తిరిగి ఓటమి చవి చూపిస్తామని సవాలు విసిరారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ మునిచంద్రా రెడ్డి , ఉయ్యాల రమణ తదితరులు పాల్గొన్నారు.

# 'మద్యం'పై మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్

-టీడీపీ మహిళా నేత చక్రాల ఉష ఆగ్రహం



తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉషా ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో టౌన్ బ్యాంక్ ఎదురుగా గల వైన్ షాప్ ముందర కల్తీ మద్యం అరికట్టాలని, మద్యపాన నిషేధం ఎప్పటినుండి అమలు చేస్తావ్ అంటూ తెలుగు మహిళలు వినూత్నంగా మోకాళ్ళ మీద మోకరిల్లి నిరసన కార్యక్రమం చేపట్టారు. మద్యం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చక్రాల ఉష ఆధ్వర్యంలో తెలుగు మహిళలు బుధవారం తిరుపతి నగరంలోని టౌన్ క్లబ్ సమీపంలో గల ఓ మద్యం దుకాణం వద్ద మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.

# తిరుపతి 11వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి '



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అచ్చెం నాయుడు ఆదేశాల మేరకు పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గ ఇన్ఛార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 11వ డివిజన్ పెద్దకాపు లేఔట్, శ్రీకాంత్ లాడ్జి దగ్గర నుండి ప్రారంభించారు. ఈ వాటిలోని సమస్యలు వార్డు నందు లాడ్జిలు అధికంగా ఉన్నందున వచ్చే యాత్రికులను ఇబ్బంది పెట్టడానికి ఎక్కడంటే అక్కడ గుంతలు తవ్వేసి లాడ్జి యాజమాన్యాలన్నీ అందరిని మరియు నివాసిస్తులను యత్రికులను చాలా ఇబ్బంది పెడుతున్నారు. దీనివలన 5000 కుటుంబాలు ఇబ్బంది పెడుతున్నారు. ఈ వార్డ్ లో చాలా వరకు ఈ సమస్యలు తీర్చమని కోరగా అక్కడనుంచి సుగుణమ్మ గారు మున్సిపల్ కమీషనర్ గారికి ఫోన్ చేసి వెంటనే క్లీన్ చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి , కార్పొరేటర్, నగర కమిటీ ఈ యూనిట్ ఇంచార్జి కంకణాల రజనీకాంత్ నాయుడు, వార్డ్ అధ్యక్షులు పవన్ చౌదరి, వసుమతి, జలపోతు చంద్ర, భారతి, నాగమణి, దినేష్, శరత్ మరియు తిరుపతి నగర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



తోట్టంబేడు మండలం,ఇలగనూరు గ్రామం లో జరిగిన ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం లో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.





నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో నగరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ఛార్జ్ గాలి భాను ప్రకాష్ తదితరులు



ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డా. జి. వి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవులు దస్తగిరి. ఈ కార్యక్రమంలో మస్తాన్ గోలే 14 వార్డ్ ఇంచార్జ్, చంద్ర, శివ గంగాధర్ రెడ్డి, దేవేంద్రారెడ్డి, ముని కుమార్ , పండు, రామాంజనేయులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సత్యవేడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హేమలత .సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ హెలన్ హేమలత అధ్వర్యంలో నాగలాపురం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, క్లస్టర్ ఎండీ కుమార్ అధ్యక్షతన నాగలాపురం మండలంలో వడ్లకుప్పఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గ్రామంలో జరిగినది.

# నిరుపయోగంగా హజ్ హౌస్



తెలుగుదేశం హయాంలో నారా చంద్రబాబు నాయుడు మైనార్టీలకు పెద్దపీట వేస్తూ కడప జిల్లాలో 28 కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రంలో ఉన్న మైనార్టీల కోసం హజ్ హౌస ఏర్పాటు చేశారు వాడుకలేకి తీసుకొస్తే తెలుగుదేశం పార్టీకి పేరు వస్తుందని ఉద్దేశంతో పూర్తయిన హజ్ హౌస్ ను వాడుకలోకి తీసుకురాకుండా నిరుపయోగంగా ఉంచారని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ ఇన్ఛార్జ్ అమీర్ బాబు మంగళవారం అజ్ హౌస దగ్గర సెల్ఫీ దిగారు .

చైతన్యరథం

https://www.telugudesam.org/

# రాష్ట్రీయం



వైసిపి కక్షలకి అంతు లేకుండా పోతోంది. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం తుమ్మల గ్రామంలో జాతరకు పరిటాల శ్రీరామ్‌ను ఆహ్వానించారనే అక్కసుతో సమరసింహారెడ్డి అనే ఆర్మీ ఉద్యోగిపై హత్యాయత్నం చేయడం రాష్ట్రంలో వైసిపి దుర్మార్గ పాలనకి పరాకాష్ట. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## విజయనగరం పార్లమెంట్ టీడీపీ నేతల సమావేశం

జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం పార్లమెంట్ టీడీపీ నేతల సమావేశం గురువారం జరిగింది. టీడిపి భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, మాజీమంత్రులు కిమిడి కళా వెంకటరావు, కొండ్రు మురళి, మాజీ అసెంబ్లీ స్పీకర్ ప్రతిభా భారతి, విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, నియోజకవర్గ ఇంచార్జిలు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## లోకేష్ కు వీడ్కోలు పలికిన సవితమ్మ

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో 69వరోజు టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ఉమ్మడి కర్నూల్ జిల్లా డోన్ నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించగా తాడిపత్రి నియోజకవర్గ సరిహద్దుల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వీరవరంలో "మీ భవిష్యత్తు మా బాధ్యత" కార్యక్రమం



కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నెహ్రూ ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతోంది. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామం పూర్తి చేసుకుని కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ప్రారంభించడం జరిగింది. రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని గత ప్రభుత్వంలోనూ తాను ఎమ్మెల్యేగా ఉండగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాల జరిగిన కార్యక్రమాలపై 8 పేజీల పుస్తకంను ప్రతి ఇంటికి అందిస్తూ రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించాలని "మీ భవిష్యత్తును మా బాధ్యత" అంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, సీనియర్ టిడిపి నాయకులు పాలచర్ల సత్యనారాయణ, కంటిపూడి రామయ్య తదితరులు సంఘీభావం తెలియజేశారు.

## రాష్ట్రానికి, రాజధానికి తీరని అన్యాయం



రాజధానికి అన్యాయం చేసిన వైసీపీ తీరును ప్రజలకు తెలియజేయటానికి సామాజిక చైతన్య యాత్రను ప్రారంభించినట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన సామాజిక చైతన్య యాత్ర తుళ్లూరు మండలం రాయపూడి గ్రామంలో గురువారం ప్రారంభమైంది. అడుగడుగునా టీడీపీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో, రాజ ధానిలో వైసీపీ చేసిన అరాచకాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామా ల్లో ప్రతి కూడలిలో శ్రావణ కుమార్ మాట్లాడారు. మూడు రాజధానుల ప్రక టన చేసిన సీఎం జగన్మోహన్రెడ్డి అటు రాష్ట్రాన్ని, ఇటు రాజధాని ప్రాంతాన్ని నిర్వీర్యం చేయటానికి కుట్రలు పన్నారన్నారు.

## చాపాడు మండలంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"



మైదుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు చాపాడు మండలం ఓ. టీ. పల్లె గ్రామంలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గురువారం టీడీపీ నాయకుడు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిపెడుతూ జగన్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అవినీతిని ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చేది టిడిపి పాలనే అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చాపాడు మండల నాయకులు మాజి సర్పంచ్ సుబ్బరాయుడు, మోహన్ రెడ్డి, కొండారెడ్డి, రామ సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, మనోజ్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి, వెంకట రాయుడు, రవీంద్ర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పీరా రెడ్డి, వెంకట సుబ్బయ్య, పెద్ద కొండారెడ్డి, శ్రీకాంత్, భాస్కర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నవులూరు ఉడా కాలనీ మసీదు నిర్మాణానికి లోకేష్ రూ. 50 వేల ఆర్థిక సాయం



మంగళగిరి మండలం నవులూరు ఉడా కాలనీలో ఉన్నటువంటి మసీదు మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రూ. 50 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం మంగళగిరి మండలం టీడీపీ పార్టీ నాయకులు చేతుల మీదుగా అక్సా మసీదు కమిటీ సభ్యులు షేక్ మహ్మద్ గౌస్, ఆరీఫ్ ఖాన్, షేక్ షరీఫ్, ముస్తాఫాలకు ఈ సహాయాన్ని అందజేశారు. మసీదు స్లాబ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కొన్ని రోజుల క్రితం మసీదు కమిటీ సభ్యులు నారా లోకేష్‌కు అర్జీ పెట్టగా స్పందించిన లోకేష్ వెంటనే మసీదు నిర్మాణానికి ఆర్థిక సహాయం అందేలా చేశారు. మసీదు మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణానికి దాతృత్వంతో నారా లోకేష్ ఆర్థిక సహాయం అందజేసినందుకు మసీదు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక సహాయం చేసిన నారా లోకేష్ కు ఎప్పటికీ అల్లా ఆశీస్సులు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైసిపి పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది.. కొండ్రు మురళి

వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని రాజాం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ అన్నారు. గ్రామస్తులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించడంతో, గ్రామాలు అభివృద్ధికి నోచుకోక కుంటిపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్లో నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల, ఇసుక మాఫియా, త్రాగునీటి సమస్యలు, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. దేశంలోనే ఎక్కువగా అప్పులు బాధలతో ఆంధ్రప్రదేశ్లో రైతులు ఆత్మహత్యలు పెరిగాయని కొండ్రు దుయ్యబట్టారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తూ మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రముగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యధేచ్ఛగా నల్ల ఇసుక దోపిడీ: గంటా నూకరాజు

సముద్ర తీర ప్రాంతంలో ఉండే నల్ల ఇసుక దోపిడీ దొంగల అక్రమాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరించడం దేనికి సంకేతమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. అతి విలువైన, సహజ సిద్ధమైన నల్ల ఇసుక కొంతమంది అక్రమార్కుల చేతుల్లోకి వెళుతుందని దీనివలన పర్యావ నానికి తీవ్రమైన ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని గంటా నూకరాజు అన్నారు. ప్రభుత్వ అధికారుల నియంత్రణ లోపం కారణంగా నల్ల ఇసుక దోపిడీకి గురవుతుందని అన్నారు. తీరంలో ఇసుకరేణువులు ఉండటం కారణంగా సముద్రం ముందుకు చొచ్చుకు రాకుండా ఉంటుందని. మత్స్య సంపద కూడా విస్తారంగా ఉత్పత్తి అవుతుందని గంటా నూకరాజు తెలియజేసారు. ఉపాయోగాలు కలి గిన ఇసుక ఇంత దోపిడీకి గురవుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. కోస్తా తీర ప్రాంతంలో విస్తారం గా లభించే అతి విలువైన ఖనిజ సంపద కలిగిన నల్ల ఇసుకపై అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు

# సంపాదకీయం

పార్టీ పాటలు

## ప్రతి అంశంపై అబద్ధాలేనా ?

జగన్ ప్రజలను చాలా అమాయకులు భావిస్తూ ఉంటారు. మన రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక పురోగతి పూర్తిగా కుంటుపడింది. రాష్ట్రానికి కొత్త పరిశ్రమంలో రాకపోగా ఉన్నవి ఇతర రాష్ట్రాలకు తరలిపోయి పరిస్థితి. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయింది. పారిశ్రామిక అభివృద్ధి కోసం డాక్టర్ వైఎస్ఆర్ నవోదయం, వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం, ఎం ఎస్ ఎం ఈ రిసార్ట్స్ తదితర పథకాలు ప్రభుత్వం ప్రకటించిన వాటి అమలు తీరు అంత అంతంత మాత్రంగానే ఉంది. పాలకులు మాత్రం బోలెడు పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని. పారిశ్రామిక ప్రగతి బ్రహ్మాండంగా వెలిగిపోతోందని గొప్పలు చెప్పుకుంటున్నారు. జనాన్ని నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. జగన్ నాయకత్వంలో పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రం అగ్రగామిగా మారిందంటూ మంత్రులు. ఎమ్మెల్యేలు. ఎంపీలు, అధికారులు మీడియా సమావేశాలలో ఊ దర కొడుతున్నారు. తాజాగా ఈ ప్రచారం శృతిమించింది. ప్రజలకు నేరుగా వినిపించి నమ్మించేందుకు సెల్ఫోన్లకు వాయిస్ మెసేజ్ లు పంపిస్తున్నారు. సాధారణంగా వినియోగదారులను ఆకట్టుకునేందుకు వ్యాపార సంస్థలు ఇలాంటి ట్రిక్కులు చేస్తుంటాయి. అయితే పారిశ్రామిక అభివృద్ధిపై పెట్టుబడులు రాయితీలపై ప్రభుత్వం పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తూ వాయిస్ మెసేజ్ లు పంపుతుండడం గమనార్హం. ఇందుకోసం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి టెలికాం సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్లు ఆరోపణలు వెలవడుతున్నాయి. హైదరాబాద్ ఎస్టిడి కోడ్తో ఉన్న నంబర్ల నుంచి ప్రజలకు మెసేజ్ లు వస్తున్నాయి. రాష్ట్రంలో చిన్న, సూక్ష్మ, మధ్యతరగతి చాలా దారుణంగా తయారయింది. జగన్ ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన పథకాలను సక్రమంగా అమలు చేయకపోవడంతో వేల సంఖ్యలో పరిశ్రమలు మూతపడ్డాయి. వేలాది మంది కార్మికుల ఉపాధి కోల్పోయారు. పరిశ్రమల నడపలేక, అప్పుల వాయిదాలు కట్టలేక పారిశ్రామికవేత్తలు నలిగిపోతున్నారు. రాష్ట్రంలో 2 వేలకు పైగా కొత్త పరిశ్రమలు సృష్టించినట్లుగా ప్రభుత్వం చేసుకుంటున్న ప్రచారం అంతా ఉత్తిదేనని పారిశ్రామికవేత్తలే స్వయంగా చెబుతున్నారు. ప్రభుత్వ విధానాల వల్ల కొత్తగా ఎంఎస్ఎమ్ఈ ప్రారంభించలన్న ఆలోచన చేయాలంటే భయపడే పరిస్థితి ఉందంటున్నారు. సాధారణంగా పరిశ్రమలు స్థాపించేటప్పుడు ప్రభుత్వ కొంత సబ్సిడీ, ఇతర సాయం చేస్తుందని కానీ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాక అవి మూడు సంవత్సరాలు నడవాలని. చెప్పిన ఉద్యోగాలు ఇవ్వాలని. ఉత్పత్తిలో 80 శాతం కుండా సబ్సిడీలు ఇస్తామని మెలిక పెట్టిందని పారిశ్రామిక వాపోతున్నారు. ప్రభుత్వ విధానాల వల్ల రుణాలు ఇవ్వడానికి కూడా ముందుకు రావడం లేదు. కొత్త పరిశ్రమలు రాకపోవడంతో ఉద్యోగ ఉపాధి కల్పన తీవ్రంగా తగ్గిపోయింది. నిరుద్యోగ రేతులో దేశంలో మొదటి వరుసలో ఉన్న రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉంది. టీడిపి హయాంలో 2017-2019 మధ్యకాలంలో పరిశ్రమలు, ఐటీ రంగాల్లో ఎగుమతులు వృద్ధిరేటు 10.5% కాగా జగన్ ప్రభుత్వం వచ్చాక అది కాస్త 4.3 శాతానికి పడిపోవడం గుర్తించదగ్గ అంశం. ఇటీవల పార్లమెంట్ లో సైతం కేంద్ర ప్రభుత్వం గణాంకాలు తో సహా ఈ విషయాలు వెల్లడించింది.

# పడకేసిన సాగునీటి ప్రాజెక్టులు ?

వ్యవసాయానికి ప్రాణాధారమైన సాగునీటి ప్రాజెక్టులు అన్ని పడకేశాయి జగన్ రెడ్డి పాలనలో. తన పాదయాత్రలో రైతాంగానికి జల కథలు వినిపించి అధికారంలోకి వచ్చాక సాగునీటి రంగాన్నినిర్వీర్యం చేశారు. అధికారంలోకి వచ్చాక వరస సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలన్నీ నిలిపి వేస్తూ మెమో ఇచ్చారు. ప్రాజెక్టుల టెండర్లు అన్నీవరస బెట్టి రద్దు చేశారు.టెండర్లు రద్దుచేసి సాగునీటి రంగాన్ని రివర్స్ టెండర్స్ పేరుతో కావాలనే నీరుగార్చారు. సాగునీటి ప్రాజెక్టులలో అరకొర పనులు కూడా జరగ లేదు. ఏ ప్రాజెక్టులో తట్ట మట్టి తీయలేదు. బొచ్చెడు కాంక్రీట్ వేసింది లేదు.నాలుగేళ్లలో రూ.8లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలకు పప్పుకూడు తినిపిచ్చారు తప్ప ఎక్కడా కొత్తగా చుక్కనీరు కాలువల్లో పారిన దాఖలాలు లేవు.నాలుగేళ్లుగా సాగునీటి రంగానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు కూడా ఖర్చు పెట్టలేదు రైతుల కన్నీళ్లు తుడవడానికి మాత్రమే బడ్జెట్లలో నిధులు కేటాయిస్తున్నారు. సాగునీటి రంగానికి కేటాయించిన నిధులు కూడా సంక్షేమ పథకాలకే మళ్లిస్తున్నట్లు సమాచారం.ప్రభుత్వం చేసిన రూ 8 లక్షల కోట్లలో లక్ష కోట్లు సాగునీటి రంగానికి ఖర్చు పెట్టి వుంటే రాష్ట్రంలో దాదాపు సాగునీటి ప్రాజెక్టులు అన్నీ పూర్తి అయ్యేవి.రాష్ట్ర ప్రభుత్వం ఆరు సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి 2021 నాటికి పూర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నప్పటికీ ఆ గడువును 2022 డిసెంబర్కు మార్చారు. ఈ గడువు దాటింది. ప్రాజెక్టుల పూర్తికి రూ 1,100 కోట్లు ఖర్చు చేస్తే వాటిని పూర్తి చెయ్యవచ్చని. సాగు విస్తీర్ణం పెరుగుతుందని తెలిసినా ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తీ చెయ్యలేదు ప్రభుత్వం నాలుగేళ్లుగా నెల్లూరు బ్యారేజ్, సంగం బ్యారేజ్, అవుకు టన్నెల్,వెలిగొండ టన్నెల్ 2 హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పూర్తీ చెయ్యడంతో పాటు వెలిగొండ మొదటి టన్నెల్ నుంచి నీరు ఇవ్వడం వంటి లక్ష్యాలు నిర్ధేశించుకొన్నారు. వంశధార రెండో దశ పనులు పూర్తీ చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. రాష్ట్రంలో రూ 24,092 కోట్లతో 54 ప్రాజెక్టులు పూర్తీ చేస్తామని గొప్పలు చెప్పారు.74 శాతం పూర్తి అయిన ఆంధ్రుల జలదేవాలయం పోలవరాన్ని బలి పీటమేక్కించారు.రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి అధికారులు కాగితాల పై పనులు చెయ్యడం తప్ప క్షేత్ర స్థాయిలో ఎక్కడా నిర్మాణా పనులు చేయడంలేదు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు చేసిన ఖర్చుకు.ఇప్పుడు జగన్ ప్రభుత్వం చేసిన ఖర్చుకు పొంతన లేదు. జీతాలు.పెన్షన్లు ఇవ్వడానికే అగచాట్లు పడుతున్న ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పనులు బిల్లులు చెల్లించేందుకు ఆపసోపాలు పడుతున్నది ప్రభుత్వం.

ప్రాజెక్టుల పూర్తికి నిధులు కొరత అడ్డంకిగా మారింది.పనులు చేసినా బిల్లులు వచ్చే పరిస్థితి లేదని టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. అసలు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు వున్నాయని వైసీపీ ప్రభుత్వానికి గుర్తు ఉన్నట్లు లేదు. అత్యంత ప్రాధాన్యం వున్న సాగునీటి రంగాన్నిరైతాంగం శ్రేయస్సును విస్మరించి సాగునీటి ప్రాజెక్టులను అటకెక్కించారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రాజెక్టులు ,గాలేరు-నగరి,హంద్రీ-నీవా,గండి కోట రిజర్వాయర్, వెలుగొండ.చింతల పూడి ఎత్తిపోతల పథకం ,వంశధార, తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ,కృష్ణా డెల్టా ఆధునీకరణ, సంగం ఆనకట్ట.సోమశిల.స్వర్ణముఖి, రాయలసీమలోని గుండ్రేవుల రిజర్వాయర్,వేదవతి ఎత్తిపోతల పథకం,ఆర్డిఎస్ వంటి ప్రాజెక్టులను గాలిలో దీపాలు చేసింది జగన్ ప్రభుత్వం. గత తెలుగుదేశం ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలోనూ భారీ ఎత్తున సాగునీటి నీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి 2014 జూన్ నుండి 2019 మార్చి వరకు సాగునీటి రంగానికి రూ 69.246.94 కోట్లు ఖర్చు చేసింది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి బడ్జెట్ లో 2014- 15 లో రూ 3,017.5 కోట్లు కేటాయించి.రూ 9223.75 కోట్లు ఖర్చు చేసింది.2015-16 లో రూ 4,500.79 కోట్లు కేటాయించి.రూ 9545.87 కోట్లు ఖర్చు చేసింది. 2016-17లో రూ7,205.82 కోట్లు కేటాయించి రూ 10,561.68 కోట్లు ఖర్చు చేసింది.2017-18 లోరూ 11,870 కోట్లు కేటాయించి, రూ 12,100.28 కోట్లు ఖర్చు చేసింది.2018-19 లో రూ 16,978 కోట్లు కేటాయించి రూ 14,462.13 కోట్లు ఖర్చు చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం అయిదేళ్లలో సాగునీటి రంగానికి బడ్జెట్ లో రూ 43,572 కోట్లు.నీరు ప్రగతికి.ఇతరాలకు రూ 13,353.23 కోట్లు ఖర్చు చేసి మొత్తం సాగునీటి రంగానికి అయిదేళ్లలో రూ 69,246.94 కోట్లు ఖర్చు చేయగా, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్ లో 2019-20 లో13,139.05 కోట్లు కేటాయించి రూ 5744.44 కోట్లు ఖర్చు చేసింది . 2020-21 లో రూ 11..805 కోట్లు కేటాయించి రూ 6164.84 కోట్లు ఖర్చు చేసింది.2021-22 లో రూ 12,431 కోట్లు కేటాయించి రూ 6749.49 కోట్లు ఖర్చు చేసింది.2022-23 లో రూ 11,482.37 కోట్లు కేటాయించి 2022 అక్టోబర్ వరకురూ 3,016.53 కోట్లు ఖర్చు చేశారు. అంటే మూడున్నరేళ్లలో జగన్ ప్రభుత్వం మొత్తం సాగునీటి రంగానికి రూ 21,675.46 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. అందులో ఆ డిపార్టు మెంట్ ఉద్యోగుల జీతాలకు రూ 7,365.44 కోట్లు, గతప్రభుత్వ హయాంలో వున్న పెండింగ్ బిల్లులు దాదాపు రూ 5,320 కోట్లు పోను సాగునీటి రంగానికి జగన్ ప్రభుత్వం చేసిన వ్యయం ఎంత అంటే రూ 8,982.02 కోట్లు మాత్రమే. గత తెలుగుదేశం ప్రభుత్వం ఏడాదికి రూ 13,849 కోట్లు ఖర్చు చేస్తే,జగన్ ప్రభుత్వం ఏడాదికి రూ 2,245.50 మాత్రమే ఖర్చు చేశారు.గతప్రభుత్వం సాగునీటి రంగానికి ఒక్క ఏడాదిలో ఖర్చుపెట్టినంత కూడా వైసిపి ప్రభుత్వం ఈ మూడున్నరేళ్లలో ఖర్చు చెయ్యలేదంటే. ఈ ప్రభుత్వం సాగునీటి రంగం పై ఎంత వివక్ష చూపిస్తుందో అర్థం చేసుకోవచ్చు. పైగా తమది రైతు పక్షపాత ప్రభుత్వంగా చెప్పుకొంటున్నారు. జగన్ రెడ్డి అధికారం చేపట్టేనాటికి పోలవరం హెడ్వర్క్స్ పనులు దాదాపు 72 శాతం పూర్తయ్యాయి. మిగిలిన 28శాతం పనులనూ ఐదేళ్లలో పూర్తి చేయలేకపోయింది. పురుషోత్తపట్నం. కేఎల్రావు పులిచింతల, చింతలపూడి ఎత్తిపోతల, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, చాగల్నాడు ఎత్తిపోతల, మడ్డువలస, పెద్దేరు, కొవ్వాడ కాలువ, పూరంపాలెం, గుండ్లకమ్మ, పాలేరు రిజర్వాయర్లకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ దమ్మిడీ ఖర్చు చేయలేదు. అలాగే శ్రీకాకుళం జిల్లాకు చెందిన బీఆర్ఆర్ వంశధార ప్రాజెక్టు స్టేజ్-2, ఫేజ్-1కు ఈ ఏడాది రూ.147 కోట్లు వ్యయం చేయాల్సి ఉంటే పైసా విదిల్చలేదు. ఆదేవిధంగా బీఆర్ఆర్ వంశధార ఫేజ్-2, స్టేజ్-2కు రూ.1,794 కోట్లకు గాను కేవలం రూ.123 కోట్లు, తోటపల్లి బ్యారేజీకి రూ.126.61 కోట్లకు గాను రూ.52 లక్షలు మాత్రమే వ్యయం చేశారు.



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ, నియంతృత్వ పాలనతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఏ గ్రామంలో చూసినా గతంలో వేసిన సీసీ రోడ్లే కనిపిస్తున్నాయి. కొత్తగా అభివృద్ధి ఏమీ లేదు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరకడం లేదు.

\- ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు



# తక్కువ వ్యవధిలో వందల కోట్లు జగన్ ఎలా సంపాదించాడు?

మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు



జగన్మోహన్ రెడ్డి ఈ మధ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జరిగేది క్యాస్ట్ వార్ కాదు..క్లాస్ వార్ అని, పేదలు... పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగుతోందని చెప్పడం చూస్తే నవ్వొస్తోందని, దేశంలోనే అత్యంత ధనవంతుడైన సీఎం పేదవాడు ఎలా అవుతాడని, టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "ది ప్రింట్ వెబ్ సైట్, ఏ.డీ.ఆర్ (అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్) నివేదికలు భారతదేశంలో అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తేల్చాయి. ఎన్నికల అఫిడవిట్లో తనకు రూ.510కోట్లు ఉన్నట్టు జగన్ చెప్పాడు. ఆయనచెప్పిన దానిప్రకారమే ఆయా సంస్థలు దేశంలోనే అత్యంత ధనికుడైన సీఎంగా జగన్ ను పేర్కొన్నాయి. 29రాష్ట్రాల్లో ఏ ముఖ్యమంత్రికి లేనంత డబ్బు జగన్ వద్దే ఉంది. 28 మంది ముఖ్యమంత్రుల ఆస్తులన్నీ కలిపితే, జగన్మోహన్ రెడ్డికి ఉన్న రూ.510కోట్లతో సమానం. తక్కువవ్యవధిలో వందలకోట్లు జగన్ ఎలా సంపాదించాడు? 2009 నుంచి 2019 నాటికి జగన్ ఆస్తిపాస్తులు ఏటికేడు అమాంతం ఎలా పెరిగాయి? తన సంపాదన వెనకున్న ఆ కిటుకు ప్రజలకు చెప్పి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలని జగన్ ను కోరుతున్నాం. 2009లో ఎంపీగా పోటీచేసినప్పుడు జగన్మోహన్ రెడ్డి తనకు రూ.77.39కోట్లు ఉన్నట్టు ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నాడు. మరలా 2011లో జరిగిన ఉపఎన్నికల అఫిడవిట్లో తన కు ఉన్న ఆస్తి రూ.413కోట్లు అనిచెప్పాడు. కేవలం రెండుసంవత్సరాల్లోనే ఏకంగా రూ.368 కోట్లు సంపాదించిన గొప్ప వ్యాపారవేత్త జగన్. ఆయన తనసంపాదన పెరగడానికి అనుసరి స్తున్న సూత్రాల్ని పేదలకు చెబితే, రాష్ట్రంలో క్లాస్ వార్ ఉండదుకదా! 2009-2011 మధ్యన అధికారికంగా రూ.368కోట్లు సంపాదించడం జగన్ వల్లే అయ్యింది. మరలా 2019లో జగన్ తన ఎన్నికల అఫిడవిట్లో తన సంపాదన రూ.510కోట్లుగా చూపాడు. ఈ విధంగా ఏటికేడు కోట్ల ఆస్తులు ఎలాపెరిగాయో, ఆకిటుకు ఏమిటో జగన్ ప్రజలకుచెబితే, వారుకూడా ధనవం తులు అవుతారు. పేదరికనిర్మూలనకోసం జగన్ తనసంపాదన వెనకున్న చిట్కాలను బయ టపెడితే పేదలంతా సంతోషిస్తారు. దేశంలోనే అత్యధిక సంపాదన కలిగిన ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పేదపలుకులు పలుకుతూ, తానే కటికపేదవాడు అన్నట్టు మాట్లాడటం సిగ్గుచేటు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడే లక్షలకోట్లు కొట్టేసిన జగన్, ఇప్పుడు ఏకంగా రాష్ట్రాన్ని మాఫియాలకు అడ్డాగామార్చి, లూటీచేస్తున్నాడు. తనతండ్రి అధికారంలో ఉన్నప్పుడు జగన్ అడ్డగోలుగా లక్షకోట్లు సంపాదించాడని చెప్పారు. సీబీఐ విచారణ జరిపితే, జగన్ అక్రమార్జన రూ.43వేలకోట్లుగా ఈడీతేల్చి, ఆ సొమ్మును జప్తు చేసింది. ఈవిధంగా వేలకోట్లు కొల్లగొట్టిన జగన్ ..తానుపేదవాడిని అనడం ఎవర్ని మోసగించ డానికి? అప్పుడు లక్షకోట్లు కొల్లగొట్టిన జగన్, ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి స్థానంలో ఉం డి రాష్ట్రాన్ని మాఫియాలకు అడ్డాగా మార్చాడు. ఎక్కడచూసినా ల్యాండ్ మాఫియా.. శాండ్ మాఫియా..లిక్కర్ మాఫియా...ఎర్రచందనం మాఫియానే. సిమెంట్ వ్యాపారం, రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేసి అమ్ముకోవడం.. అనంతపురంలో లేపాక్షి భూములు, విశాఖపట్నంలో వేలాది ఎకరాలు కొట్టేయడం... గ్రానైట్, సిలికా దోపిడీ. ఇలా చెప్పుకుంటూపోతే చాలాపెద్ద జాబితా నే ఉంది. ఈ విధంగా రాష్ట్రాన్ని, ప్రజల్ని తన దోపిడీవనరులుగా మార్చుకొని, 4ఏళ్లల్లో లక్షలకోట్లు కొల్లగొట్టిన జగన్మోహన్ రెడ్డి పేదవాడా? తనకు ఏ ఆస్తులు, ఆదాయం, టీవీఛానళ్లు.. పత్రి కా సంస్థలు లేవని నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్నాడు. జగన్ చేస్తున్న అవినీతి, దోపిడీ, అతనిప్రభుత్వ దుర్మార్గాలను ఈనాడు బయటపెడుతుం దన్న అక్కసుతోనే జగన్ రామోజీరావుపై తప్పుడుకేసులు పెట్టి వేధిస్తున్నాడు. రామోజీరావు తప్పులుచేస్తే కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ తో గౌరవిస్తుందా? జగన్ ప్రజల బిడ్డకాదు..ముమ్మాటికీ క్యాన్సర్ గడ్డే. ఆగడ్డను కట్ చేసి తొలగించకపోతే ప్రజ లు, రాష్ట్రమే సర్వనాశనమైపోతుందని అన్నారు.

# సంక్షేమ పథకాల్లో ఆంక్షలతో కోతలపై సమాధానం చెప్పాలి

## సీఎం జగన్ కు చంద్రబాబు ట్వీట్



మచిలీపట్నం కు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు సీమ పర్వీన్ కు పెన్షన్ తొలగింపుపై టీడీపీ అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ఇంట్లో 300 యూనిట్లకు మించి విద్యుత్ వాడుతున్నారని 90 శాతం వైకల్యంతో బాధపడుతున్న పర్వీన్ పెన్షన్ తొలగింపును టీడీపీ అధినేత ప్రశ్నించారు. బందరులో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వేదిక పైకి పర్వీన్ తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు. విభిన్న ప్రతిభావంతురాలైన సీమ పర్వీన్ కు ఇచ్చే పెన్షన్ తొలగించడానికి మనసెలా వచ్చిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. 18 ఏళ్లు వచ్చినా వైకల్యం కారణంగా తల్లిదండ్రులు చేతులపైనే పెరుగుతున్న ఈ బిడ్డ పెన్షన్ తొలగిస్తారా? ఇంట్లో 300 యూనిట్ల విద్యుత్ వాడారని పెన్షన్ కట్ చేయడమే సంక్షేమమా? పెన్షన్ కు నాడు అర్హురాలు, నేడు అనర్హురాలు ఎలా అయ్యింది?90శాతం వైకల్యం ఉన్న ఆమెకు నిబంధనల పేరుతో పెన్షన్ తొలగించడమే మీ మానవత్వమా? అని నిగ్గదీశారు. వాస్తవంగా చెప్పాలి అంటే వైకల్యంతో ఉంది ఆమె కాదు.... మీరు మీ ప్రభుత్వం అంటూ చంద్రబాబు నాయుడు సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. సంక్షేమ పథకాల్లో ఆంక్షలతో కోతలపై సమాధానం చెప్పాలి అంటూ సీఎం జగన్ కు చంద్రబాబు ట్వీట్ చేశారు.

# యుగ పురుషుడు ఎన్టీఆర్: కింజరాపు అచ్చెన్నాయుడు



యుగపురుషుడు, తెలుగువారి ఆరాధ్యదైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ స్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి శతజయంతి ఉత్సవాలు ఆ మహానుభావుడి సొంతఊరిలో జరుపుకోవడం సంతోషకరం, గర్వకారణమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మకూరులో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూ.. తెలుగువారి ఆరాధ్యదైవం అన్న నందమూరి తారకరామారావు గారు పుట్టినఊరికి రావడం నిజంగా నా పూర్వజన్మ సుకృతం. ఎంతోమంది నాయకులు పుట్టారు..గిట్టారు. కానీ పుట్టిన 100సంవత్సరాల తర్వాత కూడా ప్రజలగుండెల్లో కొలువైన దైవం.. ప్రపంచచరిత్రలో స్వర్గీయ ఎన్టీఆర్ మాత్రమే. తెలుగువారు నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారు అంటే దానికి కారణం స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబులే. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరపడానికి తెలుగువారు, టీడీపీనేతలు కార్యకర్తలు ఉత్సాహం చూపుతున్నారు. తెలుగుదేశంపార్టీ తరుపున ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా తెలుగురాష్ట్రాల్లో 100బహిరంగసభలు నిర్వహించాలని టీడీపీ అధినేత చంద్రబాబుగారు నిర్ణయించారు. తొలిసభను హైదరాబాద్ లో నిర్వహించారు. రెండోసభను నేడు నిమ్మకూరులో నిర్వహించుకుంటున్నాం. 100వ సభను రాజమహేంద్రవరంలో తెలుగుజాతి కనీవినీ ఎరుగని రీతిలో ప్రపంచం గర్వించేలా నిర్వహించాలని పార్టీ అధ్యక్షులవారు నిర్ణయం తీసుకున్నారు.

# కోడికత్తి కేసులో జగన్ డ్రామా బట్టబయలు

## అమాయక దళిత యువకుడి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న తుగ్లక్



ఎన్నికల్లో లబ్ధి కోసం పీకె డైరెక్షన్లో కోడికత్తి దాడి కుట్ర చేసినట్లు నేటి ఎన్ఐఏ ఛార్జిషీట్‌తో జగన్ రెడ్డి బండారం బట్టబయలైంది. తన కుట్రను కప్పిపెట్టుకోవడానికి తెలుగు దేశంపై బురద వేశారని మాజీ మంత్రి జవహర్ అన్నారు. తన అధికారం కోసం ఒక దళిత యువకుడిని జైలు పాలు చేసి కుటుంబాన్ని అవస్థలపాలు చేశారు. విశాఖపట్నం విమానాశ్రయంలో కోడికత్తి దాడిపై జగన్ రెడ్డి చేసిన డ్రామాలు, ఆరోపణలన్నింటికీ నేడు ఎన్ఐఏ దాఖలు చేసిన ఛార్జిషీట్ చెంప పెట్టులా నిలిచింది. ఎన్ఐఏ అసలు విచారణే జరపలేదంటూ కోర్టుకు వెళ్లకుండా డ్రామాలాడిన జగన్ రెడ్డి ఇప్పుడేం సమాధానం చెబుతారు? ఘటన జరిగినపుడు చంద్రబాబే చేయించాడు అన్నారు. తర్వాత టీడీపీ సానుభూతిపరుడి హోటల్‌లో పని చేస్తున్నారంటూ నిర్వాహకుడి పేరు కూడా మార్చేశారు. ఇప్పుడు అసలు నాటి ఘటనతో టీడీపీకి గానీ, రెండో వ్యక్తికిగానీ ఎలాంటి సంబంధం లేదని ఎన్ఐఏ తన విచారణలో బయటపడినట్లు తేల్చి చెప్పింది. కుట్రలు చేయడం, దాన్ని ఇతరులపైకి నెట్టేయడం అలవాటుగా మారిన జగన్, ఇప్పుడు కోడికత్తి కేసులో ఏం సమాధానం చెప్తారు? గుండుసూది గుచ్చుకున్నట్లున్న గాయానికి గునపంతో పొడిచారంటూ రాద్ధాంతం చేశారు. కనీసం విచారణకు హాజరవ్వకుండా దళిత యువకుడిని నాలుగేళ్లుగా జైలు పాలు చేశారు. దళితులపై దాడులు చేయడం, హత్యలు చేయడం, తప్పుడు కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టడం జగన్‌కి అలవాటుగా మారింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

నేటి భారతం సరికొత్త విధానాలు, వ్యూహాలతో ముందుకు సాగుతోందని, ఫలితంగా దేశంలో కొత్త ఉద్యోగ అవకాశాలకు ద్వారాలు తెరుచుకున్నాయి. 'రోజ్ గార్ మేళా' లో భాగంగా 71 వేల మందికి నియామక ప్రత్రాలు అందజేశారు.

- నరేంద్రమోదీ, ప్రధానమంత్రి



# భటిండాలో మరో జవాను మృతి



భటిండా మిలిటరీ స్టేషన్‌లో మరో సైనికుడు మరణించాడు. అయితే ఈ మరణానికి, మంగళవారం కాల్పులకు ఎటువంటి సంబంధం లేదని సైన్యం తెలిపింది. భటిండా మిలిటరీ స్టేషన్‌లో మరో సైనికుడు గన్‌షాట్‌తో మరణించాడు. భటిండా మిలిటరీ స్టేషన్‌లో మరో సైనికుడు తుపాకీ కాల్పులతో మరణించాడు. మునుపటి కాల్పులకు ఎటువంటి సంబంధం లేదని సైన్యం తెలిపింది. ప్రమాదవశాత్తు కాల్పులు జరిపినట్లు అనుమానిస్తున్న కేసులో, పంజాబ్‌లోని భటిండా మిలిటరీ స్టేషన్‌లో బుధవారం మరో సైనికుడు తుపాకీ కాల్పులతో మరణించాడు. వెంటనే మిలటరీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సైనికుడు ఏప్రిల్ 11న సెలవు నుంచి తిరిగి వచ్చాడు. తన సర్వీసు ఆయుధంతో సెంట్రీ డ్యూటీలో ఉన్నాడు. "భటిండా మిలిటరీ స్టేషన్‌లో నిన్న తుపాకీ గాయంతో ఒక సైనికుడు మరణించాడు. సైనికుడు తన సర్వీస్ వెపన్‌తో సెంట్రీ డ్యూటీలో ఉన్నాడు. అదే ఆయుధం నుంచి కాట్రిడ్జ్ కేసు సైనికుడి పక్కన కనిపించింది. అతన్ని వెంటనే మిలిటరీ ఆసుపత్రికి తరలించారు" అని ఆర్మీ వార్తా సంస్థ నివేదించింది. అయితే ఈ ఘటనకు బుధవారం మిలటరీ స్టేషన్‌లో జరిగిన మరో కాల్పులతో సంబంధం లేదని, ఇది ఆత్మహత్యాయత్నం కేసుగా అనిపిస్తోందని ఆర్మీ మీడియాతో మాట్లాడుతూ తెలిపింది. ఇదిలా వుండగా, బుధవారం తెల్లవారుజామున, భటిండా మిలిటరీ స్టేషన్‌లో కాల్పుల ఘటనలో నలుగురు భారత సైనికులు మరణించిన విషయం విదితమే! మీడియాకు ఇచ్చిన ప్రకటనలో, జవాన్లు ఆర్టిలరీ విభాగానికి చెందిన వారని, సిబ్బందికి ఇతర గాయా లు లేదా ఆస్తి నష్టం/నష్టం సంభవించలే దని ఆర్మీ తెలిపింది. ఈ ప్రాంతాన్ని మూసి వేయడం కొనసాగుతోంది. వాస్తవాలను నిర్ధారించడానికి పంజాబ్ పోలీసులతో సంయుక్త దర్యాప్తులు సమన్వయం చేయబడుతున్నాయి. రెండు రోజుల క్రితం తప్పి పోయిన 28 రౌండ్లతో పాటు రైఫిల్ ప్రమేయం ఉన్న కేసు సహా అన్నికోణాలను నిర్ధారిస్తున్నట్లు ఆర్మీ తెలిపింది. ఈ ఘటనలో మరణించిన జవాన్లకుటుంబాలకు ప్రాణనష్టం గురించి తెలియజేస్తున్నామని పేర్కొంది.

## సామాన్యులపై అవగాహన లేనివారే 'ముద్ర' వ్యతిరేకులు : మోదీ

కొత్త విధానాలు, వ్యూహాలతో నవభారతం ముందుకు సాగుతోందని, తమ ప్రభుత్వం గతంలోని రియాక్టివ్ విధానాన్ని' విస్మరించి సాంకేతికత, మౌలిక సదుపాయాల విషయాల్లో చురుకుగా పనిచేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గురువారం 'న్యూ ఇండియా' కార్యక్రమంలో పాల్గొన్నారు. రోజ్‌గార్ మేళా వీడియో ప్రసంగంలో చిన్న, సూక్ష్మ సంస్థల కోసం 'ముద్రా' రుణ ప్రాజెక్ట్ ఎనిమిది కోట్ల మంది కొత్త పారిశ్రామికవేత్తలను సృష్టించిందని, ప్రభుత్వ విధానాలు, వ్యూహాలు కొత్త అవకాశాలకు తలుపులు తెరిచాయని మోదీ నొక్కి చెప్పారు.

# ఉమేష్ పాల్ హత్య కేసు : కోర్టులో యూపీ మాఫియా అతిక్ అహ్మద్



ఉమేష్ పాల్ హత్య కేసుకు సంబంధించి గుజరాత్‌లోని సబర్మతి జైలు నుంచి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు తీసుకువచ్చిన గ్యాంగ్‌స్టర్-రాజకీయ నాయకుడు అతిక్ అహ్మద్‌ను గురువారం చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ప్రయాగ్‌రాజ్ పోలీసులు అహ్మద్, అతని సోదరుడు ఖలీద్ అజీమ్ అలియాస్ అష్రఫ్‌ను విచారణ కోసం 14 రోజుల కస్టడీని కోరారు. కేసు విచారణ జరుగుతోంది. బుధవారం, అహ్మద్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసుల బృందం అహ్మదాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు తీసుకువచ్చారు. ఫుల్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గ మాజీ ఎంపీ, యుపిలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అహ్మద్, ఫిబ్రవరిలో జరిగిన న్యాయవాది ఉమేష్ పాల్ హత్యలో ప్రధాన నిందితుడు అతని ప్రమేయాన్ని ఖండించారు.

"నా కుటుంబం నాశనం చేయబడింది... నేను జైలులో ఉన్నాను (ఉమేష్ పాల్ హత్య కేసు) గురించి నాకు ఏమి తెలుసు" అని అహ్మద్ రాజస్థాన్‌లోని బుండిలో విలేకరులతో అన్నారు, అక్కడ పోలీసు కాన్వాయ్ ఆగిపోయింది. ఈ కేసులో ప్రయాగ్‌రాజ్ కోర్టు బి వారెంట్ జారీ చేసింది. 2006 ఉమేష్ పాల్ కిడ్నాప్ కేసులో అహ్మద్, మరో ఇద్దరిని దోషులుగా మార్చి 28న కోర్టు నిర్ధారించింది. వారికి జీవిత ఖైదు విధించింది. ఈ కేసులో అహ్మద్ సోదరుడు అష్రఫ్‌తో పాటు మరో ఆరుగురికి విముక్తి లభించింది. గత 43 ఏళ్లలో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) మాజీ ఎంపీపై నమోదైన 101 క్రిమినల్ కేసుల్లో అహ్మద్‌కు శిక్ష పడడం ఇదే తొలిసారి.

## బీబీసీ (ఇండియా)పై కేసు నమోదు

భారతదేశంలోని బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి) విదేశీ మారకపు ఉల్లంఘనలపై కొత్త విచారణకు సంబంధించి ఆర్థిక వివరాలను అందించాలని ఈడీ కోరింది. ఈ సంవత్సరం ప్రారంభంలో బీబీసీ పన్ను విచారణను ఎదుర్కొంది. బిబిసి విదేశీ చెల్లింపులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ జరుపుతోందని సంబంధిత వర్గాలు వార్తా సంస్థ పీటీఐకి తెలిపాయి. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) కింద బీబీసీ ఇండియాపై ఈడీ కేసు నమోదు చేసింది. దర్యాప్తు సంస్థ తన ఖాతాలు, ఆర్థిక నివేదికల పుస్తకాలు అందించాలని బ్రిటీష్ బ్రాడ్‌కాస్టర్‌ను కోరింది. పన్ను ఎగవేత, లాభాల మళ్లింపు, నిబంధనల ఉల్లంఘన ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ సర్వే చేసి, ఢిల్లీ, ముంబైల్లోని బ్రాడ్‌కాస్టర్ కార్యాలయాలకు బృందాలను పంపిన నెలల తర్వాత తాజా పరిణామం వచ్చింది. సర్వే సమయంలో ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి సీనియర్ ఉద్యోగులు రాత్రిపూట కార్యాలయాల్లోనే ఉండవలసి ఉంటుంది. ఆదాయపు పన్ను శాఖ అడ్మినిస్ట్రేటివ్ బాడీ అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, వివిధ బిబిసి గ్రూప్ ఎంటిటీలు చూపించే ఆదాయం, లాభాలు భారతదేశంలో తమ కార్యకలాపాల స్థాయికి అనుగుణంగా లేవని పేర్కొంది. ఆ పన్ను దాని విదేశీ సంస్థల ద్వారా నిర్దిష్ట చెల్లింపులపై చెల్లించినది కాదు.

## 'అయోధ్య'కు బాల్ ఠాక్రేకు విడదీయలేని బంధం

అయోధ్య ఉద్యమం నుంచి శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే పేరును విడదీయరాదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గురువారం అన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేతలో సేన కార్యకర్తల పాత్ర ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. పాటిల్ వ్యాఖ్యలను ఖండిస్తూ అయోధ్య తనకు విశ్వాసానికి సంబంధించిన అంశమని షిండే అన్నారు. ముంబై తక్-బైఠక్ ఇంటరాక్షన్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బాలాసాహెబ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మాట్లాడకూడదని బిజెపి నాయకుడు, మంత్రి చంద్రకాంత్ పాటిల్‌తో చెప్పానని అన్నారు. 1992లో అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత జరిగినప్పుడు ఒక్క సేన కార్యకర్త కూడా లేడని పాటిల్ చేసిన ప్రకటన, మహారాష్ట్ర ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో భాగస్వామిగా ఉన్నందున బీజేపీని ఇరుకున పెట్టింది.

## కేంద్ర మంత్రి సహా 41 మంది బీజేపి నేతలపై కేసు

జార్ఖండ్ రాజధానిలో ఇటీవల జరిగిన సెక్రటేరియట్ ఘెరావో కార్యక్రమంలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు కేంద్ర మంత్రి అర్జున్ ముండా, మాజీ ముఖ్యమంత్రులు రఘుబర్ దాస్, బాబు లాల్ మరాండీ సహా 41 మంది బీజేపీ నేతలు, కార్యకర్తలపై ఎఫ్ఐఆర్ నమోదైందని ఒక అధికారి గురువారం తెలిపారు. నిరసనకారులను సచివాలయం వైపు కవాతు చేయకుండా నిరోధించడానికి పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్‌ను పేల్చారు. వాటర్ కానన్‌లను ఉపయోగించారు. మరియు లాఠీ ఛార్జ్ చేశారు. అక్కడ సెక్షన్ 144 కింద నిషేధాజ్ఞలు విధించబడ్డాయి. ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. సంఘటనా స్థలంలో పోస్ట్ చేసిన ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చేసిన ఫిర్యాదు ఆధారంగా 41 మందిపై ధృవా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ (లా అండ్ ఆర్డర్) ఆర్ ఎస్ అలోక్ తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదుపై స్పందిస్తూ, ముండా దీనిని "రాజకీయ కుట్ర" అని అభివర్ణించారు. కాషాయ పార్టీ కార్యకర్తలపై పోలీసులు లాఠీ చార్జి చేసిన తీరుకు నిరసనగా భాజపా బుధవారం 'బ్లాక్ డే'గా పాటించింది.

## విలపించిన షిండే : ఆదిత్య ఠాక్రే



మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తన నివాసానికి వచ్చి భారతీయ జనతా పార్టీలోకి మారకుంటే తనను కేంద్ర ఏజెన్సీ అరెస్టు చేస్తుందని విలపించారని శివసేన (యుబిటీ) నేత ఆదిత్య ఠాక్రే ఆరోపించారు. సేన నాయకత్వంపై తిరుగుబాటు చేసే ముందు ఈ ఘటన చోటుచేసుకుందని ఆయన చెప్పారు. అయితే, ఠాక్రే వాదనను షిండే నేతృత్వంలోని శివసేన నుంచి ఎమ్మెల్యే సంతోష్ బంగర్ ఖండించారు. బిజెపి నుంచి తమకెలాంటి ముప్పు లేదని అన్నారు. ఠాక్రేలపై తిరుగుబాటుకు కారణం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి), కాంగ్రెస్‌తో పొత్తు అని బంగర్ చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



అమెరికాకు మిత్రదేశంగా ఉండటమంటే బానిసలుగా ఉండటం కాదు. మా గురించి మేము ఆలోచించుకునే హక్కు లేదని అర్ధమూ కాదు. తైవాన్ యథాతథ స్థితి కొనసాగింపు విషయంలో ఫ్రాన్స్, ఐరోపా విధానం మారలేదు. - ఇమ్మాన్యుయేలు మేక్రాన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు

# మయన్మార్ మృతులు 133 మంది



నైపిడా - జుంటా మిలటరీ ప్రభుత్వం మంగళవారం మయన్మార్‌లోని ఒక గ్రామంపై జరిపిన వైమానిక దాడిలో మహిళలు, పిల్లలు సహా కనీసం 133 మంది మరణించారని మానవ హక్కుల శాఖ మంత్రి ప్రకటించారు. ఇటీవలి సంవత్సరాల్లో జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఒకటైన ఈ దాడిలో మరణించిన వారి సంఖ్య అస్పష్టంగా ఉంది. నివేదికలు మరణాలు 100 కంటే ఎక్కువగా ఉన్నాయని అంచనా వేశాయి. అయితే, మానవ హక్కుల మంత్రి ఆంగ్ మైయో మిన్‌ను ఉటంకిస్తూ దాడిలో మహిళలు, పిల్లలు సహా 133 మంది మరణించారని చెబుతున్నారు. మృతుల సంఖ్యలో 20 మంది చిన్నారులు కూడా ఉండగా, మరో 50 మంది గాయపడ్డారు. సగాయింగ్ ప్రాంతంలోని రిమోట్ కాంట్‌బాలు టౌన్‌షిప్‌లో మంగళవారం ఉదయం ఆ దాడి జరిగింది, అక్కడ స్థానిక పరిపాలన కార్యాలయం ప్రారంభోత్సవం జరుపుకోవడానికి పజిగి గ్రామంలో సుమారు 300 మంది ప్రజలు గుమిగూడారు. మిలిటరీ జుంటా ఈ సంఘటన గురించి స్థానికుల నుంచి అందిన సమాచారం ఆధారంగా 'పరిమిత వైమానిక దాడులను ప్రారంభించినట్లు' ధ్రువీకరించింది. చనిపోయిన వారిలో కొందరు యూనిఫాంలో తిరుగుబాటు వ్యతిరేక పోరాట యోధులని,సివిల్ దుస్తుల్లో కొంతమంది ఉండొచ్చునని ప్రభుత్వం వ్యాఖ్యానించింది. ఈ దాడిని పలుదేశాలు ఖండించాయి. ఐరాస హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ మాట్లాడుతూ, ప్రాణాంతక వైమానిక దాడిని చూసి తాను 'భయపడ్డాను'ని చెప్పారు. బాధ్యులైన వారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలని ప్రపంచ సంస్థ పిలుపునిచ్చింది. ఈ దాడిని అసహ్యకరమైనదిగా ఫ్రాన్స్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

అమెరికా కూడా నిందనీయమైన దాడిని ఖండించింది. 2021లో ఆంగ్ సాన్ సూకీ పౌర ప్రభుత్వాన్ని కూల్చివేసిన తిరుగుబాటు తరువాత 3,200 మందికి పైగా మరణించారని స్థానిక పర్యవేక్షణ బృందం తెలిపింది. తిరుగుబాటు వ్యతిరేక యోధులను ఉగ్రవాదులని ఆరోపిస్తున్న సైన్యం, గ్రామాలను ధ్వంసం చేయడం, సామూహిక హత్యలు పౌరులపై, వైమానిక దాడులకు అంతర్జాతీయ ఖండనను ఎదుర్కొంది.

## 'టెక్' సంక్షోభంపై యుఎస్ చట్టసభ సభ్యుల ఆందోళన

వాషింగ్టన్- టెక్ పరిశ్రమలో పెద్ద ఎత్తున తొలగింపులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, సిలికాన్ వ్యాలీకి చెందిన చట్టసభ సభ్యుల బృందం యుఎస్ ఇమ్మిగ్రేషన్ ఏజెన్సీకి హెచ్-1బి వీసాలపై అత్యంత నైపుణ్యం కలిగిన వలసదారులను నిర్ధారించాలని లేఖ రాసింది. భారతీయ టెక్ నిపుణులు కోరుకునేవారు. ఉద్యోగాలు కోల్పోయిన తర్వాత కూడా దేశంలోనే ఉండగలరు. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి కంపెనీల్లో ఇటీవలి వరుస తొలగింపుల కారణంగా యుఎస్‌లో భారతీయులు సహా అధిక నైపుణ్యం కలిగిన వేలాదిమంది విదేశీ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. గత సంవత్సరం నవంబర్ నుంచి దాదాపు 200,000 మంది ఉద్యోగులను ఆయా కంపెనీలు ఉద్యోగాల నుంచి తొలగించాయి. వీరిలో 30 నుంచి 40 శాతం మంది భారతీయ ఐటీ నిపుణులేనని, వీరిలో గణనీయమైన సంఖ్యలో హెచ్-1బీ, ఎల్1 వీసాలపై ఉన్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## కింగ్ చార్లెస్ పట్టాభిషేకానికి హాజరు కానున్న ప్రిన్స్ హ్యారీ



లండన్ - వచ్చే నెలలో జరగనున్న కింగ్ చార్లెస్ III పట్టాభిషేకానికి బ్రిటన్ ప్రిన్స్ హ్యారీ హాజరుకానున్నారు. అయితే అతని భార్య మేఘన్ దంపతుల పిల్లలతో యునైటెడ్ స్టేట్స్‌లో ఉంటారని బకింగ్‌హామ్ ప్యాలెస్ బుధవారం తెలిపింది. బ్రిటీష్ సింహాసనానికి వరుసలో ఉన్న 38 ఏళ్ల ఐదో వ్యక్తి, ఫ్రంట్‌లైన్ రాయల్‌గా వెనక్కి వెళ్లి ఇప్పుడు కాలిఫోర్నియాలో మార్కే, వారి పిల్లలు ఆర్చీ, లిలిబెట్‌లతో కలిసి లండన్‌లోని వెస్ట్‌మిన్‌స్టర్ అబ్బేలో జరిగే చారిత్రాత్మక వేడుకలో 2,000 మంది అతిథులతో చేరనున్నారు. "మే 6న వెస్ట్‌మిన్‌స్టర్ అబ్బేలో జరిగే పట్టాభిషేక సేవకు డ్యూక్ ఆఫ్ ససెక్స్ హాజరవుతారని బకింగ్‌హామ్ ప్యాలెస్ ధ్రువీకరించడం సంతోషంగా ఉంది" అని బకింగ్‌హామ్ ప్యాలెస్ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఆఫ్ఘన్‌లో ఐరాస పనిచేయొచ్చు: తాలిబన్



కాబూల్ - ఆఫ్ఘనిస్తాన్‌లో ఐక్యరాజ్యసమితి (ఐరాస) పనిచేయడానికి ఎటువంటి అడ్డంకులు లేవని తాలిబాన్ ప్రధాన ప్రతినిధి ఏప్రిల్ చెప్పారు. ఆఫ్ఘన్ మహిళలను ప్రపంచ సంస్థలో పని చేయకుండా తాలిబన్లు నిషేధించిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. గత వారం, దేశంలోని తాలిబాన్ పాలకులు మహిళలపై విధించిన నిర్బంధ చర్యల్లో ఒక అడుగు ముందుకేసి, ఐరాస మిషన్‌లో పనిచేస్తున్న మహిళా ఆఫ్ఘన్ సిబ్బంది ఇకపై పనికి రిపోర్ట్ చేయలేరని చెప్పారు. కాందహార్‌లోని తాలిబాన్ నాయకత్వానికి నివేదించిన దేశ గూఢచార సంస్థ నిషేధాన్ని చురుకుగా అమలు చేస్తోంది.

## కలకలం సృష్టిస్తున్న రష్యా 'శిరచ్ఛేదం' వీడియోలు

కైవ్ - ఉక్రేనియన్ ఖైదీని శిరచ్ఛేదం చేసిన వీడియో కనిపించడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ బుధవారం రష్యా 'మృగాలు' అని ఆక్షేపించారు. వీడియోలపై అంతర్జాతీయంగా ఆగ్రహాన్ని తెప్పించాయి. ఈ వీడియో పులేజీలను ఇప్పుడు విడుదల చేసిందెవరో స్పష్టంగా తెలియరాలేదు. ఐసిస్ కంటే రష్యా అధ్వానంగా ప్రవర్తించిందని అని కైవ్ దుయ్యబట్టింది. ఈ వీడియో ఎప్పుడు, ఎక్కడ చిత్రీకరించారనే దానిపై స్పష్టత రాలేదు. బాధితుడిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. దాదాపు నిమిషం 40 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో ముసుగు ధరించిన వ్యక్తి యూనిఫాంలో ఉన్న మరో వ్యక్తిని శిరచ్ఛేదం చేస్తున్న దృశ్యం కనిపిస్తోంది. ఈ వీడియోను ప్రపంచం తప్పకుండా చూడాలంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సోషల్ మీడియాలో పోస్టుచేశారు. కాగా, రష్యాను అప్రతిష్ఠ పాల్జేసేందుకు అమెరికానే ఈ వీడియోను కుట్రపూరితంగా విడుదల చేసిందని రష్యా దుయ్యబట్టింది.

# సీమాంతర ఉగ్రవాదానికి ధీటైన జవాబిచ్చే దశలో భారత్: జై శంకర్



కంపాలా -దశాబ్దాలుగా భారత్‌పై సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడుతున్న బలగాలకు ఇది 'విభిన్నమైన భారతదేశం' అని ఇప్పుడు తెలుసునని, వారికి ధీటైన సమాధానం ఇచ్చే దశలో భారత్ ఉందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చైనా, పాకిస్తాన్‌లు దాని జాతీయ భద్రతా సవాళ్లకు గట్టి జవాబిచ్చేలా స్థితిలో భారత్ ఉందని చెప్పారు. బుధవారం ఉగాండాలోని భారతీయ సమాజాన్ని ఉద్దేశించి జైశంకర్ దేశాన్ని కొత్త భారతదేశం మార్పు గురించి మాట్లాడారు. సరిహద్దుల్లో భారత దేశం ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి జైశంకర్ మాట్లాడుతూ, "ఈ రోజు, ప్రజలు నిలబడటానికి సిద్ధంగా ఉన్న భిన్నమైన భారతదేశాన్ని చూస్తున్నారు. అది యూరి అయినా లేదా బాలాకోట్ అయినా దాని జాతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కొనే స్థితిలో ఉన్నా"మని చెప్పారు. 2016లో భారత ఆర్మీ బ్రిగేడ్ హెడ్ క్వార్టర్‌పై పాకిస్తాన్‌కు చెందిన జైషే మహ్మద్ తిరుగుబాటు దారులు జరిపిన యూరీ దాడి, 2019లో ఉగ్రవాద శిక్షణ శిబిరంపై భారత యుద్ధ విమానాలు పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో నిర్వహించిన బాలాకోట్ వైమానిక దాడుల గురించి ఆయన ప్రస్తావించారు. దశాబ్దాలుగా భారత్‌పై సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడి, భారత్‌ను సహించిన శక్తులకు ఈరోజు ఇది భిన్నమైన భారతదేశమని, ఈ భారత్ వారికి సమాధానం చెబుతుందని ఆయన అన్నారు.

## జపాన్‌ను అప్రమత్తం చేసిన ఉత్తర కొరియా 'క్షిపణి'

సియోల్ - ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన తరువాత జపాన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తర్వాత టీవీ స్క్రీన్‌పై 'అలర్ట్'హెచ్చరిక సందేశాన్ని ప్రదర్శించింది. ఉత్తర కొరియా గురువారం క్షిపణిని ప్రయోగించిందని దక్షిణ కొరియా, జపాన్ తెలిపాయి. కొంతమంది జపాన్ నివాసితులను కవర్ చేయమని హెచ్చరికను ప్రేరేపించింది. జపాన్ కాలమానం ప్రకారం ఉదయం 8 గంటలకు ఒక క్షిపణి ద్వీపం సమీపంలో పడిపోయే అవకాశం ఉందని చెబుతూ, ఉత్తరాన ఉన్న ప్రధాన ద్వీపం హక్కైడో నివాసితులను వెంటనే కవర్ చేయాలని జపాన్ ప్రభుత్వం హెచ్చరించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

టాబ్‌లు, ల్యాప్‌టాప్‌లకు కూడా ఛార్జింగ్ పెట్టుకోగలిగేలా ఎక్కువ సామర్థ్యం ఉన్న పవర్ బ్యాంక్‌ను మార్కెట్లోకి తెచ్చింది స్టఫ్‌కూల్ సంస్థ. 'సూపర్ పవర్' పేరిట వస్తున్న ఈ పవర్ బ్యాంక్‌లో 20000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. ఒక ఫోన్‌కు ఛార్జింగ్ కావాలంటే 4000 నుంచి 5000 ఎంఏహెచ్ బ్యాటరీ సరిపోతుంది.



# 'గూగుల్ పే'లోనే సిబిల్ స్కోర్..

భారత్‌లో కోట్లాది మంది గూగుల్ పే యాప్‌ను వివిధ రకాల చెల్లింపుల కోసం వాడుతున్నారు. తొలుత దీంట్లో కేవలం నగదు బదిలీకి మాత్రమే అవకాశం ఉండేది. దశలవారీగా అనేక సేవలు అందుబాటులోకి వచ్చాయి. బిల్లు చెల్లింపులు, రీఛార్జ్‌లకూ దీన్ని విస్తరించారు. ఇటీవల సిబిల్ స్కోర్‌ను కూడా ఉచితంగా అందించడం ప్రారంభించారు. కొత్త యూజర్లు ఎలా చెక్ చేసుకోవాలంటే.. ముందుగా గూగుల్ ప్లే స్టోర్ నుంచి గూగుల్ పే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఫోన్ నెంబర్ ఎంటర్ చేసి గూగుల్ ఖాతాలోకి లాగిన్ కావాలి. తెరపై కనిపించే ఇన్‌స్ట్రక్షన్స్‌ను ఫాలో అవుతూ బ్యాంక్ ఖాతాను గూగుల్ పే ఖాతాకు అనుసంధానం చేయాలి. డెబిట్/క్రెడిట్ కార్డును కూడా జత చేయొచ్చు. మీ గూగుల్ పే ఖాతా యాక్టివేట్ అవుతుంది. తర్వాత సిబిల్ స్కోర్‌ను చెక్ చేసుకోవడానికి కింద ఇచ్చిన స్టెప్స్‌ను ఫాలో అవ్వాలి. ఇప్పటికే గూగుల్ పే ఖాతా ఉంది ఉంటె.. గూగుల్ పే యాప్ ఓపెన్ చేయాలి 'మేనేజ్ యువర్ మనీ' సెక్షన్ వచ్చే వరకు స్క్రోల్ చేయాలి.అక్కడ కనిపించే 'చెక్ యువర్ సిబిల్ స్కోర్ ఫర్ ఫ్రీ' ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత A good CIBIL score gets you better interest rates on loans. Wonder if you will have a good score అనే ప్రశ్న కనిపిస్తుంది. దాని కింద Yes, Not sure, No అనే మూడు ఆప్షన్లు కనిపిస్తాయి. మూడింటిలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసుకొని Lets check ట్యాబ్‌పై క్లిక్ చేయాలి. పాన్ కార్డ్‌పై ఉన్న విధంగా ఫస్ట్ నేమ్, లాస్ట్ నేమ్ ఎంటర్ చేయాలి. కంటిన్యూ ట్యాబ్‌పై క్లిక్ చేయాలి.

క్షణాల్లో మీ సిబిల్ స్కోర్ తెరపై కింద కనిపిస్తుంది. కింద కొన్ని సలహాలు, సూచనలు కూడా ఉంటాయి. గూగుల్ పేలో సిబిల్ స్కోర్ చెక్ చేసుకోవడం వల్ల మీ క్రెడిట్ స్కోర్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదనే సూచన కూడా కనిపిస్తుంది.




న్యూ అప్‌డేట్




## పవర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేయండిలా..

తోటి ఉద్యోగులకో, స్నేహితులకో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పంపించాం. దాన్ని ఓపెన్ చేసినప్పుడు స్లైడ్స్ ఎడిట్ మోడ్‌లో కాకుండా నేరుగా స్లైడ్ షోగా కనిపిస్తే? చాలా బాగుంటుంది కదా. ఇందుకు మంచి చిట్కా ఉంది. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను పవర్‌పాయింట్ షోగా ( ppsx ఫైల్‌గా) సేవ్ చేసుకుంటే చాలు. అప్పుడు ఫైల్‌ను ఓపెన్ చేయగానే తనకు తానే స్లైడ్‌షో మొదలవుతుంది. ముందుగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఫైలు మీద రైట్ క్లిక్ చేసి సేవ్ యాజ్‌ను ఎంచుకోవాలి. మోర్ ఆప్షన్స్ మీద క్లిక్ చేయాలి. బ్రౌజ్ చేసి, ప్రజెంటేషన్‌ను సేవ్ చేయాలను కునే ఫోల్డర్‌ను గుర్తించాలి. ఫైల్ నేమ్ బాక్స్‌లో ప్రజెంటేషన్ పేరును టైప్ చేయాలి. సేవ్ యాజ్ టైప్ విభాగం కింద కనిపించే పవర్‌పాయింట్ షో ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అప్పుడది ppsx ఫైల్‌గా సేవ్ అవుతుంది. దీని మీద డబుల్ క్లిక్ చేయగానే స్లైడ్ షోగా ఓపెన్ అవుతుంది.

సమాచారం

## ఏఐ సర్వీస్ ప్రారంభించేందుకు శాంసంగ్ సన్నాహాలు

ఉద్యోగులకు కోడింగ్‌లో సాయపడటంతో పాటు ఉత్పాదకతను పెంచేందుకు శాంసంగ్ సొంతంగా చాట్‌జీపీటీ తరహా ఏఐ సర్వీస్‌ను లాంఛ్ చేసేందుకు సన్నద్ధమవుతోంది. తన సర్వర్ల నుంచి చాట్‌జీపీటీని తొలుత బ్యాన్ చేసిన శాంసంగ్ ఆపై ఉద్యోగుల్లో ఏఐ టూల్ పట్ల వ్యక్తమైన ఆదరణను దృష్టిలో ఉంచుకుని ఆపై పునరుద్ధరించింది. చాట్‌బాట్‌కు కీలక సమాచారాన్ని ఉద్యోగులు చేరవేస్తుండటంతో చాట్‌జీపీటీని బ్యాన్ చేయాలని యోచిస్తోంది. సొంతంగా చాట్‌జీపీటీ తరహా ఏఐ సర్వీసను లాంఛ్ చేయాలని శాంసంగ్ కసరత్తు సాగిస్తోందని ఎకనమిస్ట్ కొరియా పేర్కొంది.

# చాట్‌జీపీటీకి పోటీగా అలీబాబా ఏఐ టూల్

గూగుల్, మైక్రోసాఫ్ట్ బాటలో అలీబాబా గ్రూప్ చాట్‌జీపీటీ తరహా ఏఐ టూల్‌ను ఆవిష్కరించింది. తాంగి క్విన్‌వెన్ పేరుతో ఏఐ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ను ప్రారంభించింది. రాబోయే రోజుల్లో కంపెనీ బిజినెస్ అప్లికేషన్స్ అన్నింటినీ ఇందులో చొప్పించేందుకు కంపెనీ కసరత్తు సాగిస్తోంది. తొలుత డింగ్‌టాక్‌ను ఇంటిగ్రేట్ చేయనుంది. ఇక ఏఐ టూల్ తాంగి క్విన్‌వెన్‌ను మీటింగ్ నోట్స్ సమ్మరీ, ఈమెయిల్స్ రాయడం, బిజినెస్ ప్రపోజల్స్ సిద్ధం చేయడం వంటి టాస్కుల కోసం ఉపయోగిస్తారు. అలీబాబా వాయిస్ అసిస్టెంట్ టీమాల్ జినికి కూడా ఏఐ టూల్‌ను అనుసంధానిస్తారు.

జనరేటివ్ ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా అన్ని వ్యాపార సెగ్మెంట్లలో సమూల మార్పులు తీసుకువస్తామని అలీబాబా సీఈవో డేనియల్ ఝూంగ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తమ క్లైంట్లు కస్టమైజ్డ్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్‌ను నిర్మించే క్రమంలో తాంగి క్విన్‌వెన్‌ను వారికి ఓపెన్




చేసేందుకు అలీబాబా క్లౌడ్ సన్నాహాలు చేపట్టింది. ఓపెన్‌ఏఐ గత ఏడాది చాట్‌బాట్ సెన్సేషన్ చాట్‌జీపీటీని లాంఛ్ చేసిన అనంతరం టెక్ ప్రపంచంలో జనరేటివ్ ఏఐ టూల్స్‌పై హాట్ డిబేట్ సాగుతోంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఎన్టీఆర్ బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్న సినిమా 'వార్ 2'. ఈ చిత్రంలో ఆయన హృతిక్ రోషన్‌తో కలిసి నటిస్తున్నారు. యష్ రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్ ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నది. 2019లో విడుదలై ఘన విజయాన్ని సాధించిన 'వార్' సినిమాకు సీక్వెల్‌గా ఇది రూపొందనుంది.



14

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం శాకుంతలం ఏప్రిల్ 14న థియేటర్లలో సందడి చేయనుంది.



## నయనతార ప్లేస్‌లో రాశిఖన్నా..

నయనతార పెళ్లి, పిల్లలు తర్వాత కూడా సినిమాలతో యమ బిజీగా గడుపుతుంది. ప్రస్తుతం ఆమె జవాన్‌తో పాటు మరో తొమ్మిది సినిమాలను లైనప్‌లో పెట్టింది. కాగా వైనాట్ శశికాంత్ దర్శకత్వంలో నయన్ ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాకు ఎప్పుడో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేపో మాపో ఈ సినిమా సెట్స్ మీదకు కూడా వెళ్లనుంది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి నయన్ తప్పుకున్నట్లు తెలుస్తుంది. కొన్ని అనివార్య కారణాల వలన ఈ సినిమా నుంచి బయటకు వచ్చేసినట్లు తమిళ మీడియాలో ప్రచారం జరుగుతుంది. దాంతో వైనాట్ శశికాంత్ నయన్ స్థానంలో రాశిఖన్నాను ఎంపిక చేసినట్లు సమాచారం. క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో నటుడు మాధవ్, సిద్ధార్థ్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఈ సినిమాను వైనాట్ శశికాంత్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్నాడు. ఈ లేడి ఓరియెంటెడ్ సినిమాకు ది టెస్ట్ అనే టైటిల్‌ను పరిశీలనలో ఉంచినట్లు టాక్.



## బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్‌కు గాయాలు

బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ ఓ కన్నడ సినిమా చిత్రీకరణ సమయంలో గాయపడ్డారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 7న కన్నడ సినిమా 'కేడీ' చిత్రీకరణ బెంగళూరు శివార్లలో నిర్వహించారు. కొన్ని సాహస, పోరాట దృశ్యాలను తెరకెక్కించడానికి ఓ సెట్‌లో భారీ ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగానే పేలుడు పదార్థాలు ఉపయోగించిన సమయంలో ఆ పేలుడు తీవ్రతకు ఆయన ముఖం, చేతులకు చిన్నపాటి గాయలైనట్లు సినీవర్గాలు వెల్లడించాయి. ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ధ్రువ్ సర్జా కథానాయకుడు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని దర్శకుడు ప్రేమ్ విచారం వ్యక్తం చేశారు. సంజయ్‌దత్ స్థానికంగా వైద్యసేవలు పొందాక ముంబయికి తిరిగివెళ్లారు. ఈ సంఘటన జరిగిన వెంటనే చిత్రీకరణను నిలిపివేశారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## ఐసీసీ టి20 బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ టాప్ ర్యాంక్‌లోనే..

ఐసీసీ టి20 బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ టాప్ ర్యాంక్ లోనే కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లో సూర్య భారీ స్కోర్లు నమోదు చేయనప్పటికీ అతని అగ్రస్థానానికి ఢోకా లేకపోయింది. బుధవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ 906 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. రిజ్వాన్(811), అజామ్(755) తరువాతి స్థానాల్లో నిలిచారు. ఐడెన్ మార్క్మ్(748), న్యూజిలాండ్‌కు చెందిన కాన్వే(748) తొలి అయిదు స్థానాలను భర్తీ చేశారు. కోహ్లి 15వ స్థానంలోనే కొనసాగుతున్నాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

కోల్‌కతా X హైదరాబాద్
కోల్‌కతా- రా.7.30

# ధోనీ అరుదైన ఘనత

## సీఎస్కే కెప్టెన్‌గా 200వ మ్యాచ్



ఐపీఎల్‌లో ధోనీ కొత్త మైలురాయిని చేరుకోనున్నాడు. ఇవాళ రాజస్థాన్‌తో మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ కెరీర్‌లో ధోనీ.. చెన్నై జట్టుకు 200వ సారి సారథ్య బాధ్యతలను నిర్వర్తించనున్నాడు. ఐపీఎల్ చరిత్రలో నిలకడగా కెప్టెన్సీ బాధ్యతలు చేపడుతున్న వారిలో ధోనీ ఒకడు. అతని నేతృత్వంలోనే చెన్నై జట్టు నాలుగు సార్లు టైటిల్ సాధించింది. 2010, 2011, 2018, 2021 సంవత్సరాల్లో ఆ జట్టు ట్రోఫీని గెలుచుకున్నది. ధోనీ ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 213 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేపట్టాడు. దాంట్లో 125 మ్యాచుల్లో నెగ్గగా, 87 మ్యాచుల్లో ఓటమి ఎదురైంది. ఒక మ్యాచ్ రిజల్ట్ రాలేదు. అతని విన్నింగ్ పర్సంటేజ్ 58.96 శాతంగా ఉంది. రైజింగ్ పూణె సూపర్‌గెయింట్ జట్టుకు కూడా ధోనీ కెప్టెన్‌గా చేశాడు. రెండేళ్లలో ఆ జట్టు 14 మ్యాచ్‌లు ఆడింది. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ధోనీ 199 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా చేశాడు. అతని సారథ్యంలో ఆ జట్టు 120 సార్లు గెలిచింది. 78 సార్లు ఓడింది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ధోనీ అయిదు వేల పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 39.09గా ఉంది. స్ట్రయిక్ రేటు 135. ఐపీఎల్‌లో మొత్తం అతను 24 హాఫ్ సెంచరీలు చేశాడు.

# నల్గొండలో ఇంటింటికి తెలుగుదేశం, సభ్యత్వ నమోదు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం, సభ్యత్వం నమోదు కార్యక్రమం నల్లగొండ టౌన్‌లోని ప్రకాశం బజార్ కూరగాయల మార్కెట్ ప్రాంతంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఎల్. వి. యాదవ్ మాట్లాడుతూ ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ ఎన్టీ రామారావు స్థాపించిన నాటి నుండి ఈరోజు వరకు తెలుగు ప్రజలను చైతన్య పరచడం కోసం, బడుగు, బలహీన, దళిత వర్గాల ను అభివృద్ధి పరచడం కోసం ఎన్టీ రామారావు చంద్రబాబు నాయుడు చేసిన కృషిని తెలుపుతూ కెసిఆర్ ఎనిమిది సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా ఈనాడు సుమారు మూడు లక్షల మంది నిరుద్యోగులను గ్రూప్ వన్ పరీక్ష రాయించి వాళ్ల నాయకుల ద్వారానే ప్రశ్నాపత్రాలను లీక్ చేయించి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. వారి భవిష్యత్తును అంధకారంగా చేసిన ఘనత కేసీఆర్ ది. అలాగే సుమారు 75 సంవత్సరాల పాలనలో అనేకమంది ముఖ్యమంత్రులు ప్రభుత్వ అవసరాల కోసం హైదరాబాద్ కేంద్రంలో భూములు కేటాయింపచేస్తే తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తన అనుచర గణం తోటి భూ కబ్జాలు చేపిస్తూ తన వంది మాధకులకు ఇష్టం వచ్చిన రీతిలో ప్రభుత్వ భూములు కేటాయిస్తూ కొన్నివేల కోట్ల రూపాయలు నష్టపరచడానికి కారకులు అవుతున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బొంత రమేష్, పాలడుగు నాగరాజు, గోగుల నాగరాజు, సిద్ధిక్, వీర్ల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని నిరసన



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కో ఆర్డినెటర్ కళ్యాడపు ఆగయ్యు అధ్వర్యంలో 30వ డివిజన్‌లో హనుమాన్ దేవాలయం వద్ద జరుగుతున్న స్మార్ట్ సిటీ డ్రైనేజీ పని చేపట్టుటకు ఇండ్ల ముందు తవ్వకాలు జరిపి 25రోజులు అవుతున్న పనులు చేపట్టకుండా వదిలి వేసినందు వల్ల పనిని వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ తో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈసందర్భంగా కళ్యాడపు ఆగయ్య మాట్లాడుతు స్మార్ట్ సిటీ పనులు తీవ్ర జప్యానికి గురి అవుతున్న పట్టించుకున్న పాలకులే లేరు. ఇది సిగ్గు చేటైన విషయం. ఈ డ్రైనేజీ తవ్వి వదలి పెట్టడం వల్ల ఇంటిలోనుంచి బయటకు రాలేక పోతున్నారు. ప్రమాదాలకు గురి అవుతున్నారు అధికారులు మాత్రం షోను చూస్తున్నారు ఇది సిగ్గుచేటైన విషయం బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డ్రైనేజీ పనిని వెంటనే పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేసినారు. ఈదర్నా కార్యక్రమంలో పాలుగోన్న పార్టీ ముఖ్యనాయకులు. కళ్యాడపపు ఆగయ్య, ఎర్రవెల్లి రవీందర్, ఇట్ట మల్లేశం.సాయిల్ల రాజమల్లయ్య, ఎర్రవెల్లి వినీత్, నార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం



రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం మేరకు మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏ.కే గంగాధర్ రావు పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలోమెదక్ నియోజకవర్గములోని మెదక్ టౌన్ లో 14,15 వ వార్డుల్లో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగిం ది.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరీం.విష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నామ వెంకటేశ్వర్లు మృతికి టిడిపి నాయకుల నివాళి

వైరా నియోజకవర్గ కొనిజర్ల మండలం అనంతారం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నామ వెంకటేశ్వర్లు (గురవయ్య) ఉదయం గుండెపోటుతో మరణించడం జరిగింది ఈ విషయం, తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ వాసిరెడ్డి రామానాథం అనంతారం గ్రామం వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నామా వెంకటేశ్వర్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని వారి లేని లోటు ఎవరు తీర్చలేరని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కోఆర్డినేటర్ తాత సుధాకర్ రావు గుత్తా సీతయ్య వాడపల్లి బిక్షపతి గుడి పూడి నాగేశ్వరావు గ్రామ సర్పంచ్ తడికమల్ల దానియేలు దామా శ్రీనివాస్ వెంకటేశ్వర్లు వెలనాటి లక్ష్మణరావు రచ్చ సత్యనారాయణ రామ్ మల్లయ్య నగేష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ అబ్జర్వర్ వెంకటేశ్వర్లు మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నాయకత్వంలో ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఎర్రుపాలెం మండల పార్టీ కోఆర్డినేటర్ దోమల సామేలు ఆధ్వర్యంలో పెగళ్లపాడు గ్రామంలో జరిగిన ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం.



నకిరేకల్ నియోజకవర్గం కేతెపల్లి మండలం కాసనగోడ్ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం



బీబీనగర్ మండలం జియాపల్లి గ్రామంలో మన్నే సంజీవ్‌రావు ఆధ్వర్యంలో..